


In the Mackenzie Manuscripts, of Indian history, the dates Anno Domini were rarely specified: and only regarding the last century. I have every where specified the English dates writing the A.D numerals; both in the copies prepared for me, and also on the margins of the originals.

C P Brown

సి.పి. బ్రౌన్ కు మనమేం చేశాం?

సంపాదకుడు

డా// వేంపల్లి గంగాధర్


In the year 1843 the Madras Government received copies of this book from the India House accompanied (See page 1182) by a request that all public authorities should be called on to give some aid in correcting them, and supplying such information as was deficient. About thirty copies were in course of time received back from as many offices: were sent by Government to the Madras College Board, who referred them to me. ~~and were examined by me.~~ Only about fifteen copies had been carefully filled up: and of these about eight furnished valuable information. (See page 1183-1184) I completed the task on 27 March 1845.

I had previously compiled my Glossary ([illegible]) of Hindustani and other foreign words used in Telugu. That Glossary alone exceeded all the contributions of others.

From all these sources I selected such words as suited the purpose declared in the Letter of Instructions: and thus formed a Glossary which was transmitted to England in my [illegible] writing. Of that one the present is a copy.

C P Brown Dec 1845

సి.పి. బ్రౌన్ కు మనమేం చేశాం?

సంపాదకుడు : డా// వేంపల్లి గంగాధర్

01 june 2020

బ్రౌనుకు మనమేం చేశాం ?

అప్పుడప్పుడు పత్రికలలో సి.పి. బ్రౌన్ గురించి వార్తలు, విశేషాలు వస్తూనే ఉంటాయి. అయినా తెలుగు సాహిత్యానికి జీవంపోసిన మహాశక్తి బ్రౌన్ గురించి ఎంతమందికి తెలుసు? సి.పి. బ్రౌన్ ఎవరూ అంటే? ఈతరం వారిలా ఎంతమంది నుంచి సరైన సమాధానం వస్తుంది అనేది కూడా ప్రశ్నార్థకమే! నేడు మనం మహాభారతం, భాగవతం, కాశీఖండం భాస్కర రామాయణం, విష్ణుపురాణం, చదువుతున్నాం అంటే దాని వెనుక బ్రౌన్ మహాశయుడి కృషి ఎంతో ఉంది. ఈ పుస్తకాలనే కాక మరెన్నో విశిష్ట గ్రంథాలను బ్రౌన్ సంరక్షించాడు. పుట్టుకతో ఆంగ్లేయుడు అయినా తన జీవితాన్ని మొత్తం తెలుగు భాషాభివృద్ధికి కృషిచేసిన మహనీయుడు బ్రౌన్. బ్రౌన్ జీవితంలో ఎన్నో విశేషాలు ఉన్నాయి. తెలుగు జాతి కృతజ్ఞతా భావంతో ఆర్థర్ కాటన్ను గుర్తు పెట్టుకున్నట్లే సి.పి. బ్రౌన్ను కూడా కలకాలం మనస్సులో ఉంచుకోవాలి.

ఆంధ్రదేశాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత ఆర్థర్ కాటన్కు లభిస్తే ఆంధ్ర భాషను అపురూప రీతిలో ఉద్ధరించిన ఘనత సి.పి. బ్రౌన్కు దక్కుతుంది. అందుకే వీరిద్దరు మనకు ప్రాతఃస్మరణీయులు. తెలుగు సాహిత్య దీపం మిణుకు మిణుకుమంటూ కనుమరుగు కానున్న కాలంలో, కారణ జన్ముడిలా అవతరించి తెలుగు భాషకు చేయూత నిచ్చాడు సి.పి. బ్రౌన్.

డేవిడ్ బ్రౌన్, కౌలే దంపతుల రెండవ కుమారుడుగా 1798 నవంబర్ 10వ తేదీన కలకత్తాలో జన్మించాడు. తండ్రి డేవిడ్ బ్రౌన్ కలకత్తాలో క్రైస్తవ మత ప్రచారకుడిగా పని చేస్తుండే వారు. అవిశ్రాంతంగా పని చేయడం వల్ల డేవిడ్ బ్రౌన్ ఆరోగ్యం క్షీణించి 1812 జూన్ 14వ తేదీన మరణించాడు. అనంతరం తల్లీసోదరులతో లండన్ చేరాడు బ్రౌన్. అక్కడ హెయిల్బెరి కాలేజీలో చేరి సంస్కృతం అభ్యసించాడు. ఇండియాలో తమ వద్ద ఉండి మరణించిన వారి పిల్లలను సర్వీస్లో చేర్చుకుని ఉద్యోగాలు ఇచ్చేవారు. ఆ నిర్ణయం మేరకు 1817 ఆగష్టు 4న రైటర్ ర్యాంక్తో బ్రౌన్ మద్రాసులో అడుగుపెట్టారు. అక్కడ వెలగపూడి కోదండరామ పంతులు గారి వద్ద తెలుగు అక్షరాభ్యాసం చేశాడు. అప్పటికి తెలుగు అనే భాష ఒకటి వుందని కూడా ఆయనకి తెలియదు. అయితే తండ్రి శిక్షణలో బాల్యంలోనే హిబ్రూ, లాటిన్, బెంగాలి, హిందుస్తానీ భాషలను నేర్చుకున్నాడు బ్రౌన్. మూడేళ్ళు మద్రాసులో శిక్షణ ముగించి 1820 ఆగష్టులో కడపలో కలెక్టర్కు రెండవ సహాయకుడుగా చేరాడు. అంతకు ఎనిమిదేళ్ళ కిందట వరకు అంటే 1812 వరకు సిద్ధవటం కడప జిల్లా కేంద్రంగా ఉండేది. కడప కలెక్టర్ హన్బరి తెలుగులో అనర్గళంగా మాట్లాడడం గమనించి, ఈ తెలుగు భాషను మాట్లాడడంలో అతనిని మించిపోవాలనుకున్నాడు బ్రౌన్. కేవలం పుస్తకాలను చదవడం ద్వారా తెలుగురాదని భావించి, సిబ్బందిని గురువుగా భావించి తెలుగు మాట్లాడడం నేర్చుకున్నాడు. బ్రౌన్ 1821లో కడపలో రెండు పాఠశాలలు స్థాపించాడు. 1822లో బ్రౌన్ కడప నుంచి మచిలీపట్నం జిల్లా కోర్టు రిజిస్ట్రార్గా బదిలీ అయ్యాడు. అక్కడే కొంత కాలం జిల్లా జడ్జిగా కూడా పనిచేశాడు. "తెలుగులో చదవదగిన సాహిత్యం అంటూ ఏదీలేదని" - ఇంగ్లీష వారు భావించేవారు. అప్పుడు బ్రౌన్ స్థిర నిర్ణయంతో 'తెలుగు భాషా సాహిత్య అధ్యయనం' కొనసాగించాడు. ఈ విధమైన బ్రౌన్ తెలుగు సాహిత్యాభిరుచిని చాలా మంది ఇంగ్లీష దొరలు ఏవగించుకున్నారు.

తెలుగు సాహిత్యానికి జీవంపోసి, ఎనలేని కృషి చేసిన మహనీయుడు సి.పి. బ్రౌన్ - ఆయన జీవితమంతా సాహితీ సేవలోనే గడించింది. ఆ సాహితీ తపస్వి మరణించి ఈ సంవత్సరాంతానికి సరిగ్గా వందేళ్ళు పూర్తవుతున్నాయి. అయినా ఆ మహనీయుడికి ఘనంగా నివాళులర్పించే ప్రయత్నాలు అటు ప్రభుత్వపరంగా కానీ ఇటు తెలుగు సాహితీ లోకంలోగానీ కనిపించడంలేదు. యావత్ తెలుగు జాతి రుణపడి ఉన్న ఆ సాహితీ మేరువు గురించి సాహితీవేత్తలు కొందరైనా ఒక్కసారి ఆలోచించి ఆయనకు ఘనంగా నివాళులర్పించే ప్రయత్నం చేయడం కనీస ధర్మం.

అయినా బ్రౌన్ పట్టినపట్టు వదలలేదు. ఆ పట్టుదల వలనే తెలుగు సాహిత్య సముద్ధరణ జరిగింది. 1823 జూన్ నెలలో ఆరు వారాల పాటు సెలవు పెట్టి మద్రాసుకు వెళ్లాడు. పుస్తక సేకరణ బ్రౌన్ లక్ష్యంగా మారింది.

వేమన పద్యాలకు ప్రాచుర్యం

బ్రౌన్ దృష్టి తెలుగు కావ్యాల మీద బాగా నాటుకపోయింది. ఒకసారి ఆబేదుబాయ్ [1770-1848] అనే ఫ్రెంచి గురువు రాసిన హిందూ మేనర్స్, కస్టమ్స్ అండ్ సెరిమనీస్ [హిందువుల యొక్క ఆచారాలు, అలవాట్లు, మత కర్మలు] అనే పుస్తకం చదువుతుండగా వేమన పద్యాలు కనిపించాయి. అంతే! వేమన పద్యాలు వ్రాత ప్రతుల లెన్నింటినో సేకరించాడు. మిత్రులు, అభిమానుల ద్వారా వివిధ ప్రాంతాల నుంచి వేమన పద్యాలున్న తాటాకు గ్రంథాలను తెప్పించాడు. 1829 లో వేమన పద్యాలను ఆంగ్లంలో అనువదించి రెండుసార్లు సొంత ఖర్చుతో ప్రచురించాడు. వేమన కవితా ప్రతిభను ప్రపంచ వ్యాప్తి చేశాడు సి. పి. బ్రౌన్. 1825 లో రాజమండ్రి కలెక్టరుకు హెడ్ అసిస్టెంట్ మేజిస్ట్రేటుగా చేరాడు. అక్కడ ఆంధ్ర మహాభారత పఠనం ప్రారంభించాడు. తిరిగి 1826 లో కడప జిల్లా కోర్టు రిజిస్ట్రార్గా చేరాడు. కడపే తాను సేకరించిన గ్రంథాల పరిష్కరణ శుద్ధ ప్రతుల తయారీకి స్థావరం కావాలని నిశ్చయించాడు. అందుకోసం కడపలో 1000 వరహాలకు పెద్ద బంగళా, తోట కొన్నాడు. బ్రౌన్ ఎక్కడ పనిచేసినా అతని బంగళాని 'బ్రౌన్ కాలేజి' అని పిలిచేవారు.

బ్రౌన్ ఉద్యోగరీత్యా ఎక్కడ పని చేస్తూ ఉండినా, కడపలోని తోట, ఆస్తి పాస్తులు, సాహిత్య సంబంధమైన పనులు మొదలైన వాటి గురించి ఎప్పటికప్పుడు తెలుసుకునేవాడు. తాటాకుల్లో శిథిలమైపోతూ కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న పెక్కు తెలుగు కావ్యాలను కాలగర్భంలో కలసిపోకుండా పునరుద్ధరించిన ఘనుడు సి. పి. బ్రౌన్.

తెలుగు ప్రబంధాలలో అత్యంత జనప్రియమైన మనుచరిత్ర, వసుచరిత్రలను మొట్టమొదట వ్యాఖ్యానాలతో అచ్చు వేయించిన యశస్సు బ్రౌన్కే దక్కుతుంది. కడప జిల్లా నందలూరుకు చెందిన ములుపాక బుచ్చయ్య శాస్త్రికి కడపలోని తన బంగళాలో కొలువు ఏర్పాటు చేసి 1829-30 లో వసుచరిత్రకు వ్యాఖ్యానం తయారు చేయించాడు. కడపలో బంగళా తోట వ్యవహారాలు చూసేందుకు విశ్వాసపాత్రుడైన అయోధ్యాపురం కృష్ణారెడ్డిని నియమించాడు. తెలుగు తాళ పత్ర గ్రంథాలను వివిధ ప్రదేశాల నుంచి తెప్పించుకొని, వాటిని కాగితాల మీదికి ఎక్కించి, పరిష్కరింపజేసి, శుద్ధ ప్రతులను తయారుచేయించి అచ్చుకు సిద్ధంగా వ్యాఖ్యానాలు, పీఠికలు తయారుచేయడంలో కడపలోని 'బ్రౌన్ కాలేజి' సాగిపోతుండేది.

లిఖిత ప్రతులు ఎక్కడున్నా వాటిని సేకరించడమే తన లక్ష్యంగా బ్రౌన్ పెట్టుకున్నాడు. పండితుల సహాయంతో పరిష్కరింపచేసి ప్రచురణకు వీలుగా శుద్ధ ప్రతులను తయారుచేయించాడు. పద సూచికలు తయారుచేయించాడు. పద్య సంఖ్యలను నిర్ణయించి ఆశ్వాస విభజన చేయించేవాడు. పరిష్కారానికి వీలుకాని పద్యాల పక్కన తీర్పు కాని కారణాలు రాయమనేవాడు. పండితులు ఎన్ని తీర్పులు సూచించినా చిట్టచివరి తుది తీర్పు తప్పనిసరిగా బ్రౌన్దే. మారుమూల ప్రాంతాల నుండి వ్రాత ప్రతులు సొంత డబ్బుతో సేకరించి తెచ్చేవాడు. బ్రౌన్ మహాభారత శుద్ధ ప్రతి తయారీకి రూ. 2714 ఖర్చు చేశాడు. అప్పుడు అతని నెల జీతం రూ. 500. తెలుగు భాషా సాహిత్య సముద్ధరణకు తన సర్వస్వం వ్యయంచేసి అది చాలక పోగా మరో 60 వేల రూపాయలు అప్పు తెచ్చి వేలాది గ్రంథాలను సేకరించాడు. ఇలా సేకరించి దాదాపు 5 వేల వ్రాత ప్రతులు అందించాడు. అలాగే 1215 వేమన పద్యాలు సేకరించి ఆంగ్లానువాదం చేసి ప్రచురించాడు. మన కవులను గ్రీక్, లాటిన్, ఇంగ్లీష్ కవులతో పోలుస్తూ తులనాత్మక అధ్యయనానికి శ్రీకారం చుట్టాడు బ్రౌన్. వసుచరిత్ర, మనుచరిత్ర వంటి ప్రసిద్ధ కావ్యాలను మొట్టమొదటిసారిగా ఆయనే ప్రచురించాడు. 1841 లో నలదీయపద, 1844 లో వసుచరిత్ర, మనుచరిత్రల ప్రతులు సేకరించాడు. జూలూరు అప్పయ్యశాస్త్రిచేత వాటికి వ్యాఖ్యానాలు రాయించాడు. పల్నాటి వీరచరిత్ర, ప్రభా

వతీ ప్రద్యుమ్న రాఘవపాండవీయ, కళాపూర్ణోదయ కావ్యాలకు వ్యాఖ్య రాయించి అచ్చు వేయించాడు.

మానవతామూర్తి

బ్రౌన్ సాహితీ సమారాధకుడే కాక, మానవతామూర్తి కూడా. 1822-33లో వచ్చిన గుంటూరు కరవు సమయంలో ఒక అధికారిగా ఆయన అమూల్య సేవ చేశాడు. బాలబాలికలకు ఉచిత విద్యాభ్యాసం కొరకు కడపలో రెండు పాఠశాలలు, 1823లో మచిలీపట్నంలో రెండు పాఠశాలలు, 1824లో మద్రాసులో ఒక పాఠశాల నెలకొల్పాడు. కడపలో 'సతీ సహగమనం' నిరోధించాడు. నిరుద్యోగులెందరికో ఉద్యోగాలు, బీదలకు సహాయాలు చేసినట్లు బ్రౌన్ జాబుల వలన స్పష్టమవుతోంది. తన సంపాదనలోని ప్రతి రూపాయికి పైసా వంతున దానధర్మాలకు కేటాయించాడు. ఒకసారి అప్పులు చేసి కటకటాలపాలైన పదకొండు మందిని 355 రూపాయలిచ్చి విడిపించాడు. ఉద్యోగ విధులను ఏమాత్రం విస్మరించక, ఏమాత్రం సమయం దొరికినా భాషాసేవలో గడిపేవాడు.

ప్రతిరోజూ అయిదు నుంచి పది గంటల కాలాన్ని అధ్యయనానికి వినియోగించేవాడు. వేమన పద్యాల తర్వాత బ్రౌన్‌ను ఆకర్షించిన తెలుగు రచన 'సుమతీ శతకం'. ఈ శతకం నుంచి 85 పద్యాలను ఆంగ్లంలోనికి అనువాదం చేశాడు. బ్రౌన్ 36 పురాణేతిహాసాలను సేకరించినట్లు తెలుస్తున్నది. కాశీఖండము, పద్మపురాణము, భాగవతం, భారతం, భాస్కర రామాయణం, విష్ణుపురాణం, శ్రీకాళహస్తి మహాత్మ్యం... శుద్ధ ప్రతులు రాయించాడు. మద్రాసు విశ్వవిద్యాలయంలో ద్వితీయ పండితుడిగా ఉన్న పురాణం హయగ్రీవశాస్త్రి గారి కోరిక మేరకు బ్రౌన్ తాను పరిష్కరింపజేసిన ఆంధ్ర మహాభాగవతాన్ని హయగ్రీవశాస్త్రులు తన వివేకాదర్శ ముద్రణాలయంలో 1848లో ముద్రించాడు. ఈ భాగవత పీఠికలో కడప జిల్లాలో ఉన్న ఒంటిమిట్టయే ఏకశిలానగరమని ఆయన రాశాడని బ్రౌన్ నిఘంటువు తెలియజేస్తున్నది. కావ్యాలు, ప్రబంధాలు, ద్విపదలు మొదలైన వాటినే కాక శైవుల మత గ్రంథమైన బసవపురాణం అద్భుత కథల సంకలనం తయారుచేశాడు. బాణాల శంభుదాసు రచించిన ద్విపద సారంగధర చరిత్రను బ్రౌన్ 1827లో ఆవిష్కరించాడు. ప్రభులింగలీల అనే శైవమత సంబంధమైన ద్విపదను ఆంగ్లంలోకి అనువదించాడు.

బైచరాజు వెంకటరాజు రచించిన పంచతంత్ర, హంసవిశంతులకు పదసూచికలు తయారు చేయించాడు. సింహాసన ద్వాత్రింశిక కథాసారాన్ని 43 పుటల్లో ఆంగ్లంలో సంగ్రహం చేశాడు. గౌరన హరిశ్చంద్రోపాఖ్యానాన్ని 1842లోను, వైజయంతి విలాసాన్ని 1849లో అచ్చు వేయించాడు. కళాపూర్ణోదయం, తారాశశాంక విజయం, విజయవిలాసం, కుచేలోపాఖ్యానాలను ముద్రింపజేశాడు. పాతికేళ్లలో దాదాపు పాతిక ప్రబంధాలను పరిష్కరింపజేసిన సాహితీ వ్రతుడు సి.పి. బ్రౌన్. బాణాల శంభుదాసు రచించిన ద్విపద సారంగధర చరిత్రను బ్రౌన్ 1827లో పరిష్కరించాడు. ద్విపదలలో హరిశ్చంద్ర కావ్యాన్ని నవనాథ చరిత్రలో కొంతభాగాన్ని మొట్టమొదట అచ్చు వేయించిన కీర్తి బ్రౌన్‌కే దక్కుతుంది. తెలుగు సాహిత్యంలో బ్రౌన్ ముద్రపడని ప్రాచీన కావ్యం లేదు. గ్రంథ సేకరణతో పాటుగా సాహిత్య సంబంధమైన ఇతర వాటిని కూడా సేకరించాడు. చాటువులు, జానపద గీతాలు, సామెతలు, పలుకుబళ్లు - వీటితో పాటు మంత్రతంత్ర శాస్త్రాలకు చెందిన ఆనందతంత్రం, సౌందర్యలహరి, కులార్ణవం వంటి సంస్కృత గ్రంథాలను సేకరించాడు.



కావ్యాలు, ప్రబంధాలు, ద్విపదలు మొదలైన వాటినే కాక 84 శతకాలను సేకరించి పరిష్కరించినవాడు బ్రౌన్. తెలుగు నేర్చుకునే పాశ్చాత్యుల కోసం బ్రౌన్ స్వయంగా వ్యాకరణం రచించి 1840లో ముద్రించాడు. ఆయన వ్యాకరణ రచనలో వ్యవహారానికి అధిక ప్రాధాన్యత ఇచ్చాడు. తెలుగు వాఙ్మయంలో లేఖా సాహిత్యానికి విశిష్ట స్థానాన్ని తెచ్చిన మూలపురుషుడు బ్రౌన్. 19వ శతాబ్దంలో తెలుగు భాషా స్వరూప లక్షణాలు, సంప్రదాయాలు, లేఖావతారిక విషయం లేఖాంతం ఎలా ఉండేవో తెలుసుకోవడానికి బ్రౌన్ తయారుచేయించిన 20 లేఖా సంపుటాలు ఎంతో ఉపయోగపడుతున్నాయి.

బ్రౌన్‌నిఘంటువులు

సి.పి.బ్రౌన్‌కు ఎనలేని కీర్తిని సంతరింపజేసినవి ఆయన తయారు చేసిన నిఘంటువులు. బ్రౌన్‌కు ముందు కాంబెల్, మారిన్, మామిడి వెంకయ్య... లు తెలుగు నిఘంటువులను సమకూర్చారు. కానీ నాటి నుంచి నేటి వరకు పండితులనుంచీ సామాన్యుల వరకూ ఉపయోగపడేవి బ్రౌన్ నిఘంటువులే. బ్రౌన్ పాండితీ గరిమ నిశిత ప్రజ్ఞకు సాక్ష్యాలు ఈ నిఘంటువులు. బ్రౌన్ నిఘంటువులో వాడుక పదాలు ఉన్నాయి. అవసరమైన చోట పూర్వకవి ప్రయోగాలున్నాయి. సామెతలు, జాతీయాలు, ఆంగ్లసమానార్థాలు వీలైనన్ని ఎక్కువగా ఇవ్వబడ్డాయి. ఇవే బ్రౌన్ నిఘంటు ప్రత్యేకతలు. ఉదాహరణకు అంటిచెట్టు Aplantain కదళీవృక్షము.

1844 లో తెలుగు - ఇంగ్లీషు నిఘంటువు ముద్రణ ప్రారంభించి 1852 లో పూర్తిచేశాడు. 1982 లో న్యూఢిల్లీకి చెందిన తెలుగు - ఇంగ్లీషు నిఘంటువులలోని పుటలు 1416. ఇంగ్లీష్ - తెలుగు నిఘంటువు, ఇంగ్లీ - తెలుగు నిఘంటువు 1845 లో ప్రారంభించబడి 1853 లో పూర్తి అయింది. మిశ్రభాషా నిఘంటువు 1854 లో ముద్రింపబడింది. ఈ నిఘంటువులో అరబిక్, ఫారసి, ఉర్దూ భాషాపదాలే కాక తమిళ, కన్నడ, మళయాళ భాషాపదాలకు కూడా అర్థాలు ఇచ్చాడు. బ్రౌన్ నిఘంటువులను ఆంగ్లం సాహిత్యం మన వారికి అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో రాశాడు. బ్రౌన్ జిల్లా నిఘంటువులను కూడా తయారు చేశారు. ఈ జిల్లా నిఘంటువు 1855 లో విల్సన్ ప్రచురించిన ఒక పుస్తకంలో విలీనం చేశారు.


1852 లో క్రైస్తవ విజ్ఞాన సంఘం వారి కోరిక మేరకు లిటిల్ లెక్సికన్ ప్రచురించాడు. అందులో అనుబంధంగా వ్యాకరణ విశేషాలు, తెలుగు వాచకం చేర్చబడినవి.

భారతీయ శిల్పశాస్త్రంపై బ్రౌన్ పరిశోధనాత్మకవ్యాసం రాశాడు. అది మద్రాస్ గెజిట్‌లోనే కాక ఏషియాటిక్ జర్నల్ లో కూడా వెలువడింది. ఉర్దూ సాహిత్యంలో వ్యంగ్యకవిగా పేరుగాంచిన సౌదా [1713 -1780] రచనలను బ్రౌన్ సేకరించి, సంస్కరింపించి ప్రచురించాడు. చారిత్రక విషయాల పట్ల ఆసక్తి గల బ్రౌన్ 'రాజుల యుద్ధాలు' అనే అనంతపురం చరిత్రను ఇంగ్లీష్‌బలోనికి తర్జుమా చేసి 1853 లో ప్రచురించాడు. తాతాచారి కథలను ఇంగ్లీషులో 'పాప్యులర్ తెలుగు టేల్స్' అనే పేరుతో 1855 లో ప్రచురించాడు. మృతప్రాయమైన దశలోనుంచి తెలుగుభాషా సాహిత్యాలు జీవశక్తితో కళకళలాడునట్లు చేసిన యుగపురుషుడు బ్రౌన్.


తన కాలంనాటి పత్రికలలో వెలువడిన వ్యాసాలు, సంపాదకీయాలు, వార్తలు, లేఖలు మొదలైన వాటిని సేకరించి మంచి కాగితాలపై రాయించి ముందుతరాల వారికి అందజేశాడు. బ్రౌన్ ధన సంపాదనే ప్రధానంగా భారత దేశాన్ని పీల్చి పిప్పి చేయాలన్న సంకల్పంతో ఏర్పడిన ఈస్టిండియా కంపెనీ ఉద్యోగిగా మన దేశంలో అడుగు పెట్టాడు. కొంగలలో హంసలాగా వ్యవహరించిన వ్యక్తి బ్రౌన్. మొత్తం 34 ఏళ్ళు [1817 - 1834 : 1838 -1855] ఇండియాలో ఉండి స్వదేశానికి వెళ్ళిపోవాలని నిర్ణయించుకొని ఉద్యోగం మానేసి పింఛను తీసుకున్నాడు. బ్రౌన్ దొర లండన్ వెళ్ళిన తర్వాత అక్కడ తెలుగు సాహిత్యానికి విశిష్ట స్థానం లభించింది.

ఆనాడు ఇంగ్లండులో బ్రౌన్ దొరను తెలుగులో మించిన వారు లేరు. అందువల్ల 1865 లో లండన్ విశ్వవిద్యాలయంలో తెలుగు భాషాచార్యునిగా నియుక్తుడైనాడు. అక్కడ తెలుగు కోర్సుని ఏర్పాటు చేశాడు. ఖండాంతరాలలో తెలుగు భాషా సాహిత్యాలకు గౌరవస్థానాన్ని తెచ్చిన ఘనుడు బ్రౌన్. మహత్తర లక్ష్యసాధనకోసం శ్రమించిన వాళ్ళనందరినీ సమాజం సాధారణంగా పిచ్చివాళ్లగానే భావిస్తుంది. గ్రీక్‌లాటిన్, హీబ్రూ, ఫ్రెంచి, ఇటాలియన్, పర్షియన్, సంస్కృతం, ఆంధ్ర, ఆంగ్లం వంటి 24 భాషలలో పాండిత్యం గడించినవాడు బ్రౌన్. లండన్ తిరిగి వెళ్ళిన తర్వాత ఇంకో 30 ఏళ్ళు తెలుగు భాషాసాహిత్యాలసేవ చేసి 1884 డిసెంబర్ 12 వ తేదీన కీర్తిశేషులయ్యారు. బ్రౌన్ ఆంగ్లేయుడైనా పుట్టింది ఇండియాలోనే. పెళ్ళి, పెళ్ళాం, పిల్లల బాదరబందీ లేమీ లేకుండా రేయింబవళ్ళు తెలుగుభాషా సాహిత్యాలే తన ఊపిరిగా జీవించిన సారస్వతయోగి బ్రౌన్.

-వేంపల్లి గంగాధర్



బ్రౌన్ జాబులు



265

To the Collector at

Cuddapah

Sir,

I am directed by the Board of Revenue to communicate for your information, the undermentioned appointment by the Governor in Council, dated 8th Augt 1820.

Mr. C. P. Brown — Assistant to the Collector and Magistrate of Cuddapah.

I am

Sir,

Your most obedient [illegible]

[illegible]

Secretary

Fort St. George

14 Augt 1820


[illegible] 15

Recd 14th Aug[illegible]

1820

కడప కలెక్టర్‌కు అసిస్టెంటుగా సి. పి. బ్రౌన్
మొదటి వుద్యోగపుటుత్తర్వు

[ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్కైవ్స్ (హైదరాబాదు)లోని
కడపజిల్లా రికార్డ్స్ సంపుటి 646, పేజీ 265]


Payment 49

Estimate of cost of correcting the Telugu
Maha Bharata

The rate of correction is about fifty verses per day, [1250 per month]
and of fair transcription about the same inclu-
ding variations; but allowing for Sundays, feasts
sickness &c say 30 verses per day; the month
being 30 days = 900 padyams per month. Then
for 23,000 verses, which is the extent of the work,
allow two years and a quarter at least (more exact-
ly 2 y. 1 m. 15 days) NB transcribers of the rough
copy do about 50 or 60 verses per day at 200
verses per rupee. Then, the monthly charge is

2 sastries at 15 Rs 30
1 corrector 12
3 readers 24
Rs 66 per month for 900 verses
for 27 months, is Rs 1782 for correction alone 1782
Rough copy, 23,000 verses at 200 per Rupee = Rs 115
Fair copy with variations at 100 - - Rs 230
Fair Do without 115
Paper for 3 copies at 288
Pens, binding [illegible] 189
2714

[illegible] very cheap indeed at that rate

లండన్ ఇండియా ఆఫీస్ లైబ్రరీలోని బ్రౌన్ వ్రాతప్రతుల సంపుటం నెంబర్ Mss. Eur. B. 62 లోనుంచి మాదిరికి వొక పేజీ_ మహాభారతం పద్దెనిమిది పర్వాలకూ శుద్ధప్రతి వ్రాయించడానికి అయిన ఖర్చు అంచనా వివరాలున్న పేజీ.

To the Secretary to Government
in the Public Department.

Sir

1 I have the honour to request your submission of the following circumstances to the Rt Honourable the Governor in Council.

2 In May 1827 Government was pleased to sanction a reward of one thousand pagodas as a compensation to me for the labour and expense attendant upon two works of mine (a work on Telugu Grammar and an edition and translation of a poet in that language) then printing, and since published, at the College press.

3. For some reason with which I am unacquainted, the matter was however referred home for the approval of the Court of Directors; and from that period to the present I have remained without any further communication on the subject; and consequently still am, (putting the value of my labours out of the calculation)

a sufferer to the extent of what I actually disbursed from my private means, in the collection of materials and the payment of Transcribers.

4. In the end of May last, I submitted another work for publication to the College Board; this was a new edition of the Telugu Dictionary; containing about eighteen thousand words additional to the existing Edition; which was hereby increased to at least twice its original extent. Of the heavy expense to which this undertaking has subjected me, I do not wish here to give the details. The private communications received by me in consequence from the Members of the Board, and from the Author, Mr Campbell, were very gratifying: but I have not yet been made acquainted with the decision of Government as to the publication of this work. — Some copies of Mr Campbell's edition still remain unsold; but they will probably be disposed of long before the printing of the new Edition could be completed

for any information as to
the realization of a reward which
I have so long expected. and
as to the wishes of Government
respecting the publication of the
Telugu Dictionary. I should feel
most grateful.

I have the honour to be
Sir
Your obedt humble servant
C P Brown

Madras
2 Feb 1830.

To the Secretary to Government

Judicial Department

Sir

I have the honour to acknowledge your letter conveying the orders of the Right Honourable the Governor for my removal from both my present appointments.

An order so completely ruinous to me has naturally filled me with the deepest grief. The grounds of this removal are not stated, but I am aware of them through the Court of Sudr Udalut.

I acknowledge with deep contrition my having committed some serious errors in public business; but I earnestly trust that enquiry will shew that my motives were not such as called for censure.

Good intent, I am well aware, is no

satisfactory apology for wrong action. But where motives have invariably been pure a disinterested, they may possibly procure pardo for some irregular conduct

Throughout a service of seventeen years I have never held any but laborious employments; and until this time I did imagine that though in error sometimes, my conduct was su in general as the Government approved.

Each accusation now brought against me of very old date; and I dread lest every statement made should be admitted without full enquiry.

A fair enquiry into my conduct, made on the spot, would I am confident not have led to the present order. Had the senior judge, Mr Parke, been present at Masulipatam, I feel assured he, from long knowledge of my character would have given a more favourable opinion regarding me

I bow, however, with submission, to the severe judgment passed upon me: and I would only entreat that enquiry may be made into the general course of my conduct; which I feel convinced would lead to a more favourable opinion concerning indiscretions which I do not attempt to deny.

I therefore await the further orders of his Excellency; and trust that he will take into consideration those circumstances that may tend to lenity; and which are given, in some detail, in my late answer to the allegations made against me

I have the honour to be
Sir
Your obed^t humble servant
C P Brown


Rajahmundry
2 Nov 1834

To the Chief Secretary to
Government

Sir

Having now been favoured by you with a copy of the favourable opinion on my Telugu Dictionaries: which was laid before Government by the College Board (now Board of Examiners) I request you to lay before the Right Hon'ble the Governor in Council my humble request that some remuneration may be conferred upon me for labours which are confessedly of public utility.

Mr Campbell, Mr Morris,


and others who were my predecessors in such works, have been rewarded. In the course of more than twenty years I have published works which have superseded those of my predecessors: and have made the path of the learner clear and easy. And I have published several educational works for the use of natives.

I trust that the Government will extend to me such remuneration as may seem fit the only remuneration ever granted me has been the printers charges for a few of my publications.

I have the honour to be
Sir
Your obedt humble servant
C P Brown

Madras
12 April 1855

In the year 1843 the Madras Government received copies of this book from the India House accompanied by a request (See page 1182) that all public authorities should be called on to give some aid in correcting them, and supplying such information as was deficient. About thirty copies were in course of time received back from as many offices: were sent by Government to the Madras College Board, who referred them to me. ~~and I were examined by me~~. Only about fifteen copies had been ~~were~~ carefully filled up: and of these about eight furnished valuable information. (See page 1183-1184) I completed the task on 27 March 1845.

I had previously compiled my Glossary (since printed) of Hindustani and other foreign words used in Telugu. That Glossary alone exceeded all the contributions of others.

From all these sources I selected such words as suited the purpose declared in the Letter of Instructions: and thus formed a Glossary which was transmitted to England in my [illegible] writing. Of that one the present is a copy.

C P Brown Dec 1845



ప్రొఫెసర్ జి .ఎన్. రెడ్డి – అనుశీలన
(ముందు మాట)

జి. యన్. రెడ్డి

అనుశీలన

మనదేశంలోనూ, విదేశాల్లోనూ వివిధ పుస్తక భాండాగారాల్లో ముద్రితా ముద్రిత రూపంగా తలదాచుకొన్నట్టి బ్రౌన్ వాఙ్మయరాశి మనకు పిత్రార్జితప్రాయమైన పెన్నిధి. అది తెలుగుభాషా సాహిత్య సామాజిక చరిత్రకారులకు, పండిత పరిశోధకులకు ఒక తరగని గని. అమూల్యమైన ఈ బ్రౌన్ వాఙ్మయరాశిని ఒక చోటకు చేర్చి జిజ్ఞాసువులకు, పరిశోధకులకూ అందుబాటులో పెట్టడం ఏనాడో జరిగి ఉండవలసిన పని.

ఏ రంగంలోనైనా జరగవలసిన పని జరగనపుడు దాన్ని జరిపించవలసిన బాధ్యత అభ్యుదయ ప్రియులమీద ఉంటుంది. విశ్వవిద్యాలయాలు కూడా అభ్యుదయ కాంక్ష కలిగిన సంస్థలే. ఈ దృష్టితోనే శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఒక బ్రౌన్ పరిశోధక కేంద్రాన్ని 1975 సెప్టెంబరులో స్థాపించింది. బ్రౌన్ సాహిత్య సేకరణేగాక ప్రచురణకూడా చేపట్టింది. ఆ కేంద్రం తెలుగు ప్రజ కందిస్తున్న మరొక ప్రచురణ ఇది. బ్రౌన్ సేకరించి పెట్టిపోయిన జాబుల సంపుటాల్లో కడపమండలానికి సంబంధమున్న జాబుల్లో మండల సంఖ్యను ఒకటి అదనంగా చేర్చి కూర్చిన జాబుల సంకలన గ్రంథం. కడపమండల స్థానిక చరిత్రావగాహనకు తెలుగుభాషా పరిణామ చరిత్రకు మిక్కిలి ఉపకరించే ఉత్తరాలు ఈ సంకలనంలో వున్నాయి.

అనుశీలన

మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారంలో బ్రౌన్ సేకరించి వ్రాయించిన తెలుగు ఉత్తరాలు—తనకు పండితులు, సేవకులు, ఆప్తులు వ్రాసినవి, ఆనాటి పత్రికల్లో నుండి ఎత్తి వ్రాయించిన పాఠకుల సంపాదకుల ఉత్తరాలూ 20 సంపుటాల్లో ఉన్నాయి. అర్జీలు—జిల్లా కచ్చేరీలనుండి ఇతర ప్రభుత్వ కార్యాలయాలనుండి సేకరించినవి—ఇవి కూడా ఈ సంపుటాల్లో చేరి ఉన్నాయి.

అసలు బ్రౌన్ వీటిని ఎందుకు సేకరించి సంపుటాలుగా కూర్చి భద్రపరిచాడు అన్నది అందరూ అడగవలసిన ప్రశ్న. తన జీవితకాలంలో బ్రౌన్ అవిచ్ఛిన్నంగా అహోరాత్రాలు నిర్వహించిన తెలుగు సారస్వత యజ్ఞంలో తెలుగు పాఠ్య గ్రంథాల ప్రచురణకు, తెలుగు వ్యాకరణ రచనకు, ప్రామాణిక బృహన్నిఘంటువుల కూర్పుకు ఆకరము, ఆధారప్రాయమూ అయిన ముడి సామగ్రికోసం వీటిని సేకరించినాడు. ఆనాడు బ్రౌన్ సేకరించిన ఈ సంపుటాలు ఈనాడు భాషా చరిత్రకారులకు తరచి చూచినకొద్దీ తరగని నిధులు. మనకు సంక్రమించిన బ్రౌన్ వాఙ్మయరాశిలో తెలుగుభాషా చరిత్రదృష్టికి ఈ లేఖలు, అర్జీలు ఉన్న సంపుటాలన్నీ ఒక ఎత్తు. మిగిలినవన్నీ మరొక ఎత్తు.

మన భాషా చరిత్ర నిర్మాణానికి 18 వ శతాబ్దం వరకు ఉన్న లిఖితాధారాలు రెండు రకాలు: 1. శాసనాలు, 2. కావ్యవాఙ్మయం. తెలుగు శాసనాలు క్రీ. శ. 6 వ శతాబ్ది చివరనుండి 18 వ శతాబ్దంవరకు వెలువడ్డాయి. అవి వేల సంఖ్యలలో వున్నాయి. కావ్యభాషకన్నా శాసనస్థమైన తెలుగు ప్రజా వ్యవహారానికి సన్నిహితం, శిలాక్షరప్రాయం. తెలుగులేఖన సంప్రదాయ నిరూపణకు ప్రమాణం. కాబట్టే భాషాపరిణామ చరిత్ర నిర్మాణంలో కావ్యాలకన్నా శాసనాలకే ముఖ్యంగా వచన శాసనాలకే అగ్రతాంబూలం.

19 వ శతాబ్ది ప్రారంభంనుండి శాసనాలు అట్టే వెలువడలేదు. వాటి స్థానంలో తెలుగుభాషా చరిత్రకారునికి ఉపయోగకరంగా ఉన్నవి కైఫీయతులు, అర్జీలు, లేఖలు. వీటి కర్తలు తెలుగువారే అయినా సంగ్రాహకర్తలు మాత్రం పాశ్చాత్యులే. కైఫీయతుల ప్రథమ సేకరణకర్త మెకంజీ. అర్జీలను సేకరించిన వారిలో ఆద్యుడు జె. సి. మారిస్. లేఖల విషయంలో తొలి సంగ్రాహకర్త సి. పి. బ్రౌన్. ఈ ముగ్గురిలో ఒకవిధంగా మెకంజీ, మారిస్‌దొరల కన్నా బ్రౌన్ దొరే ఘనుడనవచ్చు. కారణం కాగితాల్లో శిథిలమైపోతుండిన మెకంజీ కైఫీయతు

లకు బ్రౌన్ దొర మేలుప్రతులు వ్రాయించి—సంపుటాలుగా సంరక్షించినాడు. ఆ పని బ్రౌన్ చేయకుండా ఉండివుంటే మెకంజీ దొరకు పేరుప్రతిష్ఠలుగాని, మనకు ఆ కైఫీయతులుగాని దక్కి ఉండేవికావు. మారిస్ సేకరించి 'తెలుగు సెలక్షన్స్' పుస్తకంలో ప్రచురించిన అర్జీలు కేవలం 20 మాత్రమే. కాగా బ్రౌన్ సేకరించిన అర్జీలు 20 వందలైనా ఉంటాయి. అర్జీల సేకరణలో ప్రచురణలో మారిస్ ఆద్యుడు కావచ్చుకానీ బ్రౌన్ మాత్రం అద్వితీయుడు. బ్రౌన్ తరువాత అర్జీలను సేకరించిన మరొక పాశ్చాత్యుడు లేన్ దొర.

లేఖల సేకరణ విషయంలో కూడా బ్రౌన్ కృషి అపూర్వం, విస్తారం. బ్రౌన్ కూర్చిన లేఖా సంపుటాలలోని తెలుగు లేఖల్ని మూడు రకాలుగా విం౯డించవచ్చు. 1. తనకు ఇతరులు వ్రాసినవి. 2. తాను ఇతరులకు వ్రాసినవి లేదా వ్రాయించినవి. 3. ఇతరులవి—అంటే భాషాదృష్టితో పత్రికలనుండి, ఇతరులనుండి, కచేరీలనుండి బ్రౌన్ సేకరించినవి. ఈ మూడు రకాల జాబుల్లో మొదటి రకానికి చెందిన జాబులు ఎక్కువ. దానికి తక్కువ మూడో రకానికి చెందినవి. బ్రౌన్ స్వయంగా వ్రాసినవి చాలా తక్కువ.

లేఖా ప్రక్రియ

ఇద్దరు వ్యక్తులమధ్య సమక్ష సంభాషణ సాధ్యంకాని పరిస్థితుల్లో లిఖితమైన జాబులు జవాబుల రూపంలో ఉన్న రచనలే లేఖలు. కేవలం సామాన్య వ్యవహార రూపమైన లేఖలకు సాహిత్యంలో స్థానం ఉండదు. చారిత్రక ప్రాధాన్యమూ విషయ భరితమూ సాహిత్యగౌరవమూ కలిసి పండితాదరణకు పాత్రమైన జాబులే లేఖా సాహిత్యంలో చేరుతాయి. మహనీయులు వ్రాసిన లేఖలు వారి దృక్పథాన్ని, ఆత్మీయతను, వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే దర్పణాలు. జనాదరణీయాలు, అవశ్యపఠనీయాలుకూడా. అట్టి లేఖలు ఆ మహనీయుల జీవిత చరిత్రల, సామాజిక చరిత్రల రచనకు ప్రబలాధారాలు. ఈ దృష్టిలో, మహనీయులకు ఇతరులు—వారు సామాన్యులైనా కావచ్చు—వ్రాసిన లేఖలు కూడా గణనీయాలే.

పాశ్చాత్య భాషల్లో ఏక కర్తృకమై సాహిత్య గౌరవానికి నోచుకొన్న లేఖావళులు ఒక విశిష్ట సాహిత్య ప్రక్రియగా ప్రసిద్ధి పొందినాయి. తెలుగు వాఙ్మయంలో కూడా లేఖా సాహిత్యాన్ని ఒక ప్రక్రియగా గుర్తించవచ్చు. దీనికి మూల పురుషుడనదగిన వ్యక్తి బ్రౌన్. తెలుగులో లేఖాప్రక్రియ పుట్టుపూర్వోత్తరాలు,

స్వరూప సంప్రదాయాలు పరిశోధనార్హాలయిన విషయాలు. ఈ లేఖల విషయంలో జిజ్ఞాసువులు పరిశీలించవలసిన అంశాలు మూడు: 1. లేఖా నిర్మాణం, 2. లేఖస్థమైన విషయం, 3. భాషాశైలి.

లేఖా నిర్మాణం

లేఖారచన అన్ని నాగరిక సమాజాల్లో కనిపించే వ్యాసంగమే అయినా లేఖల రచనా సంప్రదాయం, స్వరూపం ఒక్కొక్క సమాజంలో విలక్షణంగా ఉంటాయి. ప్రాచీన కాలానికి సంబంధించిన తెలుగులేఖలు ఏవీ మనకు లభించలేదు. కాని వారికి లేఖారచన అపరిచితంకాదు అనడానికి ప్రాచీన కావ్యసాహిత్యంలో కొన్ని సాక్ష్యాలు లేకపోలేదు. ప్రద్యుమ్నుడు ప్రభావతికి వ్రాసిన ప్రేమలేఖను సూరన (క్రీ. శ. 1560) ఒక సీసపద్యరూపంలో ఇమిడ్చినాడు (ప్రభావతీ ప్రద్యుమ్నం 3-134). కట్టా వరదరాజు (క్రీ. శ. 1630) ద్విపద రామాయణంలో సీతారాముల కళ్యాణానికి దశరథుని సకుటుంబ పరివారంగా ఆహ్వానిస్తూ జనక మహారాజు పంపిన శుభలేఖ అవాల్మీకాంశం (బాలకాండ 4-208). పద్యరూపాల్లోని పై లేఖలనుబట్టి ప్రాచీనకాలంలో తెలుగులేఖల రచనా విధాన లక్షణాలను కొంత వరకు ఊహించవచ్చు.

కాని వచనరూపంలో మనకు లభ్యమైన తొలి తెలుగులేఖలు బ్రౌన్ సేకరించినవే. వీటిని పరిశీలిస్తే 19వ శతాబ్దంలో తెలుగుభాషా స్వరూప లక్షణాలు, సంప్రదాయ విశేషాలు తెలుస్తాయి. స్వరూప నిర్మాణాన్నిబట్టి వీటిలో ప్రధానంగా మూడు భాగాల్ని గుర్తించవచ్చు: 1. లేఖావతారిక, 2. లేఖా విషయభాగం, 3. లేఖాంతం. ఈ గ్రంథంలో కూర్చిన లేఖల్ని ఆధారంగా చేసుకొని పై మూడు విభాగాలకు సంబంధించిన విశేషాల్ని స్థూలంగా పరిశీలించి తెలుసుకొనడం అప్రస్తుతం కాదు.

లేఖావతారిక

లేఖను ఫలానావారికి ఫలానావారు వ్రాస్తున్నారన్న విషయం, వారి మధ్యగల సంబంధం తెలియజేయడం లేఖావతారిక ప్రయోజనం. లేఖ వ్రాసిన వ్యక్తిని లేఖా రచయిత అన్నట్లే, లేఖ ఎవరికి వ్రాయబడిందో అతన్ని లేఖితుడు, లేఖ్యుడు లేదా లేఖాంకితుడు (addresse) అనవచ్చు. ఈ గ్రంథంలోని 41 లేఖలలో బ్రౌన్ ముప్పయ్యేడింటికి లేఖాంకితుడు. రెండింటికి (సంఖ్య 4,31) లేఖా రచయిత. బ్రౌన్

లేఖాంకితుడుగా ఉన్న 39 లేఖల్ని వ్రాసినవాళ్లు అతని పోష్యవర్గంలోని పండితులు, సేవకులు. అందువల్ల ఈ 39 ఉత్తరాల్లోని లేఖాంకిత—లేఖారచయితల సంబంధం పోషకపోష్య సంబంధం లేదా ప్రభుసేవక సంబంధం. ఇట్టి ఉత్తరాల్లో లేఖావతారికారూపం ఒక విధంగానూ, పోషకపోష్య సంబంధంతో పోషకుడుగా బ్రౌన్ ఇతరులకు వ్రాసిన రెండుత్తరాల్లోని లేఖావతారికా భాగం మరొక విధంగానూ ఉన్నది. బ్రౌన్‌కు వ్రాసిన ఉత్తరాల్లో లేఖావతారికలకు నాలుగు ఉదాహరణలు:

1. శ్రీమదనంత కల్యాణగుణ విరాజితులయిన సకల గ్రంథ పరిశీలన విమలీకృతమానసులయిన శ్రీకృష్ణవిద్యోదయాలంకృతులయిన శ్రీరామవత్సైత్యైకవ్రత శీలులయిన అస్మత్ప్రభువర్యులయిన మహారాజరాజశ్రీ—సీ-పీ-బ్రౌన్ యిస్కోయిరు ధొరవారి దివ్యసముఖానకు తమ ముఖ్య ఆశ్రితుడయిన చల్లా సుబ్బన్న నిరంతరం అనేక సలాములుచేసి చాయంగల విన్నపములు...(చూ. లేఖ. 38)

2. బందరుజిల్లా అదాలతుకోర్టు జడ్జీగారు అయిన మహారాజరాజశ్రీ మేస్తర్ సీ. పీ. బ్రౌన్ యిస్కోయరు దొరవారి సముఖానకు - నిజపోష్యవర్గుడైన కడపజిల్లా కోర్టు నాజరు అ॥ కృష్ణారెడ్డి పదివేలు సలాములుచేసి అత్యంత వినయపూర్వకముగా వ్రాసుకున్న మనవి యేమంటే...(లేఖ. 3)

3 మహారాజశ్రీ - సీ - పీ - బ్రౌన్ యిస్కోయరు దొరగారి సుముఖానకు నిజపోష్యవర్గుడైన అయోధ్యాపురం కృష్ణారెడ్డి పదివేలు సలాములుచేసి...(లేఖ. 5)

4. హాజరతుమేస్తరు సి. పి. బ్రౌన్ యిస్కోయరు ధొరగారి సముఖానకు...(లేఖ. 17)

ఉదాహరణలిచ్చిన పై నాలుగింటిని విశ్లేషించినట్టయితే లేఖావతారికా రచనలో ప్రధానంగా నాలుగు సంప్రదాయరీతులు స్పష్టమౌతాయి. వాటి క్రమం— 1. ప్రశంసాపూర్వక లేఖాంకిత నామ నిర్దేశం. 2. లేఖాంకిత నామానుబంధ గౌరవ వాచకం. 3. లేఖక నామ విశేషణం. 4. ఆశీర్నమస్క్రియా విధానం.

మొదటిదానిలో లేఖాంకితనామ ప్రశంసా విశేషణాలు శ్రీకారంతో ప్రారంభమై సంస్కృత సమాస భూయిష్టమై స్తోత్రప్రాయంగా ఉన్నాయి. ఇది ప్రాచీన సంప్రదాయ తుల్యమైన పద్ధతి అనవచ్చు. బహు విశేషణ సహితమైన ప్రశంస తర్వాత లేఖాంకిత నామానికి పూర్వం మహారాజరాజశ్రీ అనే విశేషణం

కూడా ఉంది. రెండవదిగా ఉదాహరించిన ఉత్తరంలో మొదట శ్రీకారం లేదు. లేఖాంకితుని హోదాను తెలిపే విశేషణం (బందరుజిల్లా అదాలతుకోర్టు జడ్జీగారు అయిన) తర్వాత మహారాజరాజశ్రీ అనే పూజ్య విశేషణం, దాన్ననుసరించి ఆంగ్లభాషలో పురుషబోధక గౌరవార్థకపదం అయిన మేస్తర్ (mister) ప్రయోగింపబడ్డాయి. మూడవ ఉత్తరం మహారాజశ్రీతో ప్రారంభమైంది. మరి యే విశేషణాలులేవు. నాల్గవ ఉదాహరణలో మహారాజశ్రీలేదు. అన్యదేశ్యాలయిన హజరతు, మేస్తరు అనే రెండు విశేషణాలు మాత్రం ఉన్నాయి. హజరత్ అనేది అరబ్బీ పదం. మహమ్మదీయ ప్రభువుల పేర్లకు ముందు వాడే గౌరవార్థక విశేషణం ఇది. ఇంగ్లీషువారికి పూర్వం మన పాలకులు మహమ్మదీయులు కాబట్టి వారిని పేర్కొనే సంప్రదాయాన్నిబట్టి హజరతు, ఆంగ్లేయుల సంప్రదాయాన్నిబట్టి మేస్తర్ అనే రెండు విశేషణాలు ప్రయోగింపబడ్డాయి. ఇందులో మహారాజశ్రీ మాయమైంది.

నామానుబంధ గౌరవవాచకం

ఈ గ్రంథంలోని ఉత్తరాల్లో లేఖాంకితుడైన సి. పి. బ్రౌన్ పేరు తర్వాత యిస్క్వయరు, యిస్క్వయరు దొర, సాహెబు, యిస్క్వయరు మహాప్రభువులు, దొరగారు అనే అనుబంధరూపాల ప్రయోగం చూడవచ్చు. ఆనాటికి సాహెబు అన్నది హైందవేతరులయిన పాలకుల పేర్లకు చేర్చే గౌరవపదం. యిస్క్వయరు అన్నది ఆంగ్లభాషా సంప్రదాయానికి సంబంధించినది. మనదేశీయ సంప్రదాయానికి చెందిన మహారాజరాజశ్రీ అనే పూజ్యవాచకానికి M. R. R. Y అనే ఆంగ్లీకరణ కూడా ఇటీవలవరకూ ప్రచారంలో ఉన్నది.

లేఖకనామ విశేషణం

ఈ ఉత్తరాల్లోని లేఖా రచయితలు బ్రౌన్ పోష్య వర్గంలోనివారు కాబట్టి తమనుగురించి చెప్పుకొన్న విశేషణాల్లో నిజపోష్యవర్గుడయిన, తమ ముఖ్య ఆశ్రితుడయిన, తమ పోషణలో చేరిన, తమ పండితుడు మొదలైన వాటినిబట్టి లేఖకుల దాసభావం వ్యక్తమౌతుంది. ఇట్టి విశేషణాలకు పరంగా లేఖకులు తమ ఉద్యోగాన్ని విశేషణరూపంగా పేర్కొనడం కద్దు. ఉదాహరణకు అర్జిదాస్తు ఫిదివిజిల్లా కోర్టు గుమాస్తా క్రిష్ణారెడ్డి...

ఆశీర్నమస్క్రియా విధానం

పోష్యవర్గంలోనివారు వ్రాసిన ఉత్తరాల్లో లేఖాంకితునికి అనేక సలాములు, పదివేల సల్లాములు, నిరంతరం అనేక సల్లాములుచేసి వ్రాయడం మామూలు పద్ధతిగా కనిపిస్తుంది. మహామ్మదీయ ప్రభువులకు చేసే సలాములనే మన పండితులు విదేశీయులైన ఆంగ్లేయులకు కూడా చేయడం జరిగింది.

పోషకపోష్య సంబంధంతో బ్రౌన్ వ్రాసిన/వ్రాయించిన ఉత్తరాల (4, 31) లేఖావతారికా స్వరూపం యిందుకు భిన్నంగా ఉంది.

మహారాజశ్రీ సీ॥ పీ॥ బ్రౌన్ యిస్క్వయరు ధొరగారు అయోధ్యాపురం కృష్ణారెడ్డికి వ్రాయించిన హుకుం—(లేఖ. 4)

ధర్మపురం సుబ్బన్నకు—మహారాజశ్రీ సి. పి. బ్రౌన్ ధొరవారు వ్రాయించిన ఆజ్ఞ యేమంటే...(లేఖ. 31)

పై రెండు ఉత్తరాల్లో లేఖాంకితులు దేశీయులు. వారికి పోషకుడైన లేఖారచయిత బ్రౌన్ దొర ఏలాంటి ప్రశంసా పూర్వక లేఖాంకిత నామ నిర్దేశం చెయ్యలేదు. పైగా మహారాజశ్రీ అనే విశేషణం లేఖక నామాంకితమైంది. ఇక ఆశీర్నమస్క్రియా రూపమైన మాట అసలే లేదు. వాడినవి హుకుం, ఆజ్ఞ అన్న మాటలే.

లేఖాంతం

పోష్యవర్గులు వ్రాసిన లేఖల్లో చిత్తగించవలెను, చిత్తానకురావలెను, చిత్తగించ కర్తలు, దివ్యచిత్తానకు తేవలెను, చిత్తగించి కాపాడగలందులకు తాము ఖామందులు వున్నారు, తప్పు క్షమ కాయవలెను, ఇంతే అనేక సలాములు—ఇటువంటి సమాప్త వాక్యాలు సాధారణం. అటు తర్వాత తేదీ వివరాలు, వాటిక్రింద లేఖకుని సంతకం, సంతకంతోబాటు చేవ్రాలు లేదా వ్రాలు అనే పదం విధిగా ఉన్నవి. మొదటి ఉత్తరం మాత్రం ఆంగ్లలేఖా రచనా పద్ధతిలో ఆంగ్లంలోనే సమాప్తమైంది.

తేదీల లేఖనంలో క్రైస్తవ మహామ్మదీయ హిందూ శకాలకు సంబంధించిన పద్ధతులు మూడూ ఈ ఉత్తరాల్లో కనిపిస్తాయి. కాని క్రీ. శ. పద్ధతే ఎక్కువ. క్రీ. శ. సంబంధమైన తేదీల లేఖనంలో మొదట సంవత్సరం, తర్వాత నెల,

ఆ తర్వాత దినం ఒక పద్ధతిగానూ, ఈ క్రమాన్ని వ్యత్యస్తంగా చెప్పడం మరొక పద్ధతిగానూ కనిపిస్తుంది. ఉదా॥ 1833 సంవత్సరం యేప్రిల్ 8 తేది (లేఖ. 8). ది 25 డిశంబరు 1829 సం॥ (లేఖ. 15). బ్రౌన్ వ్రాసిన వ్రాయించిన రెండు లేఖల్లోనూ (లేఖలు. 4, 31) ఈ రెండవ పద్ధతే ఉంది. మహమ్మదీయ పద్ధతి: స్న 1260 ఫసలి మహె మే చందు 29 తేది (లేఖ. 27). హైందవ పద్ధతి: వైశాఖ కృష్ణ 8 లు (లేఖ. 28).

లేఖా విషయభాగం

ఈ గ్రంథంలో చేర్చిన బ్రౌన్ జాబులకు చారిత్రక భాషా విషయక ప్రాధాన్యమే హెచ్చు. రచనాశిల్ప సంబంధమైన లక్షణాలు వీనిలో లేవంటే బాధపడనక్కరలేదు. పైగా ఇందులోని ఉత్తరాలు సమస్థాయిలోని ఇద్దరు మహనీయులు పరస్పరం వ్రాసుకొన్నవికావు. సామాన్యులు వ్రాసిన ఉత్తరాలలో రచనాశిల్పం లేకంటే అది వారి దోషంకాదు. కాని ఈ లేఖలు బ్రౌన్ మహాశయుని తెలుగు సాహిత్యసేవను, అసమానమైన అతని వ్యక్తిత్వాన్ని లోక విదితంచేస్తాయి,

ఈ ఉత్తరాలు ముఖ్యంగా ఆనాడు వాడుకలోని లేఖన సంప్రదాయాలకు, వ్యవహారరూపమైన భాషా ప్రయోగాలకూ నిలువుటద్దాలు. జిజ్ఞాసువులు ప్రధానంగా ఈ క్రింది విశేషాలను గుర్తించవచ్చు.

లేఖన సంప్రదాయాలు

అనేకపదాల వ్రాతలో వర్ణక్రమ సంబంధమైన ఏకరూపత లోపించి అనియమితమైన వర్ణక్రమ వైవిధ్యం (spelling variation) కనిపిస్తుంది. ఇట్టి వైవిధ్యం ఎక్కువగా హిందూస్తానీ, ఆంగ్లపదాల్లోనూ, కొంతవరకు తత్సమదేశ్య పదాల్లోనూ చూడవచ్చు.

కొన్ని ఉదాహరణలు: హిందూస్తానీ—కైది, కైదీ, ఖైది, ఖయిది; జురుమానా, జురుమ్నా, జులుమ్నా, జులుమానా; మునసఫు, మునసిఫు, మునసఫి, మున్సఫు, మున్‌సఫు, మునసపు, మున్సఫి, మునసఫ, మునసఫీ. ఇంగ్లీషు—కలకటరు, కలక్టరు, కల్కటరు, కలెక్టరు; జడ్జీ, జెడిజి. జడిజీ, జెడిజి, జెడ్జి; శప్టంబరు, శపిటెంబరు, శెపెటంబరు, శపెటేంబరు, శపటంబరు; చారలిస్ ఫిలిప్ బ్రౌన్, చారులిసు ఫిలేబు బ్రౌన్, చార్లిసు ఫిల్లీపు బ్రోన్, చార్లీసు ఫిలీపు బ్రౌం.

తత్సమాలు—పుస్తకాలు, పుస్తుకాలు, పొస్తకాలు, పొస్తుకాలు; పర్యంతం, పర్యంతరం, పరియంతరం, పరియంత్రం, పరియంత్తరం. దేశ్యాలు—మనవి, మనివి, మన్వి, మ్నవి; శెలవు, శెలవు, శెల్వు, సెలవు.

శాసనాలలో కూడా పదాల వ్రాతలో ఇటువంటి వర్ణక్రమ వైవిధ్యం ప్రాచీన కాలంనుండి కనిపిస్తూనే ఉంది. శిల్పుల అశ్రద్ధవల్ల కొన్నివచ్చినా కొన్ని లిఖిత వాగ్వ్యవహారాల మధ్య ఉన్న భేదాన్ని సూచిస్తాయి. ఉదాహరణకు దక్షిణ భారత శాసనాల్లో సంవత్సర శబ్దానికున్న వర్ణక్రమ వైవిధ్యాన్ని చూడండి:

సంగ్వత్సరంబు (ద. హిం. శా. 10.707.6,1153), సమంత్సరంబు (6.637,8,1147), సంమ్వత్సరంబు (5.1214), సంహ్వత్సర (5.1212).

అసలు తెలుగులేఖన విధానంలో పదాల వర్ణక్రమ విభిన్నత్వాన్ని గుర్తించి బ్రౌన్ చెప్పిన ఈ క్రింది మాటలు గమనార్హాలు: "The Telugus are as negligent in spelling as the English were before the days of Johnson. The words borrowed from Sanscrit are often mispelt..." (బ్రౌణ్య మిశ్రభాషా నిఘంటు, మద్రాసు 1854, Preface, పేజి xxii).

ఈ గ్రంథంలో పండితులు వ్రాసిన ఉత్తరాలలో కూడా పదాల వర్ణక్రమ ప్రామాణికత లోపించి ఉంది. ఈనాడు మన విద్యార్థులు ఇటువంటి వర్ణక్రమ వైవిధ్యాన్ని పాటిస్తే దోషంగా భావిస్తాం. ఆనాటికన్నా నేడు వచన రచన చక్కగా వికసించినందువల్ల లేఖన ప్రామాణికత చాలావరకు సిద్ధించింది.

ఈ జాబుల్లోని కొన్నిపదాల్లో కనిపించే సంయుక్తాక్షరలేఖన సంప్రదాయం వాటి ఉచ్చారణతో సంబంధంలేనిదని నిస్సంశయంగా చెప్పవచ్చు. త్మ (తమ), జ్మ (జమ), ల్కే (లేక), గ్కా (గాక), శ్నా (శానా), మ్న (మన), యేల్ని (యేలిన), తేద్ని (తేదిన), రోజ్నూ (రోజున), మ్నవి (మనవి), యేద్నిము (యేదినము), అయ్నిది (అయినది). ఈ విధమైన సంయుక్తాక్షర లేఖనాన్ని ద్వ్యక్షరంగా ఉచ్చరించి చదువుకోవాలి. ఇట్టి లేఖన సంప్రదాయం ప్రాచీన శాసనాల్లో కూడా కనిపిస్తున్నది. ఉదాహరణకు నెల్లూరు జిల్లా శాసనాల సంపుటం 2 లో: పయ్ని (కందుకూరు, 48, 1650), చేస్ని (కందుకూరు 80, 1641), యిదేగ్కా (కందుకూరు 38, 1650)).

హిందుస్తానీ పదాలు

ఈ 41 జాబుల్లో హిందూస్తానీ పదాలు చాలా ప్రయుక్తమై ఉన్నాయి. అంటే అవన్నీ ఆనాటి సామాన్య వ్యవహారంలోనూ కచ్చేరి వ్యవహారాల్లోనూ రూఢికెక్కినవే (చూ: అనుబంధం_2). శబ్దార్థ పరిశీలనాదృష్టిగల జిజ్ఞాసువులకు ఈ అన్యదేశ్యాలు చాలా ఆసక్తికరమైన పదాలు. ఆనాడు తెలుగువారి వ్యవహారంలో చోటుచేసుకొని ఉండిన అనేక హిందూస్తానీ పదాలు ఈనాడు వ్యవహార భ్రష్టం కావడం గమనింపదగిన విషయం. ఉదాహరణకు మొహనత్తు (౩౯), ఖాస్గి (౭౯), నకషా (౪౬), నాలీషు (౧౫), జిలదు (౨౫) మొదలైనవి.

పదాల సంక్షిప్తీకరణం (abbreviations)

ఈ జాబుల్లో కొన్నిచోట్ల పదాలు సంక్షిప్తీకరణ పద్ధతిలో వ్రాయబడి ఉన్నాయి. సంక్షిప్తరూప చిహ్నం రెండు నిలువుగీతలు, లేదా విరామ చిహ్నం. ఈ లేఖల్లో ప్రయుక్తమైన కొన్ని సంక్షిప్త రూపాలు:

అ॥_అయోధ్యాపురం (ఇంటి పేరు), ఆ॥_ఆక్టింగు, గ_గండు: వరహా, గగ_వరహాలు, చ_చందు: ఆ తేదీన, త॥_తరువాత, తా॥_తాలుకా, తా॥క॥_తాజాకలం, ది_దివి: తేది, గు॥_గురించి, పై._పైసలు, ప్ర॥ది॥_ప్రతివాది, ప్ర॥లు॥_ప్రతివాదుల, మహారా॥_మహారాజశ్రీ, రు., రూ._రూపాయలు, శే॥_ శేర్లు, స॥_సదరు, సం॥, సం॥ రం॥_సంవత్సరం, స॥హి._సదరహి.

కొన్ని ప్రయోగ విశేషాలు

ప్రేముత్సాపలు ౫౮ (ప్రేముతో చేసిన చాపలు)
నితనిత్యం ౯ (ప్రతినిత్యం)
చాలిచాలములుగా ౯ (చాలీచాలకుండా)
హారహారదినము ౨౩ (ప్రతిదినం)
నిభావు అవు ౪౫ (సాధ్యపడు)
తొందర ౩౦ (కష్టాలు)
యొక్కవలు ౫ (విశేషవార్తలు)
శ్రుతపరుచు ౧౩ (వినిపించు)

వ్రయం ౩౭ (వ్యయానికి కృతక ప్రామాణిక రూపం)
స్వస్తంగా ౨౬ (ఆరోగ్యంగా)
వివరగతి లెఖ్ఖ (వివిధ పద్దులవారిగా వివరమైన లెఖ్ఖ)
తాత్పర్యము ౭౧ (కోరిక)
పరిముఖం ౭౯ (ద్వారా)
క్షమ శేయు ౬౮ (క్షమించు)
కాలీజా కచ్చేరి ౨౫ (బ్రౌన్ పోషణలోని పండితుల కార్యస్థలం)

ఈ ప్రచురణకు సంగ్రహరూపంగా సంధించిన ఈ అనుశీలనలో బ్రౌన్ లేఖల బహుముఖ ప్రాధాన్యం దిఙ్మాత్రంగా చర్చించడం జరిగింది. పరిశోధనాప్రియులు, తెలుగుభాషా చరిత్రకారులు బ్రౌన్ సేకరించిన లేఖల సంపుటాల్ని తరచి చూచినట్లయితే వారికి సరికొత్తగా ఎన్నో విశేషాలు గోచరం కావచ్చు. అట్టి పరిశీలనకు ఈ ప్రచురణ కొంత దోహదం చెయ్యగలిగితే శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ బ్రౌన్ పరిశోధనా కేంద్రం ఉడుతాభక్తిగా బ్రౌన్‌పట్ల చేస్తున్న కృషి చరితార్థమైనట్లే.

తిరుపతి,
6-11-'77.

బ్రౌన్ రచనల కాల్రకమ సూచిక

1825 ఆంధ్రశబ్ద చింతామణి - ఆంగ్లానువాదం (D. 1237) బ్రౌన్ దీనిని 23-7-1825 న మళ్ళీ 25.9.1827 న రెండుసార్లు అనువదించాడు. - అముద్రితం.

1825 జిల్లా నిఘంటువు

1827 ఆంధ్ర గీర్వాణ ఛందము, మద్రాసు. ఇది 1977 లో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వారిచే పునర్ముద్రితం - ఛందోగ్రంథం.

1827 Notice regarding the names used in the Indian Zodiac MJLS. 1827 No. 33 వ్యాసం.

1828 Hindu Sculpture :- Asiatic journal,London 1828 V.No. Edition మొదట ఇది మదరాసు గెజెట్‌లో ప్రకటించినప్పుడు తన పేరు వేసుకోలేదు. వ్యాసం.

1828 'Suttee prevented' Asiatic Journal,London 1828 V.No. Edition ఇది కూడా మొదట మదరాసు గెజెట్‌లో ప్రకటించినప్పుడు తన పేరు వేసుకోలేదు

1829 Verses of Vemana, Moral religious and satirical, Madras 1939 పునర్ముద్రితం తెలుగు కావ్యానువాదం.

1830 Essay on Trade మద్రాసు గెజెట్‌లో ముద్రించబడింది.

1837 A familiar Analysis of sanscrit Prosody, London 1869 లో లండన్ లోనే ఇది మళ్ళా ముద్రించబడింది. ఛందో గ్రంథం.

1838 'లూకాచేత వ్రాయబడిన శుభవర్తమానము, మద్రాసు (లూకా సువార్తకు తెలుగు అనువాదము) క్రైస్తవ మత సంబంధి.

1839-40 Essay on the Language and Literature of the Telugus, Madras (ఈ వ్యాసం మొదట Madras Journal or Literature and science లో రెండు భాగాలుగా 1839 జూలై అక్టోబర్ సంచికలోను, 1840 అక్టోబరు - డిసెంబర్ సంచిక లోను ప్రకటింపబడింది.) వ్యాసం.

1840 A grammar of the Telugu language - Madras 1857. లో మద్రాసులోనే మళ్ళా ముద్రించబడింది. వ్యాకరణ గ్రంథం.

1840 (Jan) Essay on the creed and customs and Literature of Jangams; అను పేరుతో Journal of Royal Asiatic Society లో 1871 లో మళ్ళా ప్రకటించబడింది. - వ్యాసం.

1840 (Apr) Notice regarding the sects of Hindu called Tengala and vadagala - MJLs వ్యాసం.

1840 (Jul) Notice of some Roman catholic Books existing in the Telugu language. MJLS - వ్యాసం.

1840 (Oct) Account of the Basava Purana, the Principal Book used as religious code by the Jangams MJLS - వ్యాసం.

1840 (Oct) Notice regarding mss in England - MJLS కుచేలోపాఖ్యానం - ప్రభుని 3 అశ్వాసాలకృతి, మద్రాసు - పరిష్కృతం.

1841 నలచక్రవర్తి కథ - రాఘునాచారి కృత ద్విపద కావ్యం, మద్రాసు, పరిష్కృతం.

1841 Dialogues in Telugu and English for the use of learners with a grammatical analysis, Madras. ఇది 1853 లో మరోసారి మద్రాసులోనే ముద్రించబడింది. - వాచకం.

1841 సీతాకళ్యాణము, గరుడాచలము తెలుగు యక్షగానములు - మద్రాసు

1842 హరిశ్చంద్ర కావ్యము (ద్విపద) గౌరనకృతి - మద్రాసు నవనాథచరిత్ర నుంచి కూడా కొంత భాగం దీంతో కలిపి ముద్రించబడింది (పరిష్కృతం)

1843 ఆదిపర్వము (నన్నయ ఆంధ్ర మహా భారతములోనిది.) పరిష్కరణం

1844 వసుచరిత్ర-రామరాజు భూషణుని ప్రబంధం జూలూరి అప్పయ్య వ్యాఖ్యానం సహితం - మద్రాస్,పరిష్కృతం.

5.3.1844 హైదరు చరిత్ర. మరాఠీ గ్రంథానికి తెనుగు అనువాదం. పరిష్కర్త వేటూరి ప్రభాకర శాస్త్రి. ఆంధ్ర పత్రిక (దిన పత్రిక)లో వరుసగా 5-3-1944 నుంచి ప్రకటించబడింది.

1956 లో (ed.నిడుదవోలు వెంకటరావు గారు) గ్రంథం. మద్రాస్.

1844 Accounts of the tribes of Maharatt Brahmins; a translation of Maharatta Documents of the Mackenzie MSS.MJLS

1847 (Dec) On the numerals of Balaams name - Christian Observer London - వ్యాసం.

1847 Translation of the Telugu introduction to catalogue of Telugu and sanscrit MSS in the possession of C.P. Brown MJLS 1847 No. 33. వ్యాసం.

1849 వైజయంతీ విలాసం - సారంగుతమ్మయ్య కృతి. వ్యాఖ్యాన సహితం - పరిష్కృతం.

1849 Memoirs of Hyder Ali and Tippu Sultan, Madras - మరాఠీ నుంచి లఘు వివరణలతో ఇంగ్లీష్‌లోనికి చేసిన అనువాదం.

1850. కవి రత్నాకరము (సంస్కృతము - తెలుగు లిపి) మద్రాసు. పరిష్కృతం 1865 లో రెండో ముద్రణ.

1850 Cycle of Table of Hindu and Mahomedan chronology, Madras.

1851 కీర్తనలు LXVII (చంపూకావ్యం) మద్రాసు, క్రైస్తవ మత సంబంధి.

1851 మనుచరిత్ర - అల్లసానిపెద్దన కృతి. జూలూరి అప్పయ్య వ్యాఖ్యాన సహితం. మద్రాసు-పరిష్కృతం.

1852 జిల్లా నిఘంటువు - మద్రాసు

1852 'బ్రౌణ్య ఇంగ్లీష్ - తెలుగు నిఘంటువు' - మద్రాసు (ఇది 1895 లో యం.వెంకటరత్నం గారిచే పరిష్కరింపబడింది. 1974 లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి వారిచే పునర్ముద్రింపబడింది.

1852 'బ్రౌణ్య తెలుగు - ఇంగ్లీష్ నిఘంటువు' మద్రాసు (ఇది 1903 లో మద్రాసులోనే ఎం.వెంకటరత్నం, W.H. Campbell, కందుకూరి గార్ల సంపాదకత్వం లో పరిష్కరింప బడింది. 1966 లో ఆం.ప్ర. సాహిత్య అకాడమి,హైదరాబాద్ వారిచే బ్రౌణ్య మిశ్రభాషా నిఘంటువు తో కలిపి మళ్లా ముద్రించబడింది.

1852 'విస్తర రత్నాకరము' The Jewel Mine of Salvation' - ఇది ఒక అజ్ఞాత కవి

చేత వ్రాయబడింది. క్రైస్తవ మత సంబంధమైన పద్యకావ్యం. దీనినే పెంపుచేసి తమిళంలో కూడా ముద్రించారు.

1852 'A catalogue of Irregular Verbs in English Language' - Madras (వ్యాకరణ గ్రంథం)

1852 English Translation and Exercises and documents printed in the Telugu Reader - Madras. (ఈ వాచకం 1865-67లో రెండో సారి ముద్రించబడింది.)

1852 The Telugu Reader ఆంధ్ర మార్గదర్శి - తెలుగు రీడరు - మద్రాసు (ఈ వాచకం కూడా 1865-67 లో మళ్ళా ప్రకటించబడింది.

1852 Three teatises on Mirasi Right by F.W. Ellis, Lt col Blackburne, Sir Thomas Munroe with the remarks made by the Hon Madras court of directors 1822 & 1824 edited. Historical.

1852 Vakyavali or Exercises in Idioms - English and Telugu, Madras (ఇవి సంస్కృత ఛందస్సులో కూర్చబడి తెలుగు లిపిలో ప్రకటించబడ్డాయి. క్రైస్తవ మత సంబంధం.)

1853 The wars of Rajas - Madras అనంతపురం రాజుల చరిత్ర తెలుగు నుంచి ఇంగ్లీష్ లోకి అనువదింప బడింది. The annals of Hande Anantapuram అనే పేరుతో, ఇది గురజాడ అప్పారావు గారి పరిష్కరణతో మళ్ళా ముద్రించబడింది.

1853 'శాలు చరిత్ర' తెలుగు లిపిలో ఉన్న సంస్కృత పద్య కావ్యం. క్రైస్తవ మత సంబంధి. మద్రాస్.

1854 బ్రౌణ్య మిశ్రభాషా నిఘంటువు - మద్రాసు (ఇది 1903 లో మద్రాసులో ఎం. వెంకటరత్నం H.H. Campbell, కందుకూరి గారి సంపాదకత్వంలో పరిష్కరించ బడింది. 1966 లో ఆం.ప్ర. సాహిత్య అకాడమి హైదరాబాద్ వారిచే బ్రౌణ్య - తెలుగు - ఇంగ్లీష్ నిఘంటువు తో కలిపి తిరిగి ముద్రించబడింది.

1855 తాతాచారి కథలు (తెలుగులో - మద్రాస్) గురుజాడ అప్పారావు గారు దీనిని పరిష్కరించగా మద్రాసులో 1926 లో ప్రకటితం. 1951 లో మళ్లా ముద్రించబడింది. 1974 లో బంగోరె గారిచే మద్రాసు లోనే మరోసారి ప్రకటించబడింది.

1855 మిరాశీవాదము - మద్రాస్ (ఇది తెలుగులో రచింపబడి, ఇంగ్లీష్ లోనికి అనువదింపబడింది.)

1855 English and Hindustani phrasealogy or exercises in Idioms of English and Dakshini -Hindustani - Madras (వ్యాకరణ గ్రంథం)

1859 The experience of A Nicholas' \(Edited in English verse) London (క్రైస్తవ మత సంబంధం)

1861 A Titular Memory - London (ఇది చారిత్రకం - ప్రస్తుతం అలభ్యం. దీనిని డా. కొత్తపల్లి వీరభద్రరావుగారు పేర్కొన్నారు.సి పి.బ్రౌన్ పుట 260.

1863 Carnatic chronology, London (ఇది చారిత్రకమే)

1864 (Jul) Telugu spells MJLS కడప క్రిమినల్ డాక్యుమెంటులకు తెలుగు నుంచి ఇంగ్లీష్ లోనికి అనువాదం.

1866 Some Account of the Literary life of Charles Philip Brown, London (Revised edition. London - 1872) దీనిని నిడదవోలు వారు తెలుగు లోకి అనువాదం చేసి 1963 మే నెల భారతి లో ప్రకటించారు. - స్వీయచరిత్ర.

1871 On Malabar, Coramandal quilon etc. JRAS-London

1871 Essays on the creed and customs of Jangams,JRAS,London.

1909 Popular Telugu tales by Tatachari Madras. (ఇది తాతాచారి కథలకు ఇంగ్లీష్ అనువాదం)

1953 వాణీవిలాస వనమాలిక (టేకుమళ్ళ రంగసాయి)కు ఇంగ్లీష్ వ్యాఖ్యానం, మద్రాస్.

1967 Verses of Vemana in Telugu orginal with English renderings,A.P. Sahitya Academy - 1977 లో పునర్ముద్రితం.

1973 "Sumati Satakam" in Telugu original with English Renderings by C.P. Brown - AP Sahitya Academy (ఈ తెలుగు అనువాదానికి సంపాదకుడు - డా॥ సి.ఆర్.శర్మగారు.

అముద్రితాలు - వివరాలు తెలియనివి

అప్పకవీయం - ఆంగ్లానువాదం

అమరకోశం - (సంస్కృతం) తెలుగు వ్యాఖ్యానసహితం - మద్రాస్‌లోనే ముద్రించబడింది కాని కాలం ఎప్పుడో తెలియదు.

అహల్యకథ - పద్మపురాణంలో ఆంగ్లానువాదం - అముద్రితం

అహల్యవృత్తాంతం -దశావతార చరిత్ర లోనిది - ఆంగ్లానువాదం అముద్రితం

కవిజనాశ్రయం - ఆంగ్లానువాదం

కవిశిరోభూషణం - ఆంగ్లానువాదం

పదనిధి (D. 1385): ఈ నిఘంటువు 1841లో వ్రాయబడింది. అముద్రతం.


ప్రభులింగలీల - ద్విపద కావ్యం (3వ ఆశ్వాసంలోని ఒక భాగానికి చేసిన ఇంగ్లీష్ అనువాదం.

బాల సరస్వతీయం - ఇంగ్లీష్ అనువాదం

భగవద్గీత - (సంస్కృతం - తెలుగులిపి) ఈ పరిష్కృత గ్రంథం మద్రాసులో ప్రచురింపబడిన కాలం ఎప్పుడో తెలియదు)

'రేఫఱకారవచ్చుబ్బజ్ఞాపక లోకోపకారము :- (R-597R, 1209D, 2154) అముద్రితం.

"A summary of and an explanatory note in English on VaniVilasa Vanamalika (A Telugu metrical encyclopedia of Hindu literature) of Tekumalla Ranga Sayi. ఇది ప్రచురణ వివరాలు తెలియని వ్యాసం.



బ్రౌన్ వెలువరించిన రచనలు

ఆంధ్ర గీర్వాణ ఛందము

The Prosody of the Telugu and Sanskrit languages explained

BY

C. P. BROWN

Sri Venkateswara University
Tirupati A.P.

[In collaboration with State Archives, Hyderabad]

బ్రౌన్ జాబుల్లో
స్థానిక చరిత్ర శకలాలు
కడప జాబుల సంకలనం

పర్యవేక్షణ
జి.యస్.రెడ్డి

సంశోధన
బంగోరె

Literary Autobiography of C.P. Brown

Chief Editor
G.N. Reddy

Editor
Bangorey

ज्ञानं सम्यगवेक्षणम्

A GRAMMAR

OF THE

TELUGU LANGUAGE

BY

CHARLES PHILIP BROWN,

LATE OF THE MADRAS CIVIL SERVICE, TELUGU TRANSLATOR TO GOVERNMENT
MEMBER OF THE LATE COLLEGE BOARD,
AUTHOR OF THE TELUGU DICTIONARY, AND OTHER WORKS.

SECOND EDITION:

Much Enlarged and Improved.

MADRAS:

PRINTED AT THE CHRISTIAN KNOWLEDGE SOCIETY'S PRESS,

AND SOLD IN LONDON BY

WM. H. ALLEN AND CO., 7, LEADENHALL STREET.

1857.

A DICTIONARY,

TELUGU AND ENGLISH

EXPLAINING

THE COLLOQUIAL STYLE USED IN BUSINESS

AND

THE POETICAL DIALECT,

WITH

EXPLANATIONS IN ENGLISH AND IN TELUGU.

BY

CHARLES PHILIP BROWN,

OF THE MADRAS CIVIL SERVICE,

TELUGU TRANSLATOR TO GOVERNMENT, SENIOR MEMBER OF THE COLLEGE BOARD, ETC.

MADRAS:

PRINTED AT THE CHRISTIAN KNOWLEDGE SOCIETY'S PRESS,
CHURCH STREET, VEPERY.

1852.

బ్రౌణ్య

తెలుగు నిఘంటు

TELUGU-ENGLISH DICTIONARY.

MADRAS:
PRINTED AT THE CHRISTIAN KNOWLEDGE SOCIETY'S PRESS,
CHURCH STREET, VEPERY.

DIALOGUES

IN

TELUGU AND ENGLISH,

WITH A

GRAMMATICAL ANALYSIS.

SECOND EDITION.

MADRAS:
PRINTED BY D. P. L. C. CONNOR, AT THE CHRISTIAN KNOWLEDGE
SOCIETY'S PRESS, CHURCH STREET, VEPERY.
1853.

247

771
20

THREE TREATISES

ON

MIRASI RIGHT:

BY THE LATE

FRANCIS W. ELLIS,
COLLECTOR OF MADRAS, A. D. 1817.

LIEUTENANT COLONEL BLACKBURNE,
RESIDENT AT TANJORE, 1804.

SIR THOMAS MUNRO,
GOVERNOR OF MADRAS, 1824.

WITH THE

REMARKS MADE BY THE HON'BLE THE COURT OF DIRECTORS.

1822 AND 1824.

EDITED BY

CHARLES PHILIP BROWN,
MADRAS CIVIL SERVICE.

MADRAS:
PRINTED BY D. P. L. C. CONNOR, AT THE CHRISTIAN KNOWLEDGE
SOCIETY'S PRESS, CHURCH STREET, VEPERY.
1852.

THE

WARS OF THE RAJAS,

BEING THE

HISTORY *of* ANANTAPURAM.

WRITTEN IN TELUGU; IN OR ABOUT THE YEARS

1750—1810.

TRANSLATED INTO ENGLISH,

BY

CHARLES PHILIP BROWN

OF THE MADRAS CIVIL SERVICE,

TELUGU TRANSLATOR TO GOVERNMENT,

SENIOR MEMBER OF THE COLLEGE BOARD, ETC.

MADRAS:

PRINTED AT THE CHRISTIAN KNOWLEDGE SOCIETY'S PRESS,

CHURCH STREET, VEPERY.

1853.

గ్రామ్య

మిశ్రభాషా

నిఘంటు

DICTIONARY

OF MIXED TELUGU.

ALSO AN

EXPLANATION OF THE TELUGU ALPHABET.

MADRAS:

PRINTED AT THE CHRISTIAN KNOWLEDGE SOCIETY'S PRESS,

CHURCH STREET, VEPERY.

1854.

A DICTIONARY

OF THE

MIXED DIALECTS AND FOREIGN WORDS

USED IN

TELUGU.

WITH AN

EXPLANATION OF THE TELUGU ALPHABET.

BY

CHARLES PHILIP BROWN,

AUTHOR OF A DICTIONARY AND GRAMMAR OF THE TELUGU LANGUAGE, &c. &c.

MADRAS:

PRINTED AT THE CHRISTIAN KNOWLEDGE SOCIETY'S PRESS,
CHURCH STREET, VEPERY.
1854.

THE

ZILLAH DICTIONARY,

IN THE

ROMAN CHARACTER:

EXPLAINING THE VARIOUS WORDS

USED IN BUSINESS

IN INDIA.

BY

CHARLES PHILIP BROWN,

OF THE MADRAS CIVIL SERVICE, MEMBER OF THE COLLEGE BOARD, ETC.

MADRAS:

PRINTED BY D. P. L. C. CONNOR, AT THE CHRISTIAN KNOWLEDGE SOCIETY'S PRESS,
CHURCH STREET, VEPERY.

1852.

TITLE PAGE OF 1827 EDITION

ఆంధ్ర-గీర్వాణ-ఛందము.

THE

PROSODY

OF THE

TELUGU AND SANSCRIT

LANGUAGES

EXPLAINED.

By CHARLES PHILIP BROWN,

OF THE MADRAS CIVIL SERVICE.

MADRAS:

PRINTED AT THE COLLEGE PRESS,

1827.

వేమన పద్యములు

THE VERSES OF

VĒMANA

MORAL, DEVOUT, MYSTICAL, AND SATYRICAL

IN THE ORIGINAL

TELUGU.

SECOND EDITION, GREATLY EXTENDED.

MADRAS:

PRINTED BY R. TWIGG, AT THE AMERICAN MISSION PRESS,
POPHAM HOUSE.

1839.

బ్రౌన్ ప్రకటించిన వేమన పద్యాల ద్వితీయ
ముద్రణ తాలూకు లోపలి ముఖపత్రం

AN EPHEMERIS,

SHEWING THE CORRESPONDING DATES

ACCORDING TO THE

ENGLISH, HINDU AND MUSULMAN CALENDARS,

FROM A.D. 1751 UNTIL 1850.

COMPILED BY ORDER OF GOVERNMENT,

UNDER THE DIRECTIONS OF

CHARLES PHILIP BROWN,

MADRAS CIVIL SERVICE.

MADRAS:

PRINTED BY REUBEN TWIGG, AT THE CHRISTIAN KNOWLEDGE SOCIETY'S
PRESS, CHURCH STREET, VEPERY.

1850.

SANSKRIT PROSODY

AND

NUMERICAL SYMBOLS

EXPLAINED

BY CHARLES PHILIP BROWN, M.R.A.S.

AUTHOR OF A TELUGU DICTIONARY, GRAMMAR, ETC. PROFESSOR OF TELUGU IN THE UNIVERSITY OF LONDON.

NOBIS PRIMA SIT VIRTUS PERSPICUITAS.

—*Quinctil.* viii. 2.

LONDON:

TRÜBNER & Co., 60, PATERNOSTER ROW.

MDCCCLXIX. 1869

CARNATIC CHRONOLOGY.

THE HINDU AND MAHOMEDAN

METHODS OF RECKONING TIME

EXPLAINED:

WITH ESSAYS ON THE SYSTEMS;
SYMBOLS USED FOR NUMERALS, A NEW TITULAR METHOD OF MEMORY,
HISTORICAL RECORDS; AND OTHER SUBJECTS.

BY CHARLES PHILIP BROWN,

Member of the Royal Asiatic Society; late of the Madras Civil Service; Telugu Translator to Government; Senior Member of the College Board, &c.; Author of the Telugu Dictionaries and Grammar, &c.

LONDON:
SOLD BY BERNARD QUARITCH, 15, PICCADILLY.

1863.



బంగోరె సంశోధన
(ముందు మాట)

బంగోరె

ముందుమాటలు

నా స్వల్ప అనుభవంలో, యింతవరకు నే వ్రాసిన ప్రతిపుస్తకం విషయంలోనూ,అచ్చు పూర్తవబోతుండగా ముందుమాటలు వ్రాద్దామని కూర్చున్నప్పుడు-శ్రీశ్రీ పరిభాషలో చెప్పాలంటే- నా మస్తిష్క కులాయంలో మనోవల్మీకంలో యేవేవో సుప్త భుజంగాలను కదిలించబోతున్నట్లు, మౌన మృదంగాలను పలికించబోతున్నట్లు, శాంత తరంగాలను కెరలించబోతున్నట్లు, లోహ విహంగాలను యెగిరించబోతున్నట్లు వుండేది. ఏమేమో చెప్పుకోవాలని ముంచుకొచ్చే ఆవేశాన్ని ఆవేగాన్ని చిక్కబట్టుకొని వ్రాయడంలో యెంతగానో యాతనపడేవాణ్ని. ఇప్పుడూ అదే అవస్థ యెదురైంది.

ఎక్కడ ప్రారంభించాలి? ఏమని ప్రారంభించాలి? తెలుగువాళ్ళు హీనచరిత్రులు కాదు గానీ, చరిత్రహీనులుగా మాత్రం వుండిపోతున్నారు. పూర్వాంసంగతేమోకానీ, యిప్పుడు మాత్రం చెప్పుకోతగిన ఆంధ్రచరిత్రకారులు చెప్పుకోతగినంతమంది లేని కొరత కొట్టవచ్చినట్లు కనపడ్తున్నది. కొందరు విదేశీపండితులు చేస్తున్నంతగానైనా దక్షిణాదిన మరీముఖ్యంగా మనరాష్ట్రంలో మనవాళ్ళు మన చరిత్ర విషయంలో శ్రద్ధ కనపర్చడంలేదు. ప్రత్యేకించి ఆధునిక చరిత్రరంగంలో యీ కొరత మరీ దారుణంగావుంది. తెలుగు చరిత్రకారులుగా చలామణిలో వున్న కొద్దిమంది సైతం, వొకరిద్దర్ని మినహాయిస్తే, లోతుకుదిగి మూలాధారాల (original sources)ను పరిశీలించకుండానే చిలకపలుకులు పలుకుతూ పైపై వ్రాతలు వ్రాసే

స్తున్నారు. చూడవలసిన చరిత్రాధారాలు బోలెడన్ని వున్నాయి. నిగ్గుతేర్చవలసిన చరిత్ర యెంతగానో వుంది. కానీ మనవాళ్ళు చేస్తున్న చరిత్రరచన మాత్రం యెక్కడేసిన గొంగళి అక్కణ్ణేగా వుంటున్నది. చిలకపలుకుల తత్వం, యెంగిలిమెతుకుల బ్రతుకు మనలో పోవడంలేదు. ఇందువల్ల యెన్నో తప్పులు, ప్రాథమికమైన తప్పులు వొప్పులుగా స్థిరపడిపోతున్నాయి. చర్విత-చర్వణంగా చలామణిలో వుండిపోతున్నాయి. ఉదాహరణలు కూడా కావాలంటారా? కేవలం వుదాహరణ ప్రాయంగానే చెప్పుకొందాం.

బ్రౌన్‌కు సంబంధించిన విషయంతోనే ప్రారంభించడం సబబుగా వుంటుందనుకొంటాను. 'జర్నల్ ఆఫ్ అమెరికన్ వోరియంటల్ స్టడీస్' పత్రిక (1930)లో సి. పి. బ్రౌన్ వొక ఆంగ్లవ్యాసం వ్రాసినట్లుగా, యాంఢ్రియనోవ్ అనే రష్యన్ పండితుడు 'మెటీరియల్స్ ఫార్ యె బిబ్లియాగ్రఫీ ఆఫ్ ద్రవిడియన్ లింగ్విస్టిక్స్' అనే గ్రంథం (1966)లో పేర్కొన్నాడు. అంతవరకూ బాగానేవుంది. అణ్ణామలై విశ్వవిద్యాలయంలోని యిద్దరు పండితులు వ్రాసిన 'యె బిబ్లియాగ్రఫీ ఆఫ్ ద్రవిడియన్ లింగ్విస్టిక్స్' అనే గ్రంథం (1973)లో కూడా యీ విషయాన్ని పునరుద్ఘాటించారు. 1884లో చనిపోయిన బ్రౌన్ 1930లోని అమెరికన్ పత్రికలో వ్రాయడమేమిటి, అయినా యే పుట్టలో యే పాముందోనని ఆరా తీయకతప్పలేదు. ఆ అమెరికన్ పత్రికకోసం గాలించి చూస్తే, అందులో ఆ వ్యాసం వ్రాసింది మన బ్రౌన్ కాదు, జి. డబ్ల్యు. బ్రౌన్ అనే మరో బ్రౌన్! మన అణ్ణామలై విద్వాంసులు 'వొరిజినల్ సోర్స్' చూడకుండా ఆ రష్యన్ వ్రాసిన పొరపాటు వ్రాతనే పట్టుకుని 'గుడ్డి'గా యెత్తి వ్రాసుకోవడంవల్ల వొక తప్పుడు విషయానికి యింత వ్యాప్తి కల్గింది.

మరొక వుదాహరణ. చరిత్రలో డాక్టర్ డిగ్రీ పొందిన నెల్లూరు వి. ఆర్. కాలేజి లెక్చరర్ సి. వి. రామచంద్రరావు—కావలి వెంకటరామస్వామి 1829లో ప్రకటించిన 'బయాగ్రఫికల్ స్కెచెస్ ఆఫ్ ది డక్కన్ పొయెట్స్' అనే గ్రంథాన్ని యిటీవల పునర్ముద్రిస్తూ యిటువంటి చిలకపలుకులు బోలెడన్ని పలికి నానా రకాల తప్పుల్ని ప్రచారంలోకి తెచ్చాడు. ఈ కావలి సోదరుల్లో వొకడైన వెంకటలక్ష్మయ్య భారవి కిరాతార్జునీయాన్ని యింగ్లీషులోకి తర్జుమా చేసినట్లు, అది 1869 లో వొక పుస్తకంలో అనుబంధంగా అచ్చయినట్లు వ్రాశాడు. తాను స్వయంగా ఆ పుస్తకం చూసినట్లు ప్రగల్భానికి పోయి వొక ఫుట్‌నోట్ కూడా చేర్చాడు. తీరా ఆ 1869 నాటి పుస్తకాన్ని చూస్తే అందులో భారవి

లేదు, కిరాతార్జునీయం తర్జుమానూ లేదు. ఇంతటి తప్పుకు కారణం యేమిటి? ఒక పాతపుస్తకాల పండితుడూ తెలుగురాని యింగ్లీషు జర్నలిస్టూ అయిన యస్. యస్. రామస్వామిగారు 1975 డిసెంబర్ 28 'సండే స్టాండర్డ్'లో యీ విషయాన్ని యేదో పొరపాటుపడి తప్పుగా పేర్కొన్నారు. దీన్ని గుడ్డిగా పట్టుకొన్నాడు తెలుగు వచ్చిన మన చరిత్రడాక్టర్. ఆ 1869 నాటి గ్రంథాన్ని చూడకుండానే చూచినట్లు బూటకపు ఫుట్‌నోట్‌తో బుకాయిస్తూ యీ తప్పును తన గ్రంథంలోకి ఎక్కించుకొన్నాడు.

వాస్తవానికి ఆ 1869 నాటి గ్రంథంలో వున్నది—భారవి కిరాతార్జునీయానికి కావలి సోదరుని యింగ్లీషు తర్జుమా కాదు. మహాబలిపురానికి సంబంధించి తెలుగులో వున్న మెకంజీ కైఫీయత్తూ, దానికి లక్ష్మయ్య చేసిన యింగ్లీషు తర్జుమా. చూశారా యెంత శుద్ధ తప్పు ప్రచారంలోకి వచ్చిందో! దొంగనోట్లు వచ్చి అసలు నోట్లను చలామణిలో నుంచి తొలగించివేసినట్లు, యిట్లాటి శుద్ధతప్పుల మూలంగా కొంత కాలానికి వొప్పుల్ని పట్టించుకొనేవాడే వుండడు.

అంతేకాదు యీ సదరు చరిత్ర లెక్చరర్ పీఠిక (9 వ పేజీలోని 28 వ నెంబర్ ఫుట్‌నోట్)లో వున్న అయిదు లైన్ల వాక్యం యావత్తూ విరామచిహ్నాలతో సహా మెహ్రోత్రా వ్రాసిన 'ది యెమర్జెన్స్ ఆఫ్ ది యిండియన్ నేషనల్ కాంగ్రెస్' (1971) అనే పుస్తకంలో (55 వ పేజీ) నుంచి యెత్తి వ్రాసుకొన్న పచ్చి కాపీ. కనీసం బిబ్లియాగ్రఫీలోనైనా యీ మెహ్రోత్రా పుస్తకాన్ని చేర్చలేదు. పోనీ ఆ వాక్యాన్ని కొటేషన్లలోనైనా యివ్వలేదు.

ఇంకా యిటువంటిదే డాక్టర్ మంగమ్మ వ్రాసిన 'బుక్ ప్రింటింగ్ యిన్ యిండియా' (1975) అనే పుస్తకంలో నుంచి ఆయన బరితెగించి దొంగిలించిన భాగాల్లో ముఖ్యమైంది మరొకటున్నది. ముగ్గురు భారతీయులతో కలిసివున్న మెకంజీదొర పెయింటింగ్ వొకటి పూర్తి పేజీలో ముద్రించి, అందుకు సంబంధించి రెండు పేజీల బారున (22-23) ఆయన చర్చించాడు. ఫిల్లిమోర్ సంకలనం చేసిన 'హిస్టారికల్ రికార్డ్స్ ఆఫ్ సర్వే ఆఫ్ యిండియా' సంపుటాల్లోనుంచి డాక్టర్ మంగమ్మ ఉటంకించిన భాగాలనే అప్పటంగా తీసుకొని తాను నేరుగా ఫిల్లిమోర్ సంపుటాల్లోనుంచి వుల్లేఖిస్తున్నట్లు నటించాడు. అయితే ఆ బొమ్మ, దానికి సంబం చిన చర్చ యే సంపుటంలో వున్నదో ఆయన తప్పుగా యెందుకు యివ్వవలసివచ్చిందో?

డాక్టర్ మంగమ్మ పొరపాటుగా (లేదా అచ్చు పొరపాటు గావచ్చు) ఫిల్లిమోర్ మూడో సంపుటంలో ఆ బొమ్మ వున్నట్లు పేర్కొనగా, యీయనా గుడ్డిగా మూడో సంపుటంలోనే వుందన్నాడు. తీరాచూస్తే అదివున్నది మూడో సంపుటంలో కాదు, రెండో సంపుటంలో. ఒరిజనల్ సోర్స్ చూచినవాడైతే యీ తప్పును కాపీగొట్టి యెందుకు పునరుద్ధరించుకోవాలి? పోనీ తాను అచ్చువేసిన బొమ్మ వొరిజనల్దా అంటే అదీకాదు. ఆ వొరిజనల్ పెయింటింగ్లో నుంచి నేపథ్యభాగాలను కత్తిరించి కుదించి డబ్ల్యు.సి. మెకంజీ (మెకంజీదొర వంశీకుడే కావచ్చు) అచ్చువేసిన 'సెకండ్ రేట్' బొమ్మ. నేపథ్యంలోని కొండలు, శ్రావణ బెళగోళ, గోమతేశ్వరుని శిల్పం, సర్వేశాఖవారి గుంజ వగైరాలేమీ లేవు యిందులో. ఇట్లా ఆ ఫిల్లిమోర్ సంపుటాల్లోవున్న ఆ అసలు బొమ్మను వదిలి, కత్తిరింపులకు లోనైన అసమగ్ర చిత్రాన్ని అచ్చు వేసుకోవలసిన నిస్సహాయస్థితి యెందుకు?

ఈ బొమ్మగురించి యిక్కడ యింత దీర్ఘంగా యెందుకు చెప్పవలసివస్తున్నదంటే క్రిందటేడాది జరిగిన 'ఆం. ప్ర. హిస్టరీ కాంగ్రెస్' సభల్లో యీ సెకండ్ హ్యాండ్ బొమ్మకు నకళ్ళుతీసి పంపకం చేసి మెకంజీపట్ల మన తెలుగు వర్ధిష్ణు చరిత్రకారులు తమ భక్తిని వెల్లడించుకోవడం జరిగింది గనుక.

ఈ ధోరణులను గురించి యేమనాలి? ఈ వుదాహరణలు చెప్పడంలో నా వుద్దేశం మనవారి 'ప్లేజియారిజమ్' ధోరణులను యెత్తిచూపడం కాదు; వొరిజనల్ సోర్సెస్లోకి పోకుండా సెకండరీ సోర్సెస్ను మాత్రమే పట్టుకు వేళ్ళాడుతూ యెంగిలి మెతుకులు యేరుకునే మన చరిత్ర పరిశోధనాతత్వంలోని దివాళాకోరుతనాన్ని గూర్చి ముచ్చటించడానికే.

తెలుగులో చెప్పుకోతగిన చరిత్రకారులు బొత్తిగా లేరనికాదు గానీ చెప్పుకో తగినంతమంది లేరని కదూ అన్నాను. ఒకప్పుడు వున్నారనుకునే వారి కాలం చెల్లిపోయింది. మల్లంపల్లి, నేలటూరు, కొమర్రాజు, భావరాజు, చిలుకూరు—యిట్లా యీ సంప్రదాయ చరిత్రకారుల అమాయిక స్వర్ణయుగం అంతరించిన తర్వాత, కొత్త శూన్యం వొకటి ఆవరించినట్లున్నది. వాళ్ళంతా 'విశుద్ధ' చరిత్రకారులు. చరిత్ర అంటే యేదో గతకాలపు సంగతులను శ్రమించి పోగుచేసి వుల్లేఖించే జిగిబిగిని చూపే తత్వం మినహా మరో సామాజిక తత్వాన్ని వారు సాధించలేకపోయారు. రాగిరేకుల్లో నుంచి, రాతిశాసనాల్లో నుంచి తెలుగు రాజవంశానుగత చరిత్ర రాసు

అను త్రవ్వి పోశారు. డైనాస్టిక్ చరిత్ర తాలూకు మొజాయిక్ స్తంభాలను వాళ్ళు నిలిపి పోయారు. గతించిన ఆ రాజవంశాల చరిత్రను గడుస్తున్న సమాజచరిత్రతో యెట్లా అనుమేళన చేసుకోవాలో చూపకుండానే, అట్లా అనుసంధింపజేసే సామాజికశాస్త్ర సరళిలో వొక ప్రాణవంతమైన చరిత్ర తత్వాన్ని అందివ్వకుండానే వారి చరిత్రరచనా పవిత్ర యజ్ఞం కొనసాగుతూపోయింది— వొక విశుద్ధ వినిర్మల విజ్ఞానశాఖగా వారు అందులో పాటుపడ్డారు. విస్తృత విహారం సల్పారు. పైగా వీరు ఆధునిక చరిత్ర పరిధిలోకి ప్రవేశించనే లేదు. ప్రవేశించ నిచ్చగించనూ లేదు. సకృత్తుగా వీరిలో కొందరు ఆధునిక చరిత్రగురించి వొకటీ అరా రచనలు చేసినా వాటిలో ప్రాణస్ఫూర్తి బొత్తిగా కనిపించేదికాదు. ప్రాచీన మధ్యయుగాల చరిత్ర వరకే వారు ఆగిపోయారు. తెలుగుచరిత్ర రచనారంగంలో మనకు వీరినుంచి సంక్రమించిన యీ వారసత్వం మనల్ని యింకా వొక జాడ్యంలా అంటిపెట్టుకునివుంది. బహుశా యిట్లా contemporary relevance లేకుండా మనవారి చరిత్రరచన సాగుతూపోయినందువల్లనే కావచ్చు మొత్తం మీద మన చరిత్ర యెక్కడేసిన గొంగళి అక్కణ్ణేగా వుంటున్నది. All history is contemporary history అని యిటాలియన్ చరిత్ర పండితుడు క్రోషీ (Croce) వూరకే అన్నాడా?

స్వర్గీయ డి. డి. కోశాంబి It is doubtless more important to change history than to write it అని వూరకే అన్నాడా?

పంతొమ్మిదో శతాబ్దపు బ్రిటిష్ లిబరల్ సంప్రదాయపు చరిత్రకారులు 'చరిత్ర'పట్ల పెంచుకున్న 'దృష్టిసంపద'ను గూర్చి చెబుతూ యి. హెచ్. కార్ యిట్లన్నాడు:

"This was the age of innocence, and historians walked in the Garden of Eden, without a scrap of philosphy to cover them, naked and unashamed before the god of history. Since then we have known sin and experienced a Fall; and those historians who today pretend to dispense with a philosphy of history are merely trying, vainly and self-consciously, like members of a nudist colony to create the Garden of Eden in their garden suburb..."

(*What is History*, p. 20)

ఈ వాక్యాలు—ఆ సంప్రదాయపు ముద్దుబిడ్డలైన పైన చెప్పుకొన్న మన తెలుగు చరిత్రకారులనూ, వారి చరిత్రరచనా సంప్రదాయాన్ని స్మరణకు తెస్తున్నాయి. కాదంటారా?

* * *

ఆంధ్రదేశం నేడు అల్లకల్లోలమైన పరిస్థితిలోవుంది. ఈ వాక్యాలు వ్రాస్తున్న తేదీకి పదిరోజుల క్రితం రాష్ట్రం నడిబొడ్డున కోస్తాప్రాంతాన్ని తుఫాను బీభత్సం ముంచెత్తివేసింది. ఈ సందర్భంలో మన చరిత్రనుంచి మనం గ్రహించిన పాఠాలుగానీ గుణపాఠాలుగానీ యేమైనా వున్నాయా? పదేళ్ళకొకసారో వందేళ్ళకొకసారో చరిత్ర పునరావృత్తమవుతుంటుందనే నమ్మకంవున్న వాణ్ని కాదుగానీ, దాదాపు యిదే కోస్తాప్రాంతంలో 1787లోనూ 1839లోనూ 1864లోనూ యింకా యిటీవలా సంభవించిన పెను వుప్పెనల్లో యెంతెంత నష్టం జరిగిందీ అప్పట్లో ప్రజలూ ప్రభుత్వమూ ఆ కష్టనష్టాలను యెట్లా యెదుర్కొన్నారు? యెట్లా యెదుర్కోలేకపోయారు? స్వాతంత్ర్యం వచ్చి ప్రజాప్రభుత్వం అని పిలవబడే మన ప్రభుత్వం యీ విపత్తులో యెట్లా వ్యవహరించింది? యేమిచేయగల్గింది? యేమిచేయలేకపోయింది? పరాయిదిగా సామ్రాజ్యవాదపు పెట్టుబడిదారీదిగా భావించే ఆ నాటి ప్రభుత్వం వ్యవహరించిన తీరు తెన్నులకూ నేడు మన ప్రభుత్వం అనుసరించిన పద్ధతులకూ మార్పేమైనా వుందా? ఇట్లా సరిపోల్చిచూసుకొంటే మన కెన్నో విషయాలు సువ్యక్తమవుతాయి. కానీ మన చరిత్రను యిట్లా applied ధోరణిలో రచించిన వారేరీ? పరికించిన వారేరీ?

"Great history is written precisely when the historian's vision of the past is illuminated by insights into the problems of the present...The function of the historian is neither to love the past nor to emancipate himself from the past, but to master and understand it as the key to the understanding of the present... The function of history is to promote a profounder understanding of both past and present through the interrelation between them..."

(*What is History*, Carr, Pp. 37, 26, 68)

పై వాక్యాలను కార్ వ్రాసిందీ, కోశాంబి తన గ్రంథంలో వీటిని కోట్ చేసిందీ యీ వుద్దేశంతోనే కదా. కార్ యింకా యిట్లన్నాడు:

"Learning from history is never simply a one-way process. To learn about the present in the light of the past means also to learn about the past in the light of the present."

ఈ గ్రంథంలో 'గుంటూరు కరువు' అధ్యాయం వ్రాసేటప్పుడు యిదే ప్రశ్నను అడుగడుగునా యెదుర్కొవల్సివచ్చింది. కానీ అందుకు న్యాయం చేకూర్చే విధంగా ఆ అధ్యాయాన్ని వ్రాయాలంటే యిటీవలి బీహారు కరువును గురించి గాఢంగా పరిశోధించవలసిన అవసరం కన్పించి, యిప్పట్లో యిది సాధ్యం కాదనే మానుకున్నాను. పైగా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో చరిత్ర అధ్యాపకులు శ్రీ రామన్ 'రాయలసీమ కరువుల'పై పరిశోధన చేస్తున్నారు. ఏమైనా అటువంటి చర్చను స్పృశించలేకపోయానన్న కొరత యిప్పుడు యేమిచెప్పుకుంటే తీరుతుంది? అయినా, 'యెన్ అయ్ టు యిండియా' గ్రంథకర్త దేవిడ్ సెల్బోర్న్ అన్నట్లు మనది వొక విధంగా నిత్య కరువుల దేశం కదా. ఈ విశాల దేశంలో మృష్టాన్న భోజన సంతుష్టాంతరంగులు యెంతమందివుంటారో, అర్ధాకలితో కడుపులు నింపుకొని నెట్టుకొస్తున్న వారి సంఖ్య అంతకు యెక్కువే కాదంటారా? వీళ్లను గురించి మన 'స్వాతంత్ర్యం' యే మేరకు పట్టించుకొంటున్నది?

వర్తమానాన్నీ భవిష్యత్తునూ అర్థం చేసుకొనే సాధనంగా, అన్వయించుకొనే ఆయుధంగా మన చరిత్రను మనం యేనాడూ వినియోగించుకోలేదు. ఆ కోణంలో మన చరిత్ర రచన పెద్దగా కొనసాగనూలేదు. అందువల్లనే చరిత్ర అనేది వొక ప్రాణపూర్ణమైన నవనవోన్మేషమైన విజ్ఞానశాఖగా మనగడ్డమీద వర్ధిల్లనూలేదు. నాలుగేళ్ళ క్రితం వ్రాసిన వాక్యమే అయినా మళ్ళీ యీ సందర్భంలో చెప్తే పునరుక్తిదోషాన్ని అంటగట్టరనుకొంటాను: మనదృష్టిని మార్చవలసిన చరిత్ర, మనకొక దృష్టిని ప్రసాదించవలసిన చరిత్ర రచనలు చాలా రావలసివున్నాయి.

* * *

ప్రాచీన మధ్యయుగాల చరిత్ర సంగతటుంచి, ఆధునిక చరిత్రరంగంలో కొస్తే తెలుగువాళ్లం యెంత వెనుకబడివున్నామో యెంతని చెప్పుకోవాలి? ఆధునికాంధ్రచరిత్ర, ముఖ్యంగా బ్రిటిష్ యుగాంధ్రచరిత్ర గురించి యేకదీక్షగా యేకాకిగా ఆధునికమైన అవగాహనతో దాదాపు రెండుమూడు దశాబ్దాలపాటు తెలుగులో లెక్కలేనన్ని వ్యాసాలూ పుస్తకాలూ ప్రకటించిన శ్రీ దిగవల్లి వెంకట శివరావు వొక్కరు కనపడ్తున్నారు. ఇన్ని విశ్వవిద్యాలయాలు యేర్పడి, యిందరు

మహామహులనబడే చరిత్ర అధ్యాపకుల కింద యిందరు చరిత్ర విద్యార్థులు తర్ఫీదైన తర్వాత కూడా తెలుగుదేశపు ఆధునిక చరిత్ర ఆకరాలు, ఆధారాలూ యెక్కడ లభ్యమవుతున్నాయో, నిన్న మొన్నటిదాకా యెక్కడెక్కడ భద్రంగా వుండి నేడు శిధిలమైపోతున్నాయో కూడా మనవారికి స్పృహ లేకుండాపోయింది. ఇంత కాలం మనల్ని యీ ఆధారాలకు బహుదూరంగా వుంచారు మనవాళ్ళు.

ఇంచుమించు పదేళ్ళుగా మద్రాసు రికార్డ్స్ ఆఫీస్ (ఇప్పుడు తమిళనాడు ఆర్కైవ్స్)కు అడపాదడపా వెళ్తున్నాను. నా ఔత్సాహిక చారిత్రక తృష్ణను తీర్చుకుంటూ వస్తున్నాను. ఇటీవలవరకూ అక్కడ తారసిల్లే పరభాషల పరదేశాల చరిత్రవిద్యార్థుల సంఖ్యతో పోల్చుకుంటే తెలుగు చరిత్రాన్వేషకుల సంఖ్య స్వల్పాతి స్వల్పం. అక్కడి అటెండెన్స్ రిజిష్టర్‌లో తెలుగు పేరుకోసం వెతికేవాణ్ని. మొదట్లో వొక్కటీ కనపడేదికాదు.

మొట్టమొదటిసారి అక్కడికి వెళ్ళినప్పుడు—నీ ప్రవేశార్హతను చూపమన్నారు అధికారులు. నా చిత్తశుద్ధే నా అర్హత అన్నాను. నేను అప్పట్లో తలబద్దలు కొట్టుకొంటూ పరిశోధిస్తున్న వొక అనామక సమస్యను గూర్చి వారికి విన్నవించుకొన్నా. అదంతా జాన్తానై, నీవు యూనివర్సిటీలో జెన్యూవిన్ పరిశోధన చేస్తున్నవాడివి—అని యేదైనా వొక రికగ్నయిజ్డ్ యూనివర్సిటీ చరిత్రాచార్యుని వద్ద లేదా మరే శాఖాచార్యునివద్ద నుంచి వొక సర్టిఫికేట్ తెస్తేనే యీ ఆర్కైవ్స్ పవిత్రమందిరంలోకి ప్రవేశించే అర్హత లభిస్తుంది. లేకపోతే లేదు—అన్నారు. నేను యూనివర్సిటీ గోడలు దాటి, ఆ వాతావరణాన్ని వదిలి అప్పటికి అర్ధపుష్కరం అవుతున్నది. అటువంటి సర్టిఫికేట్ యెట్లా తెచ్చుకోవాలో బోధపళ్ళేదు. మద్రాసు నుంచి 400 మైళ్ళదూరంలో వున్న నే చదువుకొన్న విశ్వవిద్యాలయంలోని మిత్రులకు సదరు సర్టిఫికేట్ కోసం వ్రాస్తే, వాళ్లు యీ ఆర్కైవ్స్ వునికిని గురించి విన్నట్లే కనపళ్లేదు. ఇక్కడ యింత చరిత్ర ముడిసరుకు వున్నదన్న స్పృహ లేనివారి దగ్గర్నుండి ఆ పత్రం తెచ్చుకోవడమేమిటని అడ్డదారి తొక్కి మద్రాసు విశ్వవిద్యాలయంలో లైబ్రరీ సైన్సులో రీడర్‌గా వుంటున్న మిత్రుని దగ్గర నా తపన విన్నవించుకుంటే ఆయనొక సర్టిఫికేట్ యిచ్చాడు. అప్పుడు లభించింది ప్రవేశం. అంతే ఆ నాటినుంచే నా దృష్టిమారింది. నా జీవనపథం మారిపోయింది. ప్రవృత్తీ, ప్రవృత్తితోబాటు వృత్తీ, వ్యసనమూ కూడా మారిపోయాయి.

ఈ ఆర్కైవ్స్ ఆధారాలను వినియోగించుకొని తెలుగువారి వొకానొక చరిత్రను సంబంధించిన మొదటి తెలుగు పుస్తకం 1973 నాటిదాకా రాలేదంటే, అది బ్రౌన్ జాబుల పుస్తకమేనంటే మనం ఆశ్చర్యపడాలి. లేదు, అంతకుముందే మరొకటి వచ్చిందని యే చరిత్రకారుడైనా చూపితే సంతోషంగా సవరించుకొంటాను. మన ఆధునిక చరిత్రరచన యిట్లా అఘోరిస్తున్నది స్థూలంగా చెప్పాలంటే.

అటువంటి ఆర్కైవ్స్ మందిరాల్లో నిక్షిప్తమైవున్న ఆధారాల్లోనుంచి సేకరించిన విషయాల అల్లికతో యీ పుస్తకం తయారైంది. గతకాలపు వాస్తవాలకు సంబంధించిన వొట్టి విషయసేకరణే చరిత్రకాదు. కాకూడదు. "The belief in a hard core of historical facts existing objectively and independently of the interpretation of the historian is a preposterous fallacy, but one which it is very hard to eradicate." అన్వయదృష్టి, అంతరార్థ వివరణ అవసరం. అన్వయదృష్టితో అర్హమైన విషయాలను సేకరించాలి. సేకరించిన విషయాలను సరిగా అన్వయించాలి. "The facts of history do not exist for any historian till he creates them"—అని కార్ల్ బెకర్ అనే అమెరికన్ చరిత్రకారుడన్నాడంటే అర్థం అదే కదా.

* * *

నా కలలు నెమ్మది నెమ్మదిగానైనా కాస్తకాస్త నిజమవుతున్నాయి. ఈ జాబులను బ్రౌన్ ప్రధానంగా సేకరించింది భాషా పరిశీలనకోసం. అందుకోసమే వీటిని ఆయన బహుళంగా వినియోగించుకొన్నాడు. ఒక ఔత్సాహిక దృష్టితో అయిదేళ్ళ క్రితం అలవోకగా తొలిసారి వీటిని చూచినప్పుడు—మరో కోణం నుంచి వీటిని వినియోగించుకోడానికీ అన్వయించుకోడానికీ అవకాశం లేకపోలేదన్న ఆలోచన కల్గింది. నెల్లూరులేఖలు, విశాఖపట్నం లేఖలు, కృష్ణాలేఖలు—యిట్లా జిల్లాలవారీగా వీటిని వర్గీకరించుకొని ప్రాంతాలవారీగా స్థానికచరిత్రను ఎందుకు వెలికి తీయరాదు అనిపించింది. కొన్ని నెల్లూరుజిల్లా లేఖలను కాపీచేసి యేదో తెలిసీ తెలియని వివరణలను జోడించి వొక నెల్లూరు స్థానికపత్రికలో సీరియల్‌గా ప్రకటించాను, జిల్లా స్థానిక చరిత్ర శకలాలుగా భావిశోధకుడికి పనికొస్తాయనే గుర్తింపుతో. శ్రీ నార్ల, దిగవల్లి వెంకటశివరావు, కె. వి. రమణారెడ్డి వంటి భావుకుల దృష్టిని

ఆకర్షించి ప్రోత్సహిస్తూ వచ్చారు. అప్పట్లో నేను స్వప్నించిన ఆ చరిత్ర కల శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంవారు నాకు ప్రసాదించిన యీ మహదవకాశం మూలంగా యిట్లా ఫలిస్తుందని వూహించుకోలేకపోయాను. ఇటువంటి భాషేతర పరిశీలన కోసం బ్రౌన్ జాబులను బహుశా మొదటగా వెలుగులోకి తెచ్చిన వ్యక్తి స్వర్గీయ వేటూరి ప్రభాకరశాస్త్రి. 1944-45 మధ్యకాలంలో ఆంధ్ర దినపత్రికలో ఆయన కొన్ని జాబుల్ని ప్రకటించాడు.

ఈ జాబుల్లో సందర్భానుసారంగా between the lines అనేక చరిత్ర విషయాలు యిమిడివున్నాయనీ, వాటిని శ్రద్ధగా పరిశీలించాలి అనేవారు శ్రీ దిగవల్లి. నేను చాలాచాలా వాటిని వదిలేయవలసివచ్చింది. మరొకరు మరోవిధంగా మరో కోణం నుంచి వ్రాయడానికి వీలున్నది. వట్టి వీలేకాదు. ఆ అవసరమూ వుంది. గ్రంథ పరిమితి, పేజీలసంఖ్య—వీటి మూలంగా నా జిజ్ఞాసను కుదించుకోవలసి వచ్చింది. ఇప్పటికే అనుకొన్న పేజీలసంఖ్య బాగా దాటిపోయింది.

బ్రౌన్ సేకరించిన 20 సంపుటాల జాబుల్లోనుంచి మొత్తం 80 కడప జాబుల్ని కాపీచేశాము. ఒకటికి రెండుసార్లు యిద్దరకు ముగ్గురంచేరి జాగ్రత్తగానే యేరాము. ఇంకా పరిశీలనగా చూస్తే మరికొన్ని తేలవచ్చు. కాపీచేయించిన వాటిలో నుంచి యీ గ్రంథంలో వినియోగించుకొన్న జాబులసంఖ్య 41 మాత్రమే. అంటే సగంవరకూ యీ పుస్తకం యితివృత్తంలోకి రాలేదన్నమాట. అటు బ్రౌన్ గురించి, బ్రౌన్ కృషిగురించి యిటు కడపజిల్లా చరిత్రగురించి వుభయతారకంగా వుండే విధంగా వీటిని యీ రూపంలో సంకలనం చేయవలసివచ్చింది.

ఈ గ్రంథంలోకి రాకుండా మిగిలున్న జాబుల్లో నిజమైన స్థానిక చరిత్రాంశాలు తక్కువున్నాయని కాదు. నిజానికి వాటిల్లో ఆ నాటి కడప ఆర్థిక సాంఘిక పరిపాలనా చరిత్రల విషయాలు దండిగానే వున్నాయి. బ్రౌన్ పోస్ట్ మాస్టర్ జనరల్‌గా వుంటున్నప్పుడు కడపప్రాంతపు పోస్టల్ వుద్యోగులు వ్రాసుకొన్న జాబులు అరడజన్‌దాకా వున్నాయి. ఇక బ్రౌన్‌కు వ్రాసినవి గాకపోయినా ఆయన కాపీ చేయించిన పెక్కు అర్జీలు పత్రాలు వుండనే వున్నాయి. వీటిల్లో కుతూహలకరమైన అనేక చరిత్రాంశాలున్నాయి. భావిపరిశోధకులెవరైనా వీటిని ముమ్ముందు పరిశీలిస్తారనీ, మరింత సమగ్రంగా పరిశీలిస్తారనీ ఆశిస్తున్నాను.

మన చరిత్రరచన యిటీవల కాలంవరకూ పైనుంచి కిందికి సాగుతూవచ్చింది. కిందినుంచి పైకి కొనసాగాలనేది నా మతం. కిందనుంచి చరిత్రరచన సాగించాలనే

కొత్త దృక్పథాన్ని కల్గించినవారిలో ఫ్రైకెన్‌బర్గ్ మొదటివాడుగా కన్పిస్తాడు. గుంటూరుజిల్లాపై ఆయన వ్రాసిన తీసిస్ గ్రంథంలో అంటున్నాడు చూడండి:

"There seemed to be a tendency for historians and political scientists to concentrate upon a wide and often an All-India frame of reference and, on the other, a tendency for anthropologists and sociologists to focus attention upon the minutiae of individual village...Between these macroscopic and microscopic approaches there appeared to be an uncharted territory that might prove a rich field for research. It also appeared to me at the time that much Indian history has been written from above, from the viewpoint of the rulers...The idea of writing a history from below, with the hope that other studies in local history might follow, some day giving rise to a more comprehensive (social and economic) history of India by an inductive process..."

ఈ మార్గంలో మరొక జిల్లా చరిత్రగా యిది మరొక చిన్న ప్రయత్నంగా తెలుగు పాఠకులు పరిశీలిస్తారని ఆశిస్తున్నాను.

* * *

ఇందులో కొంత తొందరపాటువల్ల అనేక విషయాలు ప్రధాన చర్చలో నుంచి తప్పిపోయాయి. ఉదాహరణకు కడపకరువు అధ్యాయంలో జారిపోయిన విషయం. ఆ రోజుల్లో కరువులవల్ల తుఫాన్లవల్ల రైతులూ మిగతా సన్నజనం నానా బాధలు అనుభవించవలసివచ్చినా రివెన్యూమాత్రం కఠినంగా వసూలు చేసేవారు కలెక్టర్లు. అట్లావుండేది కంపెనీ పరిపాలన. ప్రభుత్వానికి బ్రౌన్ పంపిన నివేదికల్లో మొత్తంమీద సానుభూతి పూర్వకమైన వ్రాతలేవున్నా, యిటువంటి రివెన్యూ ధోరణికూడా అక్కడక్కడా వ్యక్తంగాకపోలేదు. జూలియా తామస్ అనే బ్రిటిష్ వనిత మాటల్లో చెప్పాలంటే రాజమండ్రిలో సాక్షాత్తు వొక 'క్రాక్ కలెక్టర్' వుండేవాడు ఆ రోజుల్లో. 1839లో కోరంగి తుఫాను బీభత్సాన్ని గూర్చి వ్రాస్తూ ఆమె తన లేఖల గ్రంథంలో అయన్ను యెట్లా చిత్రించిందో చూడండి:

"The Collectors are chiefly bent upon keeping up the revenue; whatever may happen; and the people suffer terribly when they have any additional drawback. A 'crack Collector' as the phrase goes, is one who makes a point of keeping up the usual revenue in defiance of impossibilities. There may be a

famine, a hurricane; half the cultivators may take refuge in another district in despair; there may seem no possible means of obtaining the money; but still the collector bullies, tyrannizes, starves the people—does what he pleases, in short,—and contrives to send in the usual sum to the Board of Revenue, and is said to be a 'crack Collector'

(*Letters from Madras*...by a Lady, 1846, P. 144).

ఇటువంటి విషయాలను అక్కడ చర్చించి వుండాల్సింది. సమయానికి సరిగా స్ఫురించక కొన్ని, స్థలం చాలక మరికొన్ని యిట్లా పెక్కింటిని వదిలివేయవలసి వచ్చింది.

ఆఖరుగా వొక్క విషయం చెప్పి ముగిస్తాను. భాషా విషయంలో పెద్ద పట్టింపులున్న వొక తలపండిన తెలుగు పండితుడు యీ పుస్తకం అచ్చుఫారాలు కొన్ని నా గదిలో వుంటే చదివి—ఇదేమిటయ్యా నీ రాత పాడుగానూ. ఒకచోట 'ఉయ్యాలవాడ' అనీ, యింకోచోట 'వుయ్యాలవాడ' అనీ అచ్చుల హల్లుల తేడాను పాటించకుండా రాశావు?—అన్నాడు. అందుకు నేనిచ్చిన సమాధానం:

మీరీ ప్రశ్న వేశారంటే నా ధ్యేయం నెరవేరినట్లే. ఈ 'కాంట్రడిక్షన్'ను రేకెత్తించాలనే, యీ అచ్చుల-హల్లుల 'విడ్డూరం' గూర్చి తెలుగుపాఠకుల చేత ఆలోచింపజేయాలనే పనిగట్టుకొని అట్లా వ్రాశాను. ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ, ఎ, ఏ, ఐ, ఒ, ఓ, ఔ—యీ పన్నెండు అచ్చులను మన అక్షరమాలనుంచి తొలగించినందువల్ల కొంప మునిగిపోయేదేముందో ఆలోచించారా? వాటి బదులుగా—యి, యీ, వు, వూ, రు, రూ, యె, యే, అయి, వొ, వో, అవు— అని వ్రాసుకో వచ్చుగదా. ఆ మేరకు మన అక్షరాల సంఖ్యలో 12 తగ్గిపోయి టైపులోనూ, ప్రింటులోనూ యెంత సౌలభ్యం యేర్పడ్తుంది? ఈ ఆలోచన నా సొంతమేం కాదు. బ్రౌన్ జాబుల్లో దాదాపుగా యిదే లేఖనపద్ధతి గదా మనకు కనపడ్తున్నది. బ్రౌన్ యీ విషయాల గూర్చి చాలాచోట్ల వ్రాసున్నాడు. నేటి రచయితల్లో చాలామంది యిట్లాగే వ్రాస్తున్నారు. ప్రఖ్యాత అభ్యుదయ సాహిత్య విమర్శకుడు రా.రా. వ్రాతల నిండా యీ హల్లులే. పైన చూపిన అచ్చులు దాదాపు వాడడాయన. ఒకే

బంగోరె

వాక నవలతో తెలుగుపాఠకుల్ని ఆకట్టుకున్న వడ్డెర చండీదాస్ 'అవసరం కన్పించక యీ అక్షరాలు వాడే అలవాటు' తనకు లేదని ప్రత్యేకంగా వివరణ వ్రాసుకున్నాడు. ఓం ప్రథమంగా విలియమ్ బ్రౌన్ (సి. పి. బ్రౌన్ కాదు) తన డిక్షనరీ (1818)లో యేకంగా అ, ఆ లతో వచ్చే ఆ రూపాల్ని యిచ్చింతర్వాత ఇ, ఈ... వగైరా అచ్చులన్నీ యెగరగొట్టేసి నేరుగా క, ఖ ల దగ్గరకొచ్చాడు. ఆలోచించండి స్వామీ. ఆ అక్షరాలు లేనంతమాత్రాన తెలుగుభాషకు వొరిగే ప్రమాదమేమిటి, బాలవ్యాకరణాది పాఠాలు చెప్పుకోడానికి యేర్పడే యిబ్బంది తప్ప? పైగా బోలెడంత సౌకర్యం. ఈ గ్రంథంలో దాదాపుగా వాక్యాదిన అచ్చులు వాడి మధ్యలో మాత్రం హల్లులు వుపయోగించడం ద్వారా ఆ contradictionను తెలుగు పాఠకుల దృష్టికి తీసుకొచ్చి వారిచేత కాస్త ఆలోచింపచేయాలనే అట్లా వ్రాశాను. మీరు సరిగ్గా యీ ప్రశ్న లేవనెత్తారంటే నా లిపి సంస్కరణ చిరుధ్యేయం కొంత వరకు యీడేరినట్లేగదా. కాస్త ఆలోచించండి. శలవ్.

మద్రాసు,

29-11-77.

సి.పి బ్రౌన్ దొరగారికి అయోధ్యాపురం కృష్ణారెడ్డి లేఖ

(సి.పి బ్రౌన్ 1820 ఆగష్టు నెలలో కలెక్టర్‌కు సహాయకుడుగా కడపలో ఉద్యోగజీవితం ప్రారంభించాడు. 1822లో కడప నుంచి బందరుకు బదిలీ అయ్యాడు. 1826లో రాజమండ్రి నుంచి కోర్టు రిజిస్ట్రార్‌గా తిరిగి కడపకు వచ్చాడు. అప్పటికి తెలుగులో మంచి ప్రవేశం సంపాదించిన బ్రౌన్-కడపలో బంగళా కొని అందులో సాహిత్యపరిశోధన మొదలు పెట్టాడు. ఇందుకోసం కొందరు పండితుల్ని కూడా ఏర్పాటు చేసుకొన్నాడు. తనకు సహాయకుడుగాను, బంగళా నిర్వహణకు మేనేజర్‌గాను అయోధ్యాపురం కృష్ణారెడ్డి కుదురుకొన్నాడు.

ఉద్యోగ కారణంగా సి.పి బ్రౌన్ ఎక్కడికి బదిలీ అయి వెళ్ళినా కడపలో బంగళా నిర్వహణ అయోధ్యాపురం కృష్ణారెడ్డి చూచుకుంటూ ఉండేవాడు. 1834 డిసెంబరు 2వ తేదిన బ్రౌన్ మూడేండ్లు సెలవు మీద ఇంగ్లాండు వెళ్ళాడు తిరిగి 1838 జనవరి 7వ తేది మద్రాసుకు వచ్చాడు. మరుసటి దినమే అయోధ్యాపురం కృష్ణారెడ్డికి ఉత్తరం రాశాడు. ఆ ఉత్తరానికి ప్రత్యుత్తరమే ఇది.

బ్రౌన్ సేకరించిన పదారు వందల పైచిలుకు లేఖలు-బ్రౌన్ లేఖలు పేరిట సంపుటాలలాగా కూర్చబడ్డాయి. వాటి జిరాక్స్ ప్రతులు కూడా కడపలోని సి.పి బ్రౌన్ గ్రంథాలయంలో ఉన్నవి.)

మహారాజరాజశ్రీ మేస్తరు సి.పి బ్రౌన్ యిస్కాయరు దొర గారి సముఖానకు..

తమ ఆజ్ఞాధారకుడయిన కదరి మునసపు అయోధ్యాపురం కృష్ణారెడ్డి అనేక సలాములు చేసి వ్రాసుకొన్న ఆజ్ఞా పత్రికె యీదినం పగలు 7 గంటల వేళ నాకు చేరినందున తాము సీమకు పోయినట్టు వర్తమానం తెలిసిన దారభ్యం యీదినం వరకు తమ యొక్క క్షేమ సమాచారం యేవిన్ని తెలియకుండా వుండి నందునను॥ అహర్నిశం ఆనకు కలిగి వుండే అత్యంతమైన వ్యసనం యీదినంతోటి పరిహారమై విశేషమైన సంతోషాన్ని పొందియున్నాను. మరిన్ని తాము శీమకు విజయం చేసేటప్పుడు నాకు యీజిల్లాలో చేరిన మారకాపురం మునసపు పనికి, మహారా॥ కాప్మేజరు దొరగారికి శిపార్సు చేసిన ప్రకారం సదరు మునసపు పని నాకు అయి 1834 సం॥ డిశంబరు నెల మొదలుకొని 1837 సం॥ మార్చి నెల వర్కు మారకాపురంలో వుండి వుంటిని, సదరు మార్చి నెలలోయీజిల్లాలో చేరిన కదరిగ్రామం కడపకున్ను నాస్వంత గ్రామానికిన్ని సమీపమైనందున యీ కదరి మొకాం పనికి వర్గు అయి వచ్చి వున్నాను. యిప్పట్లో కదరి మొకాం మునసపు పనిలో కదరి గ్రామంలో వుండి వున్నాను.

తమరు వ్రాయించిన ఆజ్ఞ ప్రకారం తాము శీమకు విజయం చేసిన దినం మొదలు యీదినం వరకు తమ యొక్క బంగళా అద్దెసమ్మంధం లెఖ్ఖ యీవత్తున్ను వివరగతిగా నాల్గుగైదు దినములలో సముఖములోకి పంపిస్తున్నాను. తమ వల్ల వృద్ధిని పొంది తమరే జీవనంగా తమ యొక్క క్షేమ సమాచారానికి ప్రతిదినం నిరీక్షిస్తూ వుండే నాకు తమ యొక్క క్షేమ సమాచారములు అప్పటిప్పటికి ఆజ్ఞాపత్రికల వల్ల తెలిపి సంతోష పరచవలెనని కోరుతున్నాను. తమ యొక్క దర్శనం చేసుకోవలెనని నిండా అభిప్రాయం కలిగి వున్నది. అయితే యిక్కడి నుండి యిప్పట్లో శెలవు తీసుకొని తాము ప్రకృతం వుండే స్తళానకు వచ్చే వరకు తాము ఏదేశానకు సాంబ్రాజ్య పదవిని పొంది విజయం చేస్తారనే సంశయం వల్ల విజ్ఞాపన చేసి వున్నాను.

యేలిన వారు యీపనికి దయచేసిన పక్షమందు నా అదృష్టం విశేషమైనదిగా యెంచు తున్నాను. యింతే అన్కే సలాములు. ఆజ్ఞాను సారం బోయగురువప్పను సముఖములోకి పంపిస్తున్నాను. చిత్తగించకర్తలు

1838 సం॥ జనవరి నెల 20 వతేది.

అ॥ కృష్ణారెడ్డి

sri
enugula
veeras
wamy



వివిధ
ఆంధ్రజ్యోతి సాహిత్యవేదిక
సోమవారం 17 మే 2010

కాశీ యాత్రకు 180 ఏళ్లు

పాదముద్రల వెంట పయనిద్దాం..

తొలి తెలుగు యాత్రా గ్రంథకర్త, తెలుగుయాత్రా సాహిత్యానికి వన్నెతెచ్చిన వైతాళికుడు, కాశీ యాత్రికుడు 'ఏనుగుల వీరాస్వామి'ని స్మరించుకోవాల్సిన అరుదైన సందర్భమిది. క్రీ.శ. 1830 మే 18వ తేదీ రాత్రి 9 గంటలకి మేళతాళాల మధ్య బయలుదేరిన కాశీ మహాయాత్రకు 180 ఏళ్ళ సమయమిది. ఎనిమిది రాష్ట్రాల మీదుగా దాదాపు 4000 కిలో మీటర్లు పల్లకీ మీద ప్రయాణానికి పూనుకున్న నాటి సాహస యాత్రికుడికి ఇదే నా నీరాజనం.

కందుకూరి వీరేశలింగానికంటే ముందే ఆంధ్రదేశంలో సంస్కరణ భావాలను వెదజల్లిన వారిలో వీరాస్వామయ్య ప్రథముడు. వీరి 'కాశీ యాత్ర చరిత్ర' (ప్రథమ ప్రచురణ 1838) కేవలం ఒక యాత్రారచనే కాదు. ఇందులో అధ్యయనాత్మక కోణం నుంచి లోతుగా చూస్తే ఎన్నో చారిత్రాత్మక, రాజకీయ, సామాజిక సమస్యలు స్పష్టంగా కన్పిస్తాయి. వాటి మీద తన అభిప్రాయాలను, భావాలను కూడా వీరాస్వామయ్య ఆవిష్కరించిన విధానం విశదమవుతుంది. నాటి ప్రజల స్థితిగతుల గురించి, తేటతెలుగులో జాబులుగా, దినచర్యగా రచింపబడిన ఈ గ్రంథము తెలుగు వాఙ్మయ చరిత్రలోనే అపూర్వమైనది. ఆంగ్ల పాలన గురించి చేసిన వ్యాఖ్యలు చరిత్రకు దర్పణం పడతాయి.

'ఏనుగుల వీరాస్వామి కుల వ్యవస్థ దైవసృష్టి కాదనీ, మానవ సృష్టిగా చెప్తూ కుల విభజన పుట్టుకను బట్టిగాక వృత్తుల వారీగా వుండాలన్నాడు. ఏ పరిస్థితుల్లోను కుల భేదాలు సమర్థించదగినవి కాదని దృఢంగా పేర్కొన్నాడు. కింది కులాలనబడే వాళ్లను హీనంగా చూడబట్టే వారు క్రైస్తవ మతంలోకి మారుతున్నారని వివరించాడు. సతీసహగమనాన్ని అత్యంత క్రూరమైన సాంఘిక దురాచారంగా వర్ణించాడు. బహు దేవతారాధనను నిరసించి భగవంతుడొక్కడే నన్న సార్వజనీన సూత్రాన్ని ప్రకటించాడని' వకుళాభరణం రామకృష్ణ అన్నారు. భారతీయ యాత్రా సాహితీ నిర్మాత, 22 యాత్రా గ్రంథాలను రాసిన రాహుల్ సాంకృత్యాయన్ (1893-1963) కంటే వీరాస్వామి వందేళ్ల ముందే యాత్రల్లో గెలుపు బావుటా ఎగరేసిన ధీశాలి.

ఏనుగుల వీరాస్వామయ్య క్రీ.శ.1780-1836 మధ్య చెన్న పట్నం (చెన్నై)లో వుండి ప్రజాసేవ చేశారు. తండ్రి పేరు సామయ మంత్రి. చెన్నపట్నం కోర్టులో ఇంటర్ ప్రిటర్‌గా పనిచేసిన వెన్నెలకంటి సుబ్బారావు, కొచ్చెర్లకోట వెంకటరాయుడు వీరి బంధువులు. వీరాస్వామయ్య 1780లో జన్మించినట్లు తెలుస్తోంది. వీరి తొమ్మిదవ ఏటనే తండ్రి చనిపోయారు. వీరు కష్టపడి వీధి బడిలో తెలుగు, తమిళం, సంస్కృతం, ఇంగ్లీష్ స్వయంకృషితో నేర్చుకున్నారు. తూర్పు ఇండియా వర్తక కంపెనీలో వాలంటీరుగా వీరు పన్నెండేళ్ళ వయసులోనే చేరారు. చిన్నచిన్న ఉద్యోగాలు చేస్తూనే కోర్టులో తర్జుమా చేసే ఇంటర్ ప్రిటర్ ఉద్యోగంలో 1819లో చేరారు. వీరు అనేక పండిత సభలలో పాల్గొన్నారు. 1822-23 మధ్య క్షయ మాస నిర్ణయం చేయడానికి జరిగిన సభలో వాదించి గెలిచారు. గయలో జరిగిన పండిత సభలో మూల స్మృతులేవో, ఉపస్మృతులేవో, ఆది పురాణాలేవో నిర్ణయించారు. స్మృతిచంద్రికను తర్జుమా చేశారు. 1830-31 మధ్య వీరు వివిధ ప్రదేశాలను తిరుగుతూ దినచర్య (డైరీ)గా, తన మిత్రుడైన కోమలేశ్వరం శ్రీనివాస పిళ్ళైకి జాబులుగా ఆనాటి ప్రజల సామాజిక స్థితిగతులన్నీ రాశారు. అందులోనే చెన్న పట్నం చరిత్ర ఉంది. దీనినంతా కలిపివారు 'కాశీ యాత్రచరిత్ర' పేరుతో 1838లో ప్రకటించారు.

మిత్రుడైన శ్రీనివాస పిళ్ళై అంటే వీరాస్వామయ్యకు ఎనలేని అభిమానం. వీరిద్దరూ కలిసి 1833లో నందననామ సంవత్సరం కరువులో బీదలకు అన్న వస్త్రాలు సహాయమందించారు. ఆడపిల్లలకు విద్య నేర్పించాలనే ఉద్దేశంతో ఒక ప్రత్యేక పాఠశాల కూడా నడిపారు. వీరాస్వామయ్య, రాఘవాచార్యులు, శ్రీనివాసపిళ్ళై కలిసి జార్జి నార్టన్ నాయకత్వంలో చెన్న పట్నంలో హిందూ లిటరరీ సొసైటీని 1830 దశకంలో స్థాపించారు. ఆంగ్ల విద్యా వ్యాప్తితో పాటూ, స్త్రీ విద్యా వ్యాప్తికి, వితంతు వివాహాలకు, వెనుకబడిన కులాలవారి అభ్యున్నతికీ విస్తృతంగా కృషిచేశారు. వీరందరూ కలిసి ఉన్న చిత్రపటం చెన్నైలోని పచ్చయప్ప కళాశాల వారి వద్దనుంచి స్వీకరించి దిగవల్లి వేంకట శివరావు (సంపాదకుడు) కాశీయాత్ర చరిత్రలో చేర్చారు. అలా 1773లో నాటి చెన్నై పట్నం నాటి చిత్రాన్ని కూడా సేకరించి పొందుపర్చారు.



న్యాయస్థానంలో పనిచేస్తూనే అందరి అధికారుల మన్ననలు అందుకుంటూ 1835లో పదవీ విరమణ పొందిన ఏనుగుల వీరాస్వామయ్య 1836 అక్టోబర్ 3వ తేదీన తనువు చాలించారు. పల్లకీ అయినా, పడవైనా, కాలి నడకైనా యాత్రికుడు విరామం ఎరుగడు. ఆగిపోడు. నదిలా ముందుకు సాగిపోతూనే వుంటాడనే దానికి వీరి జీవితమే తార్కాణం.

'జగదీశ్వరుండు నాచేత కొంత దేశాటనము జేయింపదలచి నన్ను నేలుచున్న సూప్రీం కోరటు (సుప్రీం కోర్టు) దొరల గుండా సెలవిప్పించినాడు గనుక నేను కాశీ యాత్ర బోవలెనని 1830 మే నెల 18వ తేదీ కుజవారము రాత్రి (9) ఘంటలకు చెన్న పట్టణము విడిచి మాధవరము జేరినాను'- అని కాశీయాత్ర చరిత్ర మొదటి ప్రకరణము ప్రారంభమవుతుంది. అదొక అనంత ప్రవాహ వేగంతో వివిధ ప్రాంతాల ఆచార వ్యవహారాలు, స్వభావ వ్యవహారాలు, సంప్రదాయాలు, వేడుకలు, పండుగలు, వ్రతాలు, నోములు, పూజలు, జాతరలు, ఉత్సవాలు మొదలైన ఎన్నింటినో మన కళ్ళ ముందు సాక్షాత్కరింపజేస్తుంది. అవన్నీ దశ్యాలు దృశ్యాలుగా మన మనో కోణంలో నిలిచిపోతాయి.

చెన్న పట్నం నుంచి యాత్రా పల్లకీ బయలుదేరి దిగువ తిరుపతి, కడప, శ్రీశైలం, హైదరాబాదు, నాగపూర్, జబ్బల్ పూర్, రీవా, మీర్జాపూర్, ప్రయాగ, కాశీ, పాట్నా, గయ, కలకత్తా, కటకం, జగన్నాథం, గంజాం, విజయనగరం, పిఠాపురం, రాజానగరం, రాజమహేంద్రవరం, మచిలీపట్నం, బాపట్ల, వేటపాలెం, చిన్న గంజాం, నెల్లూరు మీదుగా తిరిగి చెన్న పట్నం చేరడంతో యాత్ర ముగుస్తుంది. మార్గ మధ్యంలో చాలా ప్రదేశాలను, ప్రాధాన్యం గల అంశాలను వారు విశ్లేషణతో క్లుప్తంగా వివరించారు.

శ్రీశైలయాత్రలో చెంచుల గురించి, కావలి బంట్రోతులు, మొహరం, దొంగల భయం, కృష్ణా గోదావరుల మధ్య ఆచార వ్యవహారాలు, నర్మదానదిలో రాళ్ళన్నీ లింగాలు, ఇంగ్లీషు దొరతనము, తమల పాకులు, త్రివేణీ సంగమము, పంచ గౌడ స్త్రీలు, హిందుస్థానీ మాటలు, గంగానది మీద ప్రయాణం, మణికర్ణిక, దేవాలయాల మీద బొమ్మలు, కాశీ చలి, విష్ణు పాదము, పంచ గయలు, నావ దొంగలు, ఛపన్న భాషలు, బోయీలు, సుఖరోగములు, చిలక సముద్రం, భోగ స్త్రీలు, వుప్పాడ బోయీలు, అరవ మాటలు, అత్తరు తాంబూలాలు వంటి ఎన్నో ఆసక్తికర అంశాలు తెలుసుకోవచ్చు.

బ్రౌన్‌తో పరిచయం-లేఖ: 1831 సెప్టెంబర్ 3వ తేదీన కాశీనుంచి తిరుగొచ్చిన వీరాస్వామయ్య అందరికీ గంగాజలాన్నీ, పూరీ జగన్నాథ పటాన్ని గుర్తుగా ఇచ్చి కుదుట పడిన తర్వాత తన మిత్రుడైన శ్రీనివాస పిళ్ళైకి యాత్రకు సంబంధించి రాసిన ఉత్తరాలన్నీ సరిచేసి 480 అరఠావుల్లోకి తిరగరాశారు. అందువల్లనే మూల ప్రతిలో 'ఇది ఏనుగుల వీరాస్వామయ్య అల్లించిన కాశీ యాత్రా చరిత్ర' అని వుంటుంది. 1831 డిసెంబర్ 15వ తేదీన మచిలీపట్నంలో వున్న సి.పి. బ్రౌన్‌కు ఉత్తరం రాసి పంపిస్తారు. 'ఈ పుస్తకము చాలామంది కావలెనంటున్నారు. మచిలీపట్నంలో మీరు అచ్చువేయించి మూడు వందల ప్రతులు ప్రకటించడానికి అవకాశం వుందా? దీనివల్ల నేను లాభము పొందదలచడం లేదు, దీని ప్రతులను అమ్మడం వల్ల వచ్చే లాభాన్ని ఇచ్చి వేయడానికి అభ్యంతరం లేదు, నష్టం వస్తే నేనే భరిస్తానని' లేఖ సారాంశం. 'పుస్తకాన్ని ప్రకటించడానికి సిద్ధంగా లేమని' సి.పి.బ్రౌన్ నోట్ రాశాడు. ఫలితంగా 'కాశీయాత్ర చరిత్ర' ముద్రణకు నోచుకోలేకపోయింది.

వీరాస్వామయ్య దస్తూరీతో ఇంగ్లీష్‌లోవున్న అసలు ఉత్తరం చెన్నపట్నం ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరీలో వుండడంతో పాటూ దానికి బ్రౌన్ రాసిన నోట్ కూడా దానికే జత చేయబడి వుందని సంపాదకులు శివరావు 'కాశీయాత్ర చరిత్ర'లోనే తెలియపర్చారు. ఇంత చక్కటి యాత్రా రచనను బ్రౌన్ ఎందుకు ప్రచురణకు స్వీకరించకుండా తిరస్కరించాడనే అభిప్రాయం ఇప్పటికీ సందిగ్ధంగానే వుంది.

కాశీయాత్ర చరిత్రను ప్రచురణగా చూడకుండానే కన్నుమూసిన తన మిత్రుడి కోసం 1838 ఏప్రిల్ నెలలో కోమలేశ్వరపురం శ్రీనివాస పిళ్ళై తన డబ్బుతో దీనిని ముద్రించాడు. తర్వాత 31 సంవత్సరాలకు 1869లో మద్రాసు గవర్నమెంట్ రెండవ ముద్రణ తీసుకొచ్చింది. 1941లో దిగవల్లి వెంకట శివరావు సంపాదకత్వంలో మూడవసారి ముద్రించబడింది. అప్పటి నుంచి asian education society (a.e.s) వారు ముద్రిస్తున్నారు.

బాటసారి డైరీ నిండా పాదముద్రలే విజ్ఞాన సర్వస్వాలుగా మిగులుతాయి. యాత్ర అంటే సత్యశోధనతో తనలోకి తాను చేసే అంతర్ముఖీన యాత్ర. అధ్యయనం, చరిత్రకు అక్షరరూపం ఇవ్వడం. ఈ లక్షణాలన్నీ మనకు 'కాశీయాత్రచరిత్ర'లో కన్పిస్తాయి. 180 ఏళ్ళుగా ఈ ప్రయాణం సాగుతుండడమే దీనికి నిలువెత్తు నిదర్శనం. మరోసారి యాత్రా పల్లకీ వెంట ప్రయాణం చేద్దాం.. రండి.

-వేంపల్లి గంగాధర్

'తెలుగు యాత్రా సాహితీ వికాసానికి గొప్ప సంకల్ప బలంతో కృషిచేసిన ఏనుగుల వీరాస్వామికి ఒక స్మారక చిహ్నం నిర్మించాల్సిన అవసరం వుంది. కాశీయాత్ర చరిత్రని సమగ్రంగా పరిశీలించి, ఎడిట్ చేసి, సరైన మార్గ పటాలతో, బొమ్మలతో ముద్రించాల్సిన అవసరం ఉంది. ఆ పని ఒక యాత్రా రచయిత చేస్తేనే న్యాయం చేకూరుతుంది అనడంలో సందేహం లేదు. ఒకటిన్నర శతాబ్దాలుగా తెలుగువారి చేత చదవబడుతున్న కాశీయాత్రాచరిత్రను పూర్తి వ్యవహారిక భాషలోకి మారిస్తే చాలా బాగుంటుంది. ఆయన సాగిపోయిన సరళమైన బాటల మాదిరిగా సరళమైన భాషలోకి వస్తే పాఠకులు ఆనందిస్తారు' -అని ఈ నాటి ప్రముఖ యాత్రా రచయిత ప్రొ.ఎం.ఆదినారాయణ (ఆంధ్ర విశ్వవిద్యాలయం) అభిప్రాయపడ్డారు.

CERTIFIED COPY OF AN ENTRY OF DEATH

GIVEN AT THE GENERAL REGISTER OFFICE, LONDON

Application Number 7448 H

REGISTRATION DISTRICT Kensington

1884. DEATH in the Sub-district of Saint Mary Paddington in the County of Middlesex

Columns:—	1	2	3	4	5	6	7	8	9
No.	When and Where died	Name and surname	Sex	Age	Occupation	Cause of death	Signature, description and residence of informant	When registered	Signature of registrar
59	Twelfth December 1884 22 Kildare Gardens	Charles Philip Browne	Male	86 years	Gentleman	Senile Decay Certified by A Edmonston L S A	U Clagg present at the death 21 Pickering Place	Fifteenth December 1884	Wm Kirk Registrar

CERTIFIED to be a true copy of an entry in the certified copy of a Register of Deaths in the District above mentioned.
Given at the GENERAL REGISTER OFFICE, LONDON, under the Seal of the said Office, the 24th day of February 1976

Death Certificate of C. P. Brown

బ్రౌన్ వీలునామా

WILL OF C.P. BROWN

The Will of Charles Philip Brown (of No. 22, Kildare Gardens in the country of Middlesex) Esquire. Being now in the eighty sixth year of my age but of sound mind and body and free from all debts, I bequeath to the Secretary of State for India all my manuscript and printed books regarding Telugu, Sanscrit or any other Oriental Language and all my papers printed or manuscript now in the India Office or in my study regarding the same to be deposited in the Library of the India Office in west Mini..er being bequeathed by me for the use of those who have access thereto. And I bequeath to the Librarian for the time being of the same Library the sum of ten pounds for any trouble he may be put to in taking charge of the same manuscripts.

I bequeath to my servant Sarah Nott who has been twenty four years in my service two hundred and fifty pounds together with all my household, furniture and effects plate linen and China except paintings and other articles of mere ornament books manuscripts; and any otehr articles otherwise disposed twenty five pounds; to Ann Henrietta Shearman two hundred pounds and to her sister Agnes Lainy the sum of one hundred pounds and also to Miss Matilda Costley who have been eight years my daily guest the sum of fifty guineas. All the rest residue and remainder of my estate whatsoever and wheresoever, I give and bequeath the same to the said Agnes Lainy and Ann Henrietta Shearman in equal shares as tenants in common.

I forgive and release all debts due to me and I declare that any benefits conferred by this my will on females shall be for their respective sole and separate use independent of their respective present or future husbands and free from their respective debts control and engagements and their receipts alone shall be sufficient discharges. And I direct that all legacies given by this my will hsall be free of legacy duty. And I appoint Mrs. Lucy Stagg, widow of George Stagg Esquire of 23, Graven Hill Gardens, Hyde Park and my nephew the revered George James Cowley Brown of Grosvenor Street, Edinburg, EXECUTRIX and EXECUTOR and Trustees of this my will. And I bequeath to each of them for the trouble they may have as such executrix and executor the sum of seventy pounds.

And I also bequeath to the said George James Cowley Brown one hundred volumes from my library of books other than those already disposed of by this my will to be selected at his own discretion. I revoke all former Wills in writing whereof I have hereunto set my hand this third day of November one thousand eight hundred and eighty four.

– C.P. BROWN

Sighned by the above named testator in the presence of us who in his presence at his request and in the presence of each otehr have hereunto subscribed our names as witnesses:

- William Lewis, Solicitor, 7, Wilmington Square, W.C.;
- C.M. Jones, 86, Westbourne Grove W.

On the 4th day of February 1885, Probate of this Will was granted to Lucy Stagg, Widow, one of the Executors.

* Books predominatly in or on Telugu, whether Printed or Ms., were always a staple food for C.P. Brown, who, all through his long life, preferred to remain a dedicated Telugu Scholar. It is but natural that even in his testamentary arangements they had occupied a priority item. This text of the will is based on a typed copy secured in London by Dr. G. Krishnamurti and sent to Dr. V.R. Narla, who was good enough to pass it on to Bangorey for the benefit of the C.P. Brown Project.

(From: Literary Autobiography of C.P. Brown)
Chif Editor: G.N. Reddy
Editor : Bangorey

-S.V. University, Tirupati - 1978
-pp. 83-84


SACRED
TO
THE MEMORY OF
CHARLES PHILIP BROWN
MADRAS CIVIL SERVICE
LONDON
TELUGU ASSOCIATION OF
LONDON (TAL) EST. 2005
SERVICES FOR TELUGU
LANGUAGE AND LITERATURE
THIS GRAVE WAS RESTORED

లండన్ లో బ్రౌన్ సమాధి

బ్రౌన్‌దొర మిగిల్చి వెళ్లిన జ్ఞాపకాలు కొన్ని

డాక్టర్ పసుమర్తి ఎస్ఎన్ మూర్తి

తనకాలంనాటి పత్రికలలో వెలువడిన వ్యాసాలు, సంపాదకీయాలు, వార్తలు, లేఖలు మొదలైన వాటిని సేకరించి మంచి కాగితాలపై రాయించి ముందు తరాల వారికి అందజేసిన మహనీయుడు బ్రౌన్. ధనసంపాదనే సంకల్పంతో ఏర్పడిన ఈస్టిండియా కంపెనీ ఉద్యోగిగా బ్రౌన్ మనదేశంలో అడుగు పెట్టాడు. కొంగలలో హంసలాగా వ్యవహరించాడు.

ఖండాంతరాలలో తెలుగు భాషాసాహిత్యాలకు గౌరవ స్థానాన్ని తెచ్చిన ఘనుడు బ్రౌన్. గ్రీక్, లాటిన్, హీబ్రూ, ఫ్రెంచి, ఇటాలియన్, పర్షియన్, సంస్కృతం, ఆంధ్రం, ఆంగ్లం వంటి 24 భాషలలో పాండిత్యం ఉందాయనకు. లండన్ తిరిగి వెళ్లిన తర్వాత ఇంకో ముప్పయి సంవత్సరాలు తెలుగు భాషా సాహిత్యాలకి సేవచేసి 1884 డిసెంబరు 12వ తేదిన కీర్తిశేషులయ్యారు.

బ్రౌన్ ఆంగ్లేయుడైనా పుట్టింది ఇండియాలోనే. అవివాహితుడిగా ఉండి రేయింబవళ్ళు తెలుగు భాషా సాహిత్యాలే తన ఊపిరిగా జీవించారాయన. అక్షరాల వత్తి ఆరిపోతే విశ్వమంతా గాఢాంధకారం అలముకొంటుంది. ఆదే అసలైన ప్రళయం అన్నారు. అలాంటి ప్రళయం నుంచి తెలుగు సాహిత్యాన్ని కాపాడిన బ్రౌన్‌కు ప్రతి తెలుగువాడూ తప్పక ఋణపడి వుంటాడు.

మొత్తం 34 ఏళ్ళు (1817 - 1834 ; 1838 - 1855) ఇండియాలో వుండి స్వదేశానికి వెళ్లిపోవాలని నిర్ణయించుకొని ఉద్యోగం మానేసి బ్రౌన్ పింఛను తీసుకున్నాడు. ఆయన లండన్ వెళ్ళినతర్వాత అక్కడ తెలుగు సాహిత్యానికి విశిష్ట స్థానం లభించింది. ఆనాడు ఇంగ్లండులో బ్రౌనును తెలుగులో మించినవారు లేరు. అందువల్ల 1865లో లండన్ విశ్వవిద్యాలయంలో తెలుగుభాషాచార్యునిగా నియక్తుడైనాడు. అక్కడ తెలుగు కోర్సును ఏర్పాటుచేశాడు. లండన్‌లో బ్రౌన్ గురించి ...




చివరగా బ్రౌన్ లండన్ నివాసం 22 కిల్‌డేర్ గార్డెన్స్‌ను వెతికిపట్టుకుని ఆ ఇంటిని కొన్ని ఫోటోలు తీశాను. ఇక వారి అంతిమ యాత్రాస్థలం సమాధి అన్వేషణ. లండనులో వారి ఇంటికి దగ్గరలో వున్న సిమెట్రీలలో ఎక్కడా రికార్డులలో కనిపించలేదు. అక్కడే పనిచేసే ఒక ఉద్యోగి 'ఆరోజుల్లో గొప్పవారిని అంతా కెన్‌సాల్‌గ్రీన్ సిమెట్రీలోనే అంతిమ సంస్కారాలు జరిగేవి, అక్కడికి వెళ్లి చూడు' అని సలహా ఇచ్చాడు.

మొదటిసారి అంటే 1965లో ఇంగ్లండుకు ప్రయాణం ఏర్పాట్లు చేసుకుంటున్నప్పుడు శివలెంక శంభుప్రసాద్ 'నాకో చిన్నపనిచేస్తావోయ్' అన్నారు. 'తప్పక చేస్తాను' అన్నాను, ఆ పని ఏమిటో తెలియకుండానే. 'భారతికి సి.పి.బ్రౌన్ ఫోటో కావాలి. మనదేశంలో ఎక్కడా ఇప్పటివరకూ దొరకలేదు. ఫోటో సంపాదిస్తే నీకు వెయ్యిన్నూటపదహార్లు కానుకగా ఇస్తా, భారతి తరపున' అన్నారు. నా తెల్లమొహం చూసి 'బ్రౌన్ ఎవరో తెలుసా ఇంతకూ?' అని అడిగారు నవ్వుతూ. 'ఎక్కడో విన్నట్టుంది కానీ మీరూ కొన్ని వివరాలు చెప్పండి' అన్నాను, నా అజ్ఞానం బయటపడేసుకోకుండా. అప్పుడే బ్రౌన్‌దొర గురించి ఆయన క్లుప్తంగా కొన్ని విషయాలు చెప్పారు. అప్పటికే భారతిలో ప్రచురితమైన కొన్ని వ్యాసాల సంపుటాలు, వారి స్వదస్తూరితో వుండిన బ్రౌన్

ప్రసంగవ్యాసంతో సహా నా చేతిలో పెట్టి, దగ్గర వుంచుకోమన్నారు. 'గూటాల కృష్ణమూర్తిగారిని కలుసుకో. వారికి ఈ విషయం, నీ గురించీ రాశాను. వీలుంటే బ్రౌన్‌దొర లండను జీవితవిశేషాల కోసం ప్రయత్నించు అని అక్కడ ఎవరికీ తెలియదు' అన్నారు. అప్పటి నుంచీ ప్రారంభమైంది నా సి.పి.బ్రౌన్ అన్వేషణ.

ఇంగ్లాండు చేరిన కొద్ది రోజులకే గూటాల కృష్ణమూర్తిని కలుసుకున్నాను. ఆయన పరిచయం ఒక అదృష్టమనే చెప్పాలి. ఇప్పటికి మూడు దశాబ్దాలుపైబడింది. ఇప్పటికీ ఆ స్నేహం, ప్రోత్సాహం, ఆయన తెలుగుభాషకు చేస్తున్న సేవ, అలాగే ఇంగ్లీషు భాషకు చేస్తున్న సేవ (1890 సొసైటీ ద్వారా) ఎన్నటికీ మరపురానివి. బ్రౌన్ ఛాయాచిత్రం కోసం అప్పటికే ఆయన చాలా ప్రయత్నం చేశారు. 'నేను అన్వేషించని కొన్ని మార్గాలు మిగిలాయి. మీరు ప్రయత్నించి చూడండి' అన్నారు. నా చదువు, పరీక్షలూ, ఉద్యోగాలు, కోర్సులు, సదస్సులతో సతమతమవుతూనే నేను వీలైనప్పుడల్లా బ్రౌన్ ఫోటో ఆచూకీ కోసం ప్రయత్నిస్తూ వచ్చాను. శంభుప్రసాద్ కూడా అప్పుడప్పుడూ 'ఏం చేశావు బ్రౌన్ ఫోటో? అని జ్ఞాపకం చేస్తుండేవారు. వారి అనంతరం రాధాకృష్ణగారు కూడా బ్రౌన్ గురించి గుర్తుచేసేవారు.




అసలు వియానికి వస్తే, బ్రౌన్ ఫోటో దొరకలేదు కాని వారి గురించి కొన్ని విషయాలు మాత్రం నేను సేకరించగలిగాను. మొదట జనన మరణ రిజిస్ట్రారు కార్యాలయానికి వెళ్లి అక్కడ బ్రౌన్ జనన మరణ తేదీల రికార్డు ఎంట్రీలు జిరాక్సు తీయించాను. 'లండన్‌టైమ్స్' దినపత్రిక కార్యాలయానికి వెళ్లి బ్రౌన్ గురించి వివరంగా చెప్పాను. వాళ్లకు బ్రౌన్ గురించి చెప్పిన విషయాలు నచ్చాయి. రెండు మూడు రోజులు పోయాక ఏమైనా వివరాలు దొరికితే ఇస్తామన్నారు. కాని మర్నాడే ఫోనుచేశారు. బ్రౌన్ మరణవార్త, 'ఓబిచ్యుయరీ' విశేషాల జిరాక్సు తీసి ఇచ్చారు. కాని నా ఆశ ఆడియాశే అయింది. అందులోనూ బ్రౌన్ ఫోటో లేదు. అక్కడికి అదే సంతృప్తి, వారి సలహాపైనే నేషనల్ ఫోర్‌ట్రయిట్ గ్యాలరీ, బ్రిటిష్ మ్యూజియం, ఇండియా ఆఫీసు లైబ్రరీలలో చాలా రోజులు గాలించాను. చివరికి లండన్ యూనివర్శిటీలో బ్రౌన్ ప్రొఫెసర్‌గా పనిచేశారుకాని అక్కడ వెతికితే బాగుంటుందని అనుకున్నాను. కాని యూనివర్శిటీ లైబ్రరీలోని ఆర్కైవ్స్ విభాగంలో ప్రవేశించడానికి ప్రత్యేక అనుమతి కావాలి. గుటాల వారి పలుకుబడితో ఎలాగో అదీ సంపాదించాను. ఆ లైబ్రరీ ఆర్కైవ్స్ నిజంగా ఓ బంగారు గని అనిపించింది. అక్కడ బ్రౌన్‌కి సంబంధించిన చాలా ముఖ్యమైన పత్రాలు దొరికాయి. ముఖ్యంగా బ్రౌన్ భారతదేశం వదిలి, తిరిగి ఇంగ్లండు చేరుకున్నాక లండన్ విశ్వవిద్యాలయంలో తెలుగు ప్రొఫెసర్ ఉద్యోగానికి దరఖాస్తు పెట్టుకున్నారు. దానిపై యూనివర్శిటీ సెనేట్‌లో చాల తర్జనభర్జనలు జరిగాయి. వాటికి సంబంధించిన కాపీలు తీసుకోడానికి కూడా ప్రత్యేక అనుమతి లభించింది. ఆ రోజు నా సంతోషానికి అవధుల్లేవు. ఆ కాలంలో ఐపిఎస్ అధికారులకు భారతీయ భాషల్లో శిక్షణ ఇవ్వడానికి లండన్ యూనివర్శిటీలోనూ, కింగ్స్ కాలేజీలోనూ కోర్సులు వుండేవి. సంస్కృతం, హిందీ, గుజరాతీ, బెంగాలీ, తెలుగు, తమిళం, కన్నడం మొదలైన భాషల్లో కొంత ప్రావీణ్యం, ప్రవేశం వున్న తెల్లదొరలే పాఠాలు చెప్పేవారు. కొంతమంది ప్రైవేటు ట్యూషన్లు కూడా చెప్పేవారట. సి.పి.బ్రౌన్ అన్ని విధాలా అర్హుడే అయినా తెలుగుభాష నేర్చుకోడానికి విద్యార్థులు లేకపోవడం వల్ల తెలుగు ప్రొఫెసర్‌గా ఎందుకు వుద్యోగం ఇవ్వాలన్న విషయంపైన సెనేట్‌లో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఎట్టకేలకు బ్రౌన్ నియామకం జరిగింది. వారి రికార్డులలోనూ, ప్రతీ యేటా యూనివర్శిటీ ముద్రించే క్యాలెండరులోనూ బ్రౌన్‌పేరు కనబడింది.

రామాయణంలో పిడకల వేట అన్నట్లుగా మరికొన్ని ఇతర విషయాలు నన్ను ఆకర్షించాయి. బ్రౌన్ అనంతరం తెలుగు ప్రొఫెసరు ఉద్యోగానికి ఒక తెలుగు బిడ్డ మొట్టమొదటిసారిగా దరఖాస్తు పెట్టుకున్నారు. మరో ఇద్దరు ఇంగ్లీషువారే పోటీపడ్డా ఆయన్నే-పి.వి.కుమారస్వామి రాజాగారిని సెనేట్ ఆ పదవిలో నియమించింది. ఆయనకు సంబంధించిన రికార్డులు కూడా నాకు దొరికాయి. రాజుగారు మద్రాసులో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తూ లండన్‌లో బార్ ఎట్‌లా చదవాలని వచ్చారు.


మరో విషయం-అప్పటి కాలంలోనే తెలుగు గ్రాంథిక భాష, వ్యావహారిక భాషల మధ్య వాగ్వివాదాలు మొదలైనట్టు, గురజాడ, గిడుగు ప్రసంగాలలోని కొన్ని ముఖ్యమైన అంశాలు కనబడ్డాయి. ఇంకాఎన్నో విషయాలు నాకు తెలియనివి ఓ తరగని గనిలా అందులోంచి బయటపడ్డాయి. లైబ్రరీ మూసే గంట కొడితే తప్ప నేను బయటికి వచ్చేవాణ్నికాదు. అన్నింటికన్నా నాకు కలిగిన వింత అనుభూతి - వెంకటానంద రాఘవరావుగారు రాసిన 'కళింగము-ఎలమంచిలి' అనే వ్యాసం కనబడింది. అది చదివాక మా వూరికీ అంత ప్రాచీన చరిత్ర వుందని తెలిసి మురిసిపోయాను. కాని చివరికి ఎలమంచిలిని విజయనగర రాజులు, గజపతులే సర్వనాశనం చేశారని చదివాక మనస్సు చాలా కలవరపడింది. బొబ్బిలి యుద్ధం కథ కూడా జ్ఞాపకం వచ్చింది కాని చరిత్రని ఎవరు మార్చగలరు?.

చివరగా బ్రౌన్ లండన్ నివాసం 22 కిల్‌డేర్ గార్డెన్స్‌ను వెతికిపట్టుకుని ఆ ఇంటిని కొన్ని ఫోటోలు తీశాను. ఇక వారి అంతిమ యాత్రాస్థలం సమాధి అన్వేషణ. లండనులో వారి ఇంటికి దగ్గిరలో వున్న సిమెట్రీలలో ఎక్కడా రికార్డులలో కనిపించలేదు. అక్కడే పనిచేసే ఒక ఉద్యోగి 'ఆ రోజుల్లో గొప్పవారిని అంతా కెన్‌పాల్‌గ్రీన్ సిమెట్రీలోనే అంతిమ సంస్కారాలు జరిగేవి, అక్కడికి వెళ్లి చూడు' అని సలహా ఇచ్చాడు. అక్కడికి రెండు మూడు మాట్లు తిరగాల్సి వచ్చింది. డాక్టర్ల ధర్మమా అని దైవసన్నిధికి చేరుకునే వారి సంఖ్య పెరగడంతో వారు చాలా బిజీగా వున్నామని చెప్పారు. ఎట్టకేలకు కెన్సాల్‌గ్రీన్‌లోని వెస్ట్ లండన్ సిమెట్రీలో సి.పి.బ్రౌన్ సమాధి రికార్డు కనబడింది. తీరా వెతికి వెతికి ఆ స్థలం చేరుకుంటే అంతా అడివిలా వుంది. ఎప్పుడైనా వారసులు వచ్చే సందర్భాలలో మాత్రమే అవి శుభ్రం చేసి పెడతారట.కాని బ్రౌన్‌దొర సమాధిని చూడడానికి గానీ ఆ చుట్టుప్రక్కల వున్న సమాధులు చూడడానికి కాని ఎప్పుడూ ఎవ్వరూ రాలేదట. అక్కడ పనిచేసే గ్రేవ్‌డిగ్గర్ నావైపు నవ్వుతూ చూసి 'నా ఎరుకలో ఈ వ్యక్తిని చూడడానికి వచ్చినవాడివి నువ్వొక్కడివే' అన్నాడు. ఆ సమాధి చూడాలంటే చాలా శ్రమపడాలన్నాడు. అతని వుద్దేశం అర్థమై నేను పదిపౌన్ల నోటు తీసి ఇచ్చాను. వెంటనే అతని వైఖరి మారిపోయింది. 'రెండు రోజుల తర్వాత రండి' అన్నాడు తృప్తిగా ఈ విషయం గూటాల వారికి చెబితే ఆయన ఆశ్చర్యపడ్డారు. తానూ వస్తానన్నారు. ఆ వారాంతం ఇద్దరం వెళ్ళి శుభ్రం చేసిన బ్రౌన్ దొరగారి సమాధిని చూసి నమస్కరించి ఫోటోలు తీశాం. ఇదీ కథ. కాని బ్రౌన్ ఫోటో మాత్రం నేను దొరికించుకోలేకపోయాను. అనుకోకుండా ఒకరోజు అమెరికాలో వర్జీనియా స్టేట్ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ సి.ష్మితెన్నర్ ఒక జాబురాశారు, బ్రౌన్ ఫోటో కోసం, గూటాల వారు నా అడ్రస్ ఇచ్చారట. అంతకు ముందు వారం రోజుల క్రిందట 'హిందూ' దినపత్రికలో బ్రౌన్ గురించి ఒక వ్యాసం అచ్చయింది. ఆశ్చర్యంగా అందులో బ్రౌన్ ఫోటో కూడా వుంది. వెంటనే నేను సంతోషం పట్టలేక గూటాలకృష్ణమూర్తిగారికి ఫోన్‌చేసి చెప్పాను. వారికీ ఆశ్చర్యమే, 'హిందూ'లో పడ్డ ఆ వ్యాసానికి, జిరాక్స్ తీసి వారికి పంపాను. కాని అది ఊహాచిత్రం మాత్రమేనని తర్వాత తెలిసింది.

ఇదిలావుంటే, నా దృష్టి ఆలోచనలు రాయలసీమలోనే జన్మించిన గొప్ప తెలుగుబిడ్డ జిడ్డుకృష్ణమూర్తి రచనలపైకి మళ్లాయి. హైదరాబాద్‌లో జిడ్డుకృష్ణమూర్తి కేంద్రం స్థాపించారు. బాగా చురుకుగా పనిచేస్తూ కృష్ణాజీ రచనలు తెలుగువారికి అందిస్తున్నారు. అందులో నాకు చిన్నపాత్ర కూడా ఇచ్చారు. అక్కడ జరిగిన సమావేశంలోనే శ్రీవేంకటేశ్వరా యూనివర్శిటిలో పనిచేస్తున్న డాక్టర్ భాస్కర్‌రెడ్డి గారితో పరిచయం అయింది. 'మాటల్లో బ్రౌన్ ప్రసక్తి వచ్చింది. అప్పుడు ఆయన శ్రీవేంకటేశ్వర యూనివర్శిటీ వారు బ్రౌన్ ప్రాజెక్టు ఏర్పాటు చేశారు. నా దగ్గిర వున్న మెటీరియల్ అంతా వారికి కాపీలు ఇస్తానని వారితో చెప్పండి అన్నాను. సుమారు రెండు నెలల తర్వాత భాస్కరరెడ్డిగారి మాట మీద జానమద్ది హనుమచ్ఛాస్త్రిగారి చక్కటి జాబుతోపాటు బ్రౌన్ ద్విశతజయంతి ఉత్సవాల సావనీరు సంచికను కానుకగా పంపించారు. ❖



క్రీ.శ. **1987**నాటికి మొండిగోడలుగా మిగిలిన ఆనాటి బ్రౌన్ బంగ్లా. ఈ భవనంస్థానంలోనే ఇప్పుడు మూడంతస్థుల గ్రంథాలయం ఏర్పడింది. **1987** జనవరి **22**వ తేదీన ఆనాటి కడప కలెక్టర్ శ్రీ జె. హరినారాయణ (ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి-**2007**) ఈ మొండిగోడల స్థానంలో గ్రంథాలయం నిర్మించడానికి శంకుస్థాపన చేశారు. ఆనాటి కార్యక్రమంలో మహాకవి సరస్వతీపుత్ర పుట్టపర్తి నారాయణాచార్యులు, స్థలదాత సిఆర్ సంపత్‌కుమార్, అపర బ్రౌన్ శాస్త్రిగా పేరుపొందిన డాక్టర్ జానమద్ది హనుమచ్ఛాస్త్రి మరెందరో పాల్గొన్నారు.




సిపి బ్రౌన్ నివసించిన ఒకనాటి బ్రౌన్ బంగ్లా, బ్రౌన్ కాలేజి ఇదే. క్రీ.శ. **1940** నాటికి ఇలా వుంది. కాలవశాన ఈ స్థలం ప్రముఖ ఆడిటర్ సిఆర్ క్రిష్ణస్వామి యాజమాన్యం కిందకుపోగా ఆయన కుమారుడు సిఆర్ సంపత్‌కుమార్ ఎంతో ఉదారంగా బ్రౌన్ స్మారకం, అలాగే తన తండ్రి స్మారక భవన నిర్మాణం కోసం ***20***సెంట్ల స్థలం ఉచితంగా అందజేశారు.



డా// జానమద్ది హనుమచ్ఛాస్త్రి గారి
అనుబంధం

✹ జానమద్ది హనుమచ్ఛాస్త్రి



సి.పి.బ్రౌన్ గ్రంథాలయం ప్రసక్తి వచ్చినా, కడప జిల్లా రచయితల సంఘం ప్రస్తావన వచ్చినా గుర్తుకొచ్చే పేరు జానమద్ది. 78 సంవత్సరాల వయస్సులోనూ నిత్యనూతనంగా, ఉత్సాహంగా కన్పిస్తారు. నిరాడంబరతకు, స్వచ్ఛతకు ప్రతిరూపంగా. నిలువెత్తు ఆత్మీయతకు ప్రతిబింబంగా ఉంటారు. కడప సాహిత్య వేదికకు రెండు దశాబ్దాలకు పైగా ప్రధాన సారథిగా ఎనిమిది రచయితల మహాసభలను జరిపించిన ఘనత వారిది. వీరి కృషి ఫలితంగానే బ్రౌన్ గ్రంథాలయం కడపలో సరస్వతీ మందిరంగా వెలిసింది. వీరిని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది. గ్రంథాలయ సేవకు గుర్తింపుగా అయ్యంకి వెంకట రమణయ్య అవార్డు అందుకున్నారు. రచయితగా, అనువాదకుడిగా, విమర్శకుడుగా సాహిత్య వికాసానికి కృషి చేస్తున్న 'బ్రౌన్ శాస్త్రి' జ్ఞాపకాలు ఈ వారం ...

ఈ జన్మకు ఇది చాలు

జానమద్ది మా ఊరి పేరు. ఇది కర్నాటక రాష్ట్రంలోని చిత్రదుర్గ జిల్లాలో ఉంది. అక్కడ్నుంచి మా తాతగారి కుటుంబమంతా రాయదుర్గం వచ్చేసింది. సుబ్రహ్మణ్యశాస్త్రి, జానకమ్మ గార్లకు మూడవ సంతానంగా 1926 సెప్టెంబర్ 5వ తేదీన పుట్టాను. హనుమాన్ అని ముద్దుగా పిల్చుకునే వారు. తాతగారు నగరేశ్వర దేవాలయంలో అర్చకులుగా ఉండేవారు.

నా ప్రాథమిక విద్య అంతా వీధిబడిలో జరిగింది. పాఠ్య పుస్తకాలు ఉండేవి కావు. అక్షరాలు నోటు పుస్తకంలో రాసిచ్చేవారు. ఉదయం, సాయంత్రం అమర కోశం చెప్పేవారు. నాల్గవ తరగతి బోర్డు స్కూల్‌లో చదివాను. హైస్కూల్లో హెడ్‌మాస్టర్ సుందరం అయ్యర్. వారిని చూస్తే చాలు విపరీతమైన భయం. 6, 7 తరగతుల్లో సారస్వత సమావేశాలు జరిగేవి. ఈ కార్యక్రమాలన్నీ నేత్రపల్లి సంజీవరావు ఆధ్వర్యంలో సాగేవి. వీరితో పాటు ఐదుకల్లు సదాశివన్‌గారు కూడా అక్కడే ఉపాధ్యాయులుగా పని చేసేవారు. అందరూ కన్నడం నేర్చుకోవాలని చెప్పేవారు. అప్పటికే నాకు కన్నడం వచ్చి ఉండడం వల్ల ఎనిమిదో తరగతి వారికి కూడా నా చేత అప్పుడప్పుడు కొన్ని పాఠాలు చెప్పించేవారు. నేనప్పుడు ఆరో తరగతి.

సినీనటి జమున చిన్నాయన నిప్పాణి రంగారావు ప్రముఖ కమ్యూనిస్టు లీడర్. వారు సాయంత్రం కాగానే వచ్చి ఉపన్యాసాలు ఇచ్చేవారు. స్వాతంత్ర్య పోరాటానికి సంబంధించి మాలో చైతన్యాన్ని నింపేవారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా కరపత్రాలు పంచేవాళ్ళం. పి.ఎస్.శర్మతో కలిసి ఈ పని చేసేవాళ్ళం. కొండరాళ్ళపై 'డూ ఆర్ డై', 'క్విట్ ఇండియా' అనే నినాదాలు రాసేవాళ్ళం. 1942లో క్విట్ ఇండియా ఉద్యమం బలంగా ఉంది. అక్టోబర్ 2 గాంధీ జన్మ దినం పురస్కరించుకుని ఏదైనా చేయాలనిపించింది. ఆ రోజు ఉదయం పాఠశాల ప్రార్థనా సమయంలో 'గాంధీ మహాత్మాకు జై' అని గట్టిగా అరిచాను. నాపై హెడ్‌మాస్టర్ కోప్పడ్డారు. బెత్తంతో ఆరు దెబ్బలు పడ్డాయి. క్షమాపణ చెప్పాల్సిందిగా పట్టుపట్టారు. నేను చేసిన తప్పు ఏమిటో తెలియడం లేదన్నాను. మా తాతయ్యను పిలిపించి నన్ను అదుపులో ఉంచాలని ఆదేశించి పంపారు. అప్పట్నుంచి ఉద్యమానికి నన్ను దూరంగా ఉంచుతూ వచ్చారు..

నాకు ఇంగ్లీషు రావడానికి కారణం హెడ్‌మాస్టర్ సుందరం అయ్యర్ గారే. క్లాస్ కెళ్ళేటప్పుడు తప్పనిసరిగా డిక్షనరీ, టెక్స్టు, నోట్సు మూడూ ఖచ్చితంగా ఉండాల్సిందే. ఏది లేకపోయినా బయటకు పంపేసే వారు. 1943లో ఎస్.ఎస్.ఎల్.సి పాస్ అయ్యాను. గవర్నమెంట్ కాలేజ్, అనంతపురంకు సైన్స్ గ్రూప్‌లో ప్రవేశం కోరుతూ అప్లికేషన్ పెట్టుకున్నాను. వారు ఆర్ట్స్ గ్రూప్‌లో సీటు ఇస్తామంటూ చెప్పారు. నాకు అది నచ్చలేదు. చేరలేదు. దాంతో ఖాళీగా ఉండాల్సి వచ్చింది. విన్‌స్టెంట్ టూరింగ్ టాకీస్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా పని చేశాను. అక్కడ ఉండి చెడిపోతానని బళ్ళారిలోని గవర్నమెంట్ ట్రైనింగ్ స్కూల్‌లో ఉపాధ్యాయ వృత్తికోసం సెకండరీ ట్రైనింగ్‌లో చేర్పించారు. 1944–46 మధ్యలోనే నా ట్రైనింగ్ పూర్తయ్యింది. అక్కడే ఉద్యోగం కూడా దొరికింది. జీతం 30 రూపాయలు, 1946 జూన్‌లో మోడల్ స్కూల్లో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా ఉద్యోగంలో చేరిపోయాను. బళ్ళారిలో నాకు ఆశ్రయం కల్పించింది రామచంద్రస్వామి గారనే ఆయుర్వేద వైద్యులు.

బళ్ళారిలో ఉన్నప్పుడు సాంస్కృతిక కార్యక్రమాలు బాగా జరిపిస్తూ ఉండే వాళ్ళం. అక్కడే బళ్ళారి రాఘవగారు పరిచయమయ్యారు. రామచంద్రస్వామి గారింటికి రాఘవ వచ్చేవారు. పాతకాలం నాటి కారు, దానికి స్వామిదాసు అనే డ్రైవరు. రాఘవగారి నాటక ప్రదర్శనలకు అందరం కలిసి వెళ్ళేవాళ్ళం. వారి వల్ల నాటకాల వైపు ఆకర్షితుడనై చంద్రగుప్త నాటకంలో ముర పాత్ర కూడా వేశాను.

బళ్ళారి జిల్లా కన్నడ తాలూకాలలో కన్నడ పాఠశాలల పర్యవేక్షకుడిగా నన్ను ఎంపిక చేశారు. అప్పుడు నా జీతం 110 రూపాయలు. నా జీవితంలో టర్నింగ్ పాయింట్ గాడిచర్ల హరి సర్వోత్తమ రావు గారితో పరిచయం కలగడం. మొట్టమొదట జైలుకెళ్ళిన తెలుగువాడు, పత్రికా సంపాదకుడు, రాజకీయ ఖైదీ ఆయన. రాయలసీమలోనే ఎం.ఏ పాసైన మొదటి వ్యక్తి కూడా వారే. వారు బళ్ళారి జిల్లా సందర్శనకు వచ్చారు. 'తను తెలుగులో ఇచ్చే ప్రసంగాలను కన్నడంలోకి అనువాదం చేసి చెప్పే వాళ్ళు కావాలంటే బళ్ళారి జిల్లా విద్యాశాఖాధికారి నా గురించి చెప్పారు. అలా వారితో పరిచయం కలిగింది. పగటిపూట గ్రంథాలయాలను, రాత్రిపూట వయోజన విద్యా కేంద్రాలను తనిఖీ చేసేవారు.

వయోజన విద్య బోధించే పాఠశాలకు కిరోసిన్ కోసం రోజుకు అర్ధ రూపాయి ఇచ్చేవారు. కొందరు పని చేయకుండానే బిల్లులు పెట్టుకునేవారు. గాడిచర్ల గారితో ఎనిమిది రోజులు కలిసి ఉన్నాను. వ్యాన్‌లో చిన్న ప్రొజెక్టర్, ఫిల్మ్‌తో ఊర్లు తిరిగి ఆరోగ్యం గురించి, విద్య గురించి ప్రచారం చేశాం. నా చదువు గురించి ఓసారి ఆంధ్రా యూనివర్శిటీలోని డా. వి.ఎస్.కృష్ణ గారికి గాడిచర్ల వారు లేఖ కూడా రాశారు.

బి.ఏ (హిందీ), ఎం.ఏ (తెలుగు, ఇంగ్లీష్) చదివాక స్కూళ్ళ ఇన్‌స్పెక్టర్‌గా నెల్లూరు జిల్లా దర్శి తాలూకాలోనూ, గుంటూరు, బాపట్లలలోనూ పని చేశాను. అప్పట్లో మూడు అణాలకు భోజనం, రెండు అణాలకు ఇడ్లీ, కాఫీలు ఇచ్చేవారు. 1960లో కడపకు వచ్చాను. ప్లానింగ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగం. ఎ.వి. నాయుడు డి.ఇ.ఓగా ఉండేవారు. సాహితీవేత్త పుట్టపర్తి నారాయణాచార్యుల వారిని నేషనల్ అవార్డుకు సిఫార్సు చేయాలో ... వద్దో చూడమని చెప్పారు. తర్వాత నా మాట ప్రకారం సిఫార్సు చేయడం



1976నాటి కడపజిల్లా రచయితల సంఘం సభ:
మొదటివరుస: కరుణశ్రీ, పైడి లక్ష్మయ్య, బోయి భీమన్న, పి.ఎల్. సంజీవరెడ్డి, పుట్టపర్తి, మల్లెమాల, జాషువ
రెండవరుస: దాశరథి, ఆరుద్ర, పురిపండ, పోలా వెంకట సుబ్బయ్య, ఎస్.టి.జ్ఞానానందకవి, జె.బాపురెడ్డి, వై.వి. రమణారెడ్డి

జరిగింది. నా ఎంపికపై కొందరు విమర్శలు కూడా చేశారు. 1964లో రాజంపేటలో ఉండేటప్పుడు తాళ్ళపాకలో ఎలిమెంటరీ స్కూల్‌ను, అప్పర్ ప్రైమరీ స్కూల్ చేయాలని కొందరు ఊరిజనం నన్ను కలవడం జరిగింది. పద కవితా పితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యుల వారికి గుడి కట్టిస్తే మీ ప్రతిపాదనకు ఒప్పుకుంటానని షరతు పెట్టాను. సాధు వెంకట కృష్ణయ్య అనే వ్యక్తి అప్పటికప్పుడు నూట పదార్లు ఇస్తానని ముందుకొచ్చాడు. అన్నమాచార్యుల బొమ్మను చిత్రకారుడు మైనంపాటి వెంకట సుబ్రహ్మణ్యం శ్రమించి గీశారు. అలా తాళ్ళపాకలో అన్నమయ్య కోసం కృషి జరిగింది. ఆ పటాన్ని డా. బెజవాడ గోపాలరెడ్డి గారు తాళ్ళపాకలో ఆవిష్కరించారు.

తర్వాత నాకు జిల్లా ఎడ్యుకేషనల్, సర్వే ఆఫీసర్‌గా బదిలీ జరిగింది. చాలా ఊర్లు తిరిగాను. సమాచారాన్ని సేకరించాను. కడప ఆర్ట్స్ కాలేజీలో పని చేస్తున్న కేతు విశ్వనాథరెడ్డి 'కడప ఊర్ల పేర్లు' మీద చేస్తున్న పిహెచ్.డి పరిశోధనకు ఆ సమాచారం ఉపయోగపడింది. కొంతకాలం కడప గవర్నమెంటు ఈవెనింగ్ కాలేజ్‌లో లెక్చరర్‌గా ఉండే నన్ను కదిరికి బదిలీ చేశారు. అయితే రచయితల సంఘం అధ్యక్షులు మల్లెమాల వేణుగోపాలరెడ్డి గారు అప్పటి విద్యాశాఖా మంత్రిగా ఉన్న వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి దగ్గరికి పులివెందుల తీసుకెళ్ళి మాట్లాడించి బదిలీని ఆపించారు.

1972లో చిత్తూరు జిల్లా రచయితల సభలు జరిగాయి. కథకుడు పి.రామకృష్ణారెడ్డి గారు కడప నుంచి అక్కడికెళ్ళి వచ్చి 'మా సీమ' పత్రిక ఆఫీసులో కూర్చొని కడపలో కూడా రచయితల సంఘం ఎందుకు పెట్టుకోకూడదనే ప్రశ్న తీసుకొచ్చారు. దీనికి జవాబుగా కడప జిల్లా రచయితల సంఘం ఆవిర్భవించింది. పి.రామకృష్ణారెడ్డి (తులసీకృష్ణ) గారు అధ్యక్షులుగా, డా. మల్లెమాల వేణుగోపాలరెడ్డి, జూటూరు రమణయ్య గార్లు ఉపాధ్యక్షులుగా, నేను కార్యదర్శిగా సంఘం ఏర్పాటైంది. అందరి శ్రమ చేత కడప జిల్లా రచయితల సంఘానికి గౌరవ ప్రతిపత్తి లభించింది. మూలనిధి ఏర్పాటుచేసి సాహిత్య సభల నిర్వహణ కొనసాగిస్తూ వచ్చాము. 1973 ఆగస్టు 11, 12 తేదీలలో జిల్లా రచయితల మహాసభలు అత్యంత వైభవంగా జరిగాయి. మహాకవి గడియారం వేంకట శేషశాస్త్రి గారు వాటికి అధ్యక్షత వహించగా ఈ లైబ్రరీ నిర్వహణను ఎస్.వి.యూనివర్సిటీకి అప్పగించడంతో ఒక రకంగా నా బాధ్యత తీరిపోయిందని భావిస్తున్నాను. సాహిత్య అకాడమీ అధ్యక్షులు డా. బెజవాడ గోపాలరెడ్డి వీటిని ప్రారంభించారు. కడప జిల్లా రచయితల సంఘం కార్యదర్శిగా, అధ్యక్షులుగా 1973 నుండి 1992 వరకు దాదాపు 400కు పైగా సాహితీ సమావేశాలు నిర్వహించారు. 'బ్రౌన్ – వేమనల' సంస్మరణ సంచికకు సంపాదకత్వం వహించడం బ్రౌన్ పట్ల నాలో అభిమానం పెరగడానికి పునాది వేసింది.

1976లో ఆరుద్ర, బంగోరేలు కడపకు వచ్చారు. బ్రౌన్ నివసించిన బంగళా శిథిలావస్థలో ఉండడం చూశారు. అప్పుడుఆ స్థలం సి.ఆర్.కృష్ణస్వామి కుమారుడు సంపత్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఉంది. బంగోరే గారి 'బ్రౌన్ లేఖలు' ప్రచురణకు అప్పటి కడప కలెక్టర్ పి.ఎల్.సంజీవరెడ్డి గారి ద్వారా ఐదు వేల రూపాయలు కూడా ఇప్పించాము. 1984లో మద్రాసులో బ్రౌన్ వసంతోత్సవం జరిగింది. వేదికకు ఆరుద్ర కన్వీనర్‌గా వ్యవహరించారు. నేను కూడా 'కడపలో బ్రౌన్' అనే వ్యాసం సమర్పించాను.

1984లోనే సాహిత్య అకాడమీ ఎన్నికలు వచ్చాయి. మల్లెమాల, నేనూ ఇద్దరమూ పోటీ చేశాము. ఓట్లకోసం అంతకు మునుపు అకాడమీ అవార్డు పొందిన వారిని కలవాల్సి వచ్చింది. భానుమతి, బాపూ, రమణ, గొల్లపూడి, ఎ.ఎస్.రామన్, ఆరుద్ర, మోదుకూరి జాన్సన్ వంటి ప్రముఖులందర్నీ కలిసి ఓటు చేయమని కోరాం. అందరూ మా కృషిని ప్రశంసిస్తూ తమ ఓటు వేసి గెలిపించారు. మల్లెమాల, నేనూ ఇద్దరమూ ఏకకాలంలో సాహిత్య అకాడమీకి ఎన్నుకోబడ్డాము. ఆ తర్వాత సాహిత్య అకాడమీ కార్యవర్గ సభ్యులకు కూడా రచయితల సంఘం ఆతిథ్యమిచ్చింది. ఆ సందర్భంగా డా. బెజవాడ గోపాలరెడ్డి, డా. బోయి భీమన్న, జె.బాపురెడ్డి, పురిపండా, డా. దివాకర్ల, డా. దేవులపల్లి రామానుజరావు, డా. లక్ష్మీకాంతమ్మ వంటి ప్రముఖులందరూ కడపకు విచ్చేసి ఆనందింపజేశారు.

ఓసారి కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారు కడప వచ్చారు. పేరాల భరతశర్మ గారు కృషి చేసి తీసుకొచ్చారు. రామకృష్ణ హైస్కూల్లో మీటింగ్ పెట్టారు. సభకు అధ్యక్షులుగా పుట్టపర్తి వారు ఉన్నారు. అక్కడే మా సీమ రాజగోపాల్‌రెడ్డి గారికి విశ్వనాథ వారికి వాగ్వివాదం జరిగినట్లు జ్ఞాపకం. విశ్వనాథ వారు కోపిష్టి అని, దురహంకారి అనే విమర్శలు ఉండేవి కానీ నా అనుభవం వేరు. రాయవరం దగ్గర్నుంచి బైరపురెడ్డి నారాయణరెడ్డి అనే కవి 'రాయలసీమ రైతు' అనే కావ్యం తీసుకొని వచ్చాడు. ఆయన చదివింది ఐదో తరగతే. విశ్వనాథ వారితో ముందుమాట రాయించుకోవాలని కోరిక. నాకు కొంత అనుమానం వేసింది. అయినా తీసుకెళ్ళాను విశ్వనాథ వారి ముందుకు. విషయం చెప్పాను. మీ ఆశీస్సులు కావాలి అన్నాను. విశ్వనాథ వారు 'రాయలసీమ రైతు' పుస్తకాన్ని అటు – ఇటు రెండు సార్లు తిప్పి చూసి, అక్కడక్కడా చదివి ... 'రాసుకో ...' అని రెండున్నర పేజీల అభిప్రాయం చెప్పారు. నారాయణరెడ్డి కళ్ళల్లో ఆనందం. నా కళ్ళల్లో సంతృప్తి. 'ఐదో తరగతి చదివి కావ్యాలు రాయడమే గొప్పతనం కదా!' అన్నారు విశ్వనాథ. 'మీ గురించి మరోలా విన్నాను స్వామీ' అని అంటే ... 'అది నా కర్మ. నేనేం చేయగలను' అని నవ్వారు.

అది విశ్వనాథ వారి మంచితనం అనిపించింది.

1983లో ఆంగ్లోపన్యాసకులుగా పదవీ విరమణ చేశాను. తెలుగు, కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో 2500 పైగా వ్యాసాలు రాశాను. ఒక కథ కూడా రాశాను. 'కూలిన నీడలు'. పాతిక కవితలు రాశాను. అనువాదాలు కూడా ఉన్నాయి. 20 పుస్తకాలు రాశాను. 'నీరాజనం' పేరుతో వ్యాస సంపుటి తీసుకొచ్చాను. మోక్షగుండం విశ్వేశ్వరయ్య, వీరబ్రహ్మేంద్ర స్వామిల గురించి ఇంగ్లీష్‌లో పుస్తకాలు రాస్తున్నాను. చాలా శ్రమించి బ్రౌన్ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పరచిన విషయం మీకు తెలిసిందే. బ్రౌన్ లైబ్రరీలో 31450 పుస్తకాలు ఉన్నాయి. మెకంజీ కైఫియతులు 40 సంపుటాలు సంపాదించాము. అవి వెలుగులోకి తేవాల్సి ఉంది.

ఇప్పటికీ తెల్లవారు ఝామున నాలుగు గంటలకు నిద్రలేస్తాను. వచ్చిన ఉత్తరాలన్నిటికీ వివరంగా ప్రత్యుత్తరాలు రాస్తాను. ఆరోగ్యంగానూ, ప్రశాంతంగానూ ఉన్నాను. అనుకున్నవన్నీ సాధించాను. కుటుంబ జీవితం కూడా తృప్తిగా ఉంది. ఆర్థిక సమస్యలు ఏవీ లేవు. ఇలా సాహితీ సేవలో నిమగ్నమ్వవడమే ఈ జన్మకు చేసుకున్న పుణ్యమని భావిస్తాను.

–వేంపల్లి గంగాధర్

ఆయనొక సజీవాక్షరం!

డా. వేంపల్లి గంగాధర్,
కడప.

నేను ఇంటర్ విద్య మొదటి సంవత్సరంలో ఉండగా ఊర్నుంచి మొదటిసారి జానమద్ది గారికి ఒక పోస్టుకార్డు రాశాను. కడప జిల్లా రచయితల సంఘంలో సభ్యునిగా చేరుతానని! రెండ్రోజుల్లోనే వారినుంచి ఆత్మీయ సమాధానం వచ్చింది. వివరాలు రాసి పంపించమని ప్రోత్సహించారు. ఆ తర్వాత 'అక్షరరశ్మి' పత్రికలోనూ నాతో చిన్న చిన్న రచనలు రాయించారు. కడపకు వెళ్ళినప్పుడల్లా వారిని కలిసేవాడ్ని. సాహిత్య అంశాలు చర్చించేవాడ్ని.


నా మొదటి వ్యాస సంకలనం 'కథనం' ప్రచురణ సందర్భంగా కలిసినప్పుడు అందులో చేర్చాల్సిన వ్యాసాల ఎంపికలోనూ వారు సహకరించారు. తెలుగు విశ్వవిద్యాలయం వారి ఆర్థిక సహాయం కోసం కూడా వారే దరఖాస్తునిచ్చి ప్రోత్సహించారు. కేంద్ర సాహిత్య అకాడమి మొదటి యువ పురస్కారం పొందిన నా 'మొలకల పున్నమి' కథాసంపుటి చదివి ఇది నీకు మంచిపేరు తెస్తుందని ముందుగా చెప్పిన మహానుభావుడు.

ఎర్రముక్కపల్లెలోని సి.పి. బ్రౌన్ గ్రంథాలయం నిర్మాణ దశలోనూ వారు తనతోపాటూ కలుపుకొని ముందుకుపోయారు. నా మిత్రులతో పాటూ, ఉపాధ్యాయులందరితోనూ 'పదవ తరగతి మూల్యాంకనం' సెంటర్ నందు చందాలు వసూలు చేశాం. బ్రౌన్ సేవ గురించి వివిధ పత్రికల్లో నాతో కూడా నాలుగైదు వ్యాసాలు రాయించారు. 03 జూలై 1994 ఆదివారం అనుబంధం 'ఆంధ్రప్రభ'లో నేను రాసిన 'బ్రౌన్‌కు మనమేం చేశాం?' వ్యాసంపై నాతో విస్తృతంగా చర్చించారు.

నేను 'రచయితల అధ్యయన సదస్సు' కోసం హైద్రాబాదుకు వెళ్తున్న సందర్భంలో జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డా. సి. నారాయణరెడ్డి గారికి 'బ్రౌన్ భవన నిర్మాణం' కోసం నిధులు కోరుతూ వినతి పత్రాన్ని ఇచ్చారు. నేను దాన్ని నారాయణరెడ్డి గారికి అందజేశాను.

కేంద్ర సాహిత్య అకాడమి యువపురస్కారం స్వీకరించిన తర్వాత వారింటికెళ్లి దాన్ని చూపించినప్పుడు ఎంతగానో సంతోషించి భుజం తట్టారు. జిల్లాకు దీనితో ఎంతో గౌరవం దక్కిందని సంబరపడ్డారు.

ఆంధ్రజ్యోతి కోసం 26 జూన్ 2005 ఆదివారం ఆంధ్రజ్యోతి అనుబంధంలో 'ఈ జన్మకు ఇది చాలు' అని శాస్త్రిగారి జ్ఞాపకాలు రాశాను. ప్రచురణ అనంతరం వాటిని చూస్కొని వారు ఎంతగానో ఉప్పొంగిపోయారు. 'నా కోసం ఈ మంచి పని చేసిపెట్టావని' ఆశీస్సులు అందించారు. వారు పోయారని నాకు ఎప్పుడూ అన్పించదు. పెద్దాయన ఎప్పుడూ మాతో ఉన్నట్టే ఉంటుంది. రాసే ప్రతి అక్షరం వెనుక ఆయన ఉంటారు. ఆయనొక సజీవాక్షరం.


D

In the Mackenzie Manuscripts, of Indian history, the dates, Anno Domini were rarely specified: and only regarding the last century. I have every where specified the English dates, writing the A.D numerals; both in the copies prepared for me, and also on the margins of the originals.

C P Brown

మెకంజీ తయారు చేయించిన
కైఫియత్తులకు బ్రౌన్ రాసిన నోట్

బ్రౌన్‌కు సర్ థామస్‌మన్రో ఉపదేశం

Rev. G.R.Gleig, in his book, Life of Major-General Sir Thomas Munro (2 vols.), London, 1830, vol.2 pp. 11-20, gave a few more quotes from the speech:

"The junior civil servants of the Company have a noble field before them. No men in the world have more powerful motives for studying with diligence, for there are none who have a prospect of a greater reward, and whose success depends so entirely upon themselves. The object of all your studies here is one of the most important that can be imgined. It is that you may become qualified to execute, with benefit to the state, the part which may hereafter fall to your lot in the administration of the affairs of the country language is but the means, the good government of the people is the great end; and in promoting the attainment of this end, every civil servant has a share more or less considerable; for there is no office, however subordinate, in which the conduct of the person holding it has not some influence on the comfort of the people, and the reputation of the Government".

"The advantage of knowing the country's languages is not merely that it will enable you to carry on the public business with greater facility, but that by rendering you more intimately acquainted with the people, it will dispose you to think more favourable of them, to relinquish some of those prejudices which we are all at first too apt to entertain against them, to take a deeper interest in their welfare; and thus to render yourselves more respected among them. The more you feel an anxious concern in their prosperity the more likely you will be to discharge your duty towards them with zeal and efficiency, and more likely they will be to return the benefit with gratitude and attachment".

"In every situation it is best to think well of the people placed under our authority. There is no danger that this feeling will be carried too far; and even if it should, error on this side is safer than on the other. It is a strong argument in favour of the general good qualities of the natives, that those who have lived longest amongst them, have usually thought the most highly of them. I trust that you will all hereafter see the justice of this opinion, and the propriety of acting upon it; for in almost every contry, but more particularly in this, the good-will of the people is the strongest support of the Government".

(From "Literary Autobiography of C.P. Bown" - published by Sri Venkateswara University, Tirupati - 1978- PP: 116-117)



నివేదిక- ప్రొఫెసర్ జి .ఎన్. రెడ్డి

బ్రౌన్ పరిశోధన విభాగం
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.

కీ.శే. ప్రొఫెసర్
జి.యన్.రెడ్డి

తెలుగు భాషా సాహిత్యోద్ధరణకు తన జీవితాన్ని అంకితం చేసిన సి.పి. బ్రౌన్ సాహిత్య కృషిని, రచనల్ని లోక విదితం చేయడానికి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖలో ఒక చిన్న పరిశోధన విభాగం (C.P. Brown Research Project) ఏర్పాటు చేయాలనే సంకల్పం 1974లో కలిగింది. తత్సంబంధంగా ఆచార్య జి.యన్.రెడ్డి సమర్పించిన ఒక చిన్న నివేదికను పురస్కరించుకొని విశ్వవిద్యాలయాధికారులు ఒక నిపుణుల కమిటీని నియమించినారు. అందులో

సభ్యులు :
1. ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి
2. ఆచార్య సి. నారాయణరెడ్డి
3. ఆచార్య మహదేవశాస్త్రి
4. ఆచార్య తూమాటి దోణప్ప
5. శ్రీ పైడి లక్ష్మయ్య
6. శ్రీ బండి గోపాలరెడ్డి (బంగోరె)
7. ఆచార్య జి.యన్. రెడ్డి (సమావేశకర్త)

పై కమిటీలో సభ్యులుగా వుండడానికి తనకు వీలుండదని ఆచార్య దోణప్పగారు తెలిపారు. శ్రీ పైడి లక్ష్మయ్య గారు సభ్యులుగా వుండడానికి అంగీకరించారు. కొన్ని సలహాలు కూడా ఇచ్చారు. కాని అనారోగ్య కారణంవల్ల కమిటీ సమావేశాలకు హాజరు కాలేకపోయారు.

పై బ్రౌన్ కమిటీ మొదటి సమావేశం 16-10-74న తిరుపతిలోను, రెండవ సమావేశం 24-5-75న హైదరాబాదులో జరిగింది. కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా విశ్వవిద్యాలయానికి చేసిన సిఫార్సులు ఇవి.

(1) తెలుగు అధ్యయన శాఖలో సి.పి. బ్రౌన్ పరిశోధన విభాగం వెంటనే స్థాపించాలి.

(2) ఈ విభాగంలో బ్రౌన్ రచనలన్నిటినీ - దేశ, విదేశాలలో నున్న ముద్రితా ముద్రిత రచనలన్నిటినీ శోధించి, సేకరించి పరిశోధకులకు అందుబాటులో భద్రపరచాలి.

(3) తెలుగు భాషా సాహిత్య చరిత్రకు, తెలుగువారి సాంఘిక చరిత్రకు ఉపకరించే పాశ్చాత్యుల రచనల్ని కూడా సేకరించాలి.

(4) పైన పేర్కొన్న గ్రంథ సేకరణ గ్రంథరూపంగా వీలుకానప్పుడు ఫోటో రూపంగా కాని, ఫిల్ము రూపంగాగాని, వ్రాత రూపంగాకాని సాధించాలి.

(5) బ్రౌన్ రచనల్లో అమూల్యమైన వాటిని, ఈనాటి పరిస్థితులకు ఉపయోగకరమైన వాటిని ఎన్నుకొని ప్రకటించాలి.

కొ - 52

(6) ఈ పరిశోధన విభాగానికి మూడేళ్ళపాటు శ్రీ బంగోరెను రీసెర్చి ఆఫీసరుగా నియమించి తగిన ఆర్థిక వనరులన్ని విశ్వవిద్యాలయం కల్పించాలి.

సి.పి. బ్రౌన్ మీద మమకారాన్ని పెంచుకొని బ్రౌన్ సాహిత్యంమీద కొంత కృషి చేసి, బ్రౌన్ లేఖల్లో, బ్రౌన్ లఘు రచనల్లో కొన్నిటిని లోకానికి తెలిపిన బంగోరెను విశ్వ విద్యాలయం ఈ ప్రాజెక్టుకు రీసెర్చి ఆఫీసరుగాను, ఆచార్య జి.యన్.రెడ్డిని డైరెక్టర్ గాను నియమించింది. 10-9-75న బంగోరె గారు ప్రాజెక్టులో రీసర్చి ఆఫీసరుగా చేరినారు.

ఈ మూడేళ్ళ కాలంలో ప్రాజెక్టులో జరిగిన కృషి :

1) లండన్ లోని ఇండియా ఆఫీసు నుండి బ్రిటిషు మ్యూజియం నుండి సి.పి. బ్రౌన్ రచనల్ని అముద్రిత వ్రాత ప్రతులతో సహా మైక్రో ఫిల్ముల ద్వారా సేకరించడం జరిగింది. ఇవన్నీ మొత్తం 52 సంపుటాలు, ఆ వివరాలు

తెలుగు వ్యాకరణం	-	10 సంపుటాలు
తెలుగు - హిందూస్థానీ నిఘంటు రచన	-	13 „
సంస్కృత అలంకార శాస్త్రం	-	2 „
తెలుగు భాష - సాహిత్యం	-	5 „
తెలుగు సాహిత్య రచనలు	-	2 „
ఇంగ్లీషు శైలి	-	2 „
హైదరాలీ, టిప్పుసుల్తాన్	-	4 „
క్రొనాలజీ	-	8 „
తాటాకు గ్రంథాలు	-	3 „
తదితరాలు	-	2 „
జంగాలు, వీరశైవులు		1 సంపుటం
ఉత్తర ప్రత్యుత్తరాలు	-	1 కట్ట
		52 సంపుటాలు

(పుటలు 25,000 వరకు వుంటాయి)

పై సేకరణ మైక్రోఫిల్ము రూపంలో తెలుగు విభాగంలో వున్నది. ఈ పరిశోధన సామగ్రి మన దేశంలో మరొకచోట లేదు. ఈ సేకరణ ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారానే సాధించడం జరిగింది. లండన్ లోని తెలుగు మిత్రులు ముఖ్యంగా డా॥ గూటాల కృష్ణమూర్తి గారు సహకరించినందువల్ల అధికమైన ఖర్చుకాని, ఎక్కువ కాలయాపన కాని జరుగలేదు.

2) మద్రాసులో ప్రాచ్య పుస్తక భాండాగారంలోని బ్రౌన్ సాహిత్య సామగ్రికి విపులమైన వివరాలు వ్రాయించడం, ముఖ్యమైనవాటిని ఫోటో కాపీలు తెప్పించడం జరిగింది.

3) అమెరికాలో కొన్ని గ్రంథాలయాల్లో బ్రౌన్ రచనలు కొన్ని ఉన్నవని తెలిసింది. వాటికి Xerox కాపీలు తెప్పించడమైనది.

4) ప్రచురణలు : బ్రౌన్ సాహిత్య సామగ్రిని సేకరించడానికి ఒక వైపు తంటాలుపడుతూ, మరొకవైపు గ్రంథ ప్రచురణకు కూడా ప్రయత్నాలు జరిగాయి. ఈ ప్రాజెక్టులో యూనివర్సిటీ బాధ్యత రిసెర్చి ఆఫీసర్ జీత భత్యాల వరకే కాబట్టి గ్రంథ సేకరణకు ప్రచురణకు అయ్యేఖర్చు ఇతరత్ర సాధించ వలసి వచ్చింది. లండన్ నుండి మైక్రో ఫిల్ముద్వారా తెప్పించిన 52 సంపుటాలకు చాలీచాలని సహాయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అతికష్టంమీద 15 వేల రూపాయలు మంజూరు చేసింది. కడప జిల్లా కలెక్టరుగా వుండిన శ్రీ పి.యల్. సంజీవరెడ్డి గారు ప్రకాశం పంతుల శత జయంతి నిధుల నుండి ఐదువేల రూపాయలు, కడప జాబుల గ్రంథ ప్రచురణకు మంజూరు చేసినారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్కైవ్స్ నుండి కొంత డబ్బు గ్రంథ ప్రచురణకు లభించింది. ఎన్నో ఇబ్బందులు, ఆటంకాలు కలిగినా, మూడేళ్ళ బ్రౌన్ ప్రాజెక్టు కాలంలో క్రింది నాలుగు గ్రంథాల్ని విశ్వవిద్యాలయం ప్రచురించడం జరిగింది.

(1) బ్రౌన్ లేఖలు (1977) - రు.19-00

(2) ఆంధ్ర గీర్వాణ ఛందము (1977) ప్రతికి పునర్ముద్రణ - రు.30-00

(3) బ్రౌన్ జాబుల్లో స్థానిక చరిత్ర శకలాలు కడప జాబుల సంకలనం (1977) - రు.10-00

(4) Literary Auto biography of C.P. Brown (1978) - రు.30-00

మూడేళ్ళ తర్వాత అతికష్టం మీద 6 నెలల కాలం బ్రౌన్ ప్రాజెక్టు కొనసాగింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి జరగవలసిన పరిశోధనను సూచిస్తూ విపులమైన నివేదికల్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారికి, యూనివర్సిటీ గ్రాంట్సు కమీషన్ వాళ్ళకు పంపడం జరిగింది. కాని ఫలితం శూన్యమని తెలిసిన తర్వాత బంగోరె నెల్లూరు వెళ్లిపోయారు. చివరికి శూన్యంలో కలసిపోయారు.

తెలుగు దేశంలో తెలుగు భాషా సాహిత్య చరిత్ర, సంస్కృతి రంగాలలో పరిశోధనకు, ప్రచురణకు ప్రోత్సాహం లేదని చాటడానికి బంగోరె జీవితం ఒక తార్కాణం.

సి.పి. బ్రౌన్ పరిశోధన విభాగాన్ని గురించి ఒక నివేదికను పంపమని శ్రీ జానమద్ది హనుమచ్ఛాస్త్రి గారు పదేపదే అడిగారు. వ్రాయాలంటే అదొక పెద్ద పరిశోధన వ్యాసం అవుతుంది. తీరుబడి లేనందువల్ల స్థూలంగా రెండు మూడు పుటలు వ్రాసి పంపగలిగాను. — జి.యన్. రెడ్డి

తెలుగు సూర్యుడు సి.పి.బ్రౌన్



సి.పి.బ్రౌన్...

తెలుగు కొమ్మకు వెలుగు పూలు పూయించిన సాహితీ తపస్వి... సాహితీ లోకంలోని చీకటిని ఛేదించిన కాంతి ఖడ్గం... ఆరిపోతున్న తెలుగు సాహిత్య దీపాన్ని అఖండ స్ఫూర్తితో- చైతన్యదీప్తితో వెలిగించిన సారస్వత యోగి... తెలుగు సాహిత్యానికి ఖండంతరాల్లో సైతం ఖ్యాతిని అందించిన అద్వితీయుడు... ఆరంభమే శ్రీకారమై- ఆలోచనే సాకారమై భాషాసేవకు ప్రాకారమై తపించిన మహనీయుడు... తెలుగు భాషకు కొత్త ఉషస్సులు తెచ్చిన తెలుగు సూర్యుడు అయిన బ్రౌన్ **205**వ జయంతి రేపు. ఈ సందర్భంగా ఆయనను స్మరిస్తూ ఈ వ్యాసం...

ఆంధ్రదేశాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత ఆర్థర్ కాటన్‌కు లభిస్తే ఆంధ్ర భాషను అపురూపరీతిలో ఉద్ధరించిన ఘనత సి.పి.బ్రౌన్‌కు దక్కుతుంది. అందుకే వీరిద్దరూ మనకు ప్రాతః స్మరణీయులు.

డేవిడ్ బ్రౌన్, కౌల్ దంపతులకు రెండో కుమారుడుగా 1798 నవంబరు 10వ తేదీన బ్రౌన్ కలకత్తాలో జన్మించాడు. తండ్రి డేవిడ్ బ్రౌన్ కలకత్తాలో క్రైస్తవ మత ప్రచారకుడిగా పనిచేస్తూ వుండేవారు. అవిశ్రాంతంగా పని చేయడం వల్ల ఆయన ఆరోగ్యం క్షీణించి 1812 జూన్ 14వ తేదీన మరణించాడు. అనంతరం తల్లీ సోదరులతో లండన్ చేరాడు బ్రౌన్. అక్కడ హెయిల్ బెరి కాలేజీలో చేరి సంస్కృతం అభ్యసించాడు. ఇండియాలో తమ వద్దవుండి మరణించినవారి పిల్లలను సర్వీసులో చేర్చుకొని ఉద్యోగాలు ఇచ్చేవారు. ఆ ప్రకారం 1817 ఆగస్టు 4న రైటర్‌ర్యాంక్‌తో బ్రౌన్ మద్రాసులో అడుగుపెట్టాడు.

అక్కడ వెలగపూడి కోదండరామ పంతులు గారివద్ద తెలుగు అక్షరాభ్యాసం చేశాడు. అయితే తండ్రి శిక్షణలో బాల్యంలోనే హిబ్రూ, లాటిన్, బెంగాలీ, హిందుస్తానీ భాషలను నేర్చుకున్నాడు బ్రౌన్. మూడేళ్ళు మద్రాసులో శిక్షణ ముగించి 1820 ఆగస్టులో కడపలో కలెక్టరుకు రెండవ సహాయకుడిగా చేరాడు. అంతకు ఎనిమిదేళ్ళ కిందటి వరకు అంటే 1812 వరకు సిద్ధవటం కడప జిల్లా కేంద్రంగా వుండేది. కడప కలెక్టర్ హన్బరి తెలుగులో అనర్గళంగా మాట్లాడటం గమనించిన బ్రౌన్ అదే ఆసక్తితో తెలుగు మాట్లాడ్డం నేర్చుకున్నాడు.

బ్రౌన్ 1821లో కడపలో రెండు పాఠశాలలను స్థాపించాడు. 1822లో కడప నుంచి మచిలీపట్నం జిల్లాకోర్టు రిజిస్ట్రార్‌గా బదిలీ అయ్యాడు. అక్కడే కొంతకాలం జిల్లా జడ్జిగా కూడా పనిచేశాడు. బ్రౌన్ తెలుగు సాహిత్యాభిరుచిని ఆంగ్ల దొరలు ఏవగించుకున్నారు. అయినా బ్రౌన్ నిరాశపడక తన కృషి సాగించాడు. 1823 జూన్‌లో ఆరువారాలపాటు సెలవుపెట్టి మద్రాసుకు వెళ్ళాడు ఆయన. అక్కడే పుస్తక సేకరణ బ్రౌన్ లక్ష్యంగా మారింది.

తెలుగు సాహిత్యానికి జీవంపోసి...

"Telugu Literature was dying out, the flame was just glimmering in the socket"

- సి.పి.బ్రౌన్

తాటాకుల్లో శిథిలమైపోతూ కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ఎన్నో తెలుగు కావ్యాలను కాలగర్భంలో కలిసిపోకుండా పునరుద్ధరించిన ఘనుడు బ్రౌన్. లిఖిత ప్రతులు ఎక్కడున్నా వాటిని సేకరించడమే తన లక్ష్యంగా పెట్టుకున్నాడు. పండితుల సహాయంతో పరిష్కరింపచేసి ప్రచురణకు శుద్ధప్రతులను తయారు చేయించాడు. పదసూచికలను, పద సంఖ్యలను నిర్ణయించి ఆశ్వాస విభజన చేయించేవాడు. పరిష్కారానికి వీలుకాని పద్యాల పక్కన తీర్పుకాని కారణాలను రాయమనేవాడు.

మారుమూల ప్రాంతాల నుంచి రాతప్రతులు సొంత డబ్బుతో సేకరించేవాడు. బ్రౌన్ మహాభారత శుద్ధ ప్రతి తయారీకి రూ. 2714 ఖర్చు చేశాడు. అప్పుడు బ్రౌన్ నెల జీతం రూ. 500. తెలుగుభాషా సాహిత్య సముద్ధరణకు తన సర్వస్వం వ్యయంచేసి అది చాలక పోగా మరో అరవైవేల రూపాయలు అప్పుతెచ్చి వేలాది గ్రంథాలను సేకరించాడు. ఇలా సేకరించి దాదాపు ఐదువేల రాత ప్రతులు అందించాడు. అలాగే 1215 వేమన పద్యాలను సేకరించి ఆంగ్లానువాదం చేసి ప్రచురించాడు. మన కవులను గ్రీక్, లాటిన్, ఇంగ్లీష్ కవులతో పోలుస్తూ తులనాత్మక అధ్యయనానికి శ్రీకారం చుట్టాడు బ్రౌన్.

> బ్రౌన్ మిత్రులద్వారా, పరిచయమున్న వారందరి ద్వారా వివిధప్రాంతాలనుంచి వేమన పద్యాలున్న తాలూకు గ్రంథాలను తెప్పించాడు. *1829* లో వేమన పద్యాలను ఆంగ్లంలోకి అనువదించి రెండుసార్లు సొంత ఖర్చుతో ప్రచురించాడు.

వసుచరిత్ర, మనుచరిత్ర వంటి ప్రసిద్ధ కావ్యాలను మొదటిసారిగా ఆయనే ప్రచురించాడు. 1841లో నలద్వీపద, 1844లో వసుచరిత్ర, మనుచరిత్రలను సేకరించారు. జూలూరు అప్పయ్య శాస్త్రి గారిచేత వాటికి వ్యాఖ్యానాలు రాయించారు. పల్నాటి వీరచరిత్ర, ప్రభావతీ ప్రద్యుమ్న, రాఘవ పాండవీయ, కళాపూర్ణోదయ కావ్యాలకు వ్యాఖ్య రాయించి అచ్చువేయించాడు బ్రౌన్. ప్రతి రోజూ అయిదు నుంచి పది గంటల కాలాన్ని అధ్యయనానికి వినియోగించేవాడు. వేమన పద్యాల తర్వాత బ్రౌన్‌ను ఆకర్షించిన తెలుగు రచన సుమతి శతకం. ఈ శతకం నుంచి 85పద్యాలను ఆంగ్లంలోకి అనువాదం చేశాడు.

కాశీఖండం, పద్మపురాణం, భాగవతం, భారతం, భాస్కర రామాయణం, విష్ణుపురాణం, శ్రీకాళహస్తి మహాత్మ్యం వంటి గ్రంథాలకు శుద్ధప్రతులు రాయించారు. కావ్యాలు, ప్రబంధాలు, ద్విపదలు మొదలైన వాటినే కాక శైవుల మత గ్రంథమైన బసవపురాణం అద్భుత కథల సంకలనం తయారుచేశాడు.

మద్రాసు విశ్వవిద్యాలయంలో ద్వితీయ పండితుడిగా వున్న పురాణం హయగ్రీవశాస్త్రి గారి కోరిక మేరకు బ్రౌన్ తాను పరిష్కరింపచేసిన ఆంధ్ర మహాభాగవతాన్ని హయగ్రీవ శాస్త్రులు తన వివేకదర్శని ముద్రణాలయంలో 1848లో ముద్రించారు. ఈ భాగవత పీఠికలో కడప జిల్లాలో వున్న ఒంటిమిట్టయే ఏకశిలానగరమని ఆయన రాశాడని బ్రౌన్ నిఘంటువు తెలియజేస్తున్నది. బాణాల శంభుదాసు రచించిన ద్విపద సారంగధర చరిత్రను బ్రౌన్ 1827లో ఆవిష్కరించాడు. ప్రభులింగ లీల అనే శైవమత సంబంధమైన ద్విపదను ఆంగ్లంలోకి అనువదించాడు. బైచరాజు వెంకటరాజు రచించిన పంచతంత్ర, హంసవిశంతులకు పదసూచికలు తయారుచేయించాడు. సింహాసన ద్వాత్రింశిక కథాసారాన్ని 43పుటల్లో ఆంగ్లంలో సంగ్రహం

చేశారు.గౌరవ హరిశ్చంద్రోపాఖ్యానాన్ని 1842 లోను,వైజయంతి విలాసాన్ని 1849లో అచ్చు వేయించారు. కళాపూర్ణోదయం, తారాశశాంక విజయం, విజయవిలాసం, కుచేలోపాఖ్యానాలను ముద్రింపచేశారు.ఈవిధంగా తెలుగు సాహిత్యంలో బ్రౌన్ ముద్ర పడని ప్రాచీన కావ్యం లేదు. పాతికేళ్ళలో దాదాపు పాతిక ప్రబంధాలను పరిష్కరింపచేసిన సాహితీసామ్రాట్ బ్రౌన్.

ద్విపదలతో హరిశ్చంద్ర కావ్యాన్ని, నవనాథ చరిత్రలో కొంత భాగాన్ని మొదట అచ్చు వేయించిన కీర్తి బ్రౌన్‌కు దక్కుతుంది. గ్రంథ సేకరణతోపాటుగా సాహిత్య సంబంధమైన ఇతర వాటిని కూడా బ్రౌన్ సేకరించాడు.చాటువులు, జానపద గీతాలు, సామెతలు, పలుకుబళ్ళు వీటితోపాటు మంత్రతంత్ర శాస్త్రాలకు చెందిన ఆనంద తంత్రం, సౌందర్యలహరి, కులార్ణవం వంటి సంస్కృత గ్రంథాలను సేకరించాడు.

లేఖా సాహిత్యం

తెలుగు వాఙ్మయంలో లేఖా సాహిత్యానికి విశిష్ట స్థానం తెచ్చిన మూలపురుషుడు బ్రౌన్. పందొమ్మిదవ శతాబ్దంలో తెలుగు భాషా స్వరూప లక్షణాలు,సంప్రదాయాలు, లేఖావతారిక విషయాలు, లేఖాంతాలు ఎలా వుండేవో తెలుసుకోవడానికి బ్రౌన్ తయారుచేయించిన ఇరవై లేఖా సంపుటాలు ఎంతగానో ఉపయోగపడతాయి.

కావ్యాలు, ప్రబంధాలు, ద్విపదలు మొదలైన వాటినేకాక 84 శతకాలను సేకరించి పరిష్కరించాడు బ్రౌన్. తెలుగు నేర్చుకునే పాశ్చాత్యుల కోసం బ్రౌన్ తానే స్వయంగా వ్యాకరణం రచించి 1840లో ముద్రించాడు. ఆయన వ్యాకరణ రచనలో వ్యవహారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చాడు. 1852లో క్రైస్తవ విజ్ఞాన సంఘం వారి కోరిక మేరకు లిటిల్ లెక్సికన్ ప్రచురించారు. అందులో అనుబంధంగా వ్యాకరణ విశేషాలు, తెలుగు వాచకం చేర్చారు. భారతీయ శిల్పశాస్త్రంపై బ్రౌన్ పరిశోధనాత్మక వ్యాసం రాశాడు. అది మద్రాస్ గెజెట్‌లోనేకాక ఏషియాటిక్ జర్నల్‌లో కూడా వెలువడింది. ఉర్దూ సాహిత్యంలో వ్యంగ్య కవిగా పేరుగాంచిన సౌదా (1713-1780) రచనలను బ్రౌన్ సేకరించి, సంస్కరించి ప్రచురించాడు. చారిత్రక విషయాలపట్ల ఆసక్తిగల బ్రౌన్ 'రాజుల యుద్ధాలు' అనే అనంతపురం చరిత్రను ఇంగ్లీష్‌లోకి అనువాదం చేసి 1853లో ప్రచురించాడు. తాతాచారి కథలను ఇంగ్లీష్‌లో 'పాప్యులర్ తెలుగు టేల్స్' అనే పేరుతో 1855లో ప్రచురించారు.

బ్రౌనుకు తోడ్పడిన పండితులు

ఆంధ్ర సాహిత్య పునరుజ్జీవనంలో బ్రౌన్‌కు ఎందరో పండితులు సహకరించారు. జూలూరి అప్పయ్యశాస్త్రి, పరవస్తు చిన్నయసూరి, వెంచయ్య, తిరుపతి తాతాచార్యులు, కంభం నరసింహాచార్యులు, చిలకమర్రి నరసింహాచార్యులు, సముద్రాల నరసింహాచార్యులు, ములుపాక బుచ్చయ్యశాస్త్రి, ఆరణిమఠం వీరభద్రయ్య, గరిమెళ్ళ వెంకయ్య, పైడిపాటి వెంకట నరసయ్య,వఠ్యం అద్వైత బ్రహ్మశాస్త్రి...వంటి పండితులు గ్రంథాల బృహత్ కార్యానికి ఆసరాగా నిలబడ్డారు.

బ్రౌన్ నిఘంటువులు

బ్రౌన్‌కు ఎనలేని పేరుప్రఖ్యాతులను తెచ్చిపెట్టినవి ఆయన తయారుచేసిన నిఘంటువులు. బ్రౌన్‌కు ముందు కాంబెల్, మారిస్, మామిడి వెంకయ్య... వంటివారు తెలుగు నిఘంటువులను సమకూర్చారు. కానీ నాటి నుంచి నేటి వరకు పండితుల నుంచీ సామాన్యులవరకూ ఉపయోగపడేవి బ్రౌన్ నిఘంటువులే. బ్రౌన్ పాండితీ గరిమ నిశిత ప్రజ్ఞకు సాక్ష్యాలు ఈ నిఘంటువులు. బ్రౌన్ నిఘంటువులలో వాడుక పదాలు వున్నాయి. అవసరమైనచోట పూర్వకవి ప్రయోగాలున్నాయి. సామెతలు, జాతీయాలు, ఆంగ్ల సమానార్థాలు వీలైనన్ని ఇచ్చారు. బ్రౌన్ నిఘంటువులను ఆంగ్ల సాహిత్యం మన వారికి అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతోనే రాశారు. బ్రౌన్ జిల్లా నిఘంటువులను కూడా తయారుచేశారు.

వేమన పద్యాలకోసం...

బ్రౌన్ మిత్రులద్వారా,పరిచయమున్న వారందరి ద్వారా వివిధప్రాంతాలనుంచి వేమన పద్యాలున్న తాలూకు గ్రంథాలను తెప్పించాడు. 1829లో వేమన పద్యాలను ఆంగ్లంలోకి అనువదించి రెండుసార్లు సొంత ఖర్చుతో ప్రచురించాడు. ఈవిధంగా వేమన కవితా ప్రతిభను ప్రపంచ వ్యాప్తి చేశాడు బ్రౌన్. వేమన పద్యాలు కంటపడేనాటికి ఆయనది 26 ఏళ్ళ వయస్సు.

బ్రౌన్ కాలేజి

1826లో మళ్ళీ కడప జిల్లా కోర్టు రిజిస్ట్రార్‌గా చేరిన తర్వాత తాను సేకరించిన విలువైన గ్రంథాలపరిష్కరణకు శుద్ధప్రతులు తయారుచేయించాలని నిర్ణయించుకున్నాడు. దానికి కడపనే వేదికగా చేసుకున్నాడు.అందుకోసం కడపలోనే వెయ్యి వరహాలకు పెద్ద బంగళా, తోట కొన్నాడు. బ్రౌన్ ఎక్కడ పనిచేస్తూ వున్నా యిక్కడ మాత్రం సాహిత్య కృషి జరుగుతూనే వుండేది. ఈ బంగళానే 'బ్రౌన్‌కాలేజి' అని పిలిచేవారు. బ్రౌన్ ఉద్యోగరీత్యా ఎక్కడ పని చేస్తూ వున్నప్పటికీ కడపలోని తోట, ఆస్తిపాస్తుల్ని, సాహిత్య సంబంధమైన పనులను ఎప్పటికప్పుడు తెలుసుకునేవాడు. వీటిని అయోధ్యాపురం కృష్ణారెడ్డి పర్యవేక్షిస్తూ వుండేవాడు.

ఎవరీ కృష్ణారెడ్డి?

బ్రౌన్ గురించి తెలిసిన వారందరికీ దాదాపుగా పరిచయమయ్యే పేరు- అయోధ్యాపురం కృష్ణారెడ్డి. బ్రౌన్ దొరకు అంతరంగికులైన తెలుగు ఉద్యోగుల్లో ముఖ్యుడు ఇతను. కడప జిల్లా రాయచోటి తాలూకా హసనాపురం వీరి సొంత వూరు. బ్రౌన్ సాహిత్యవేదికగా కడపలో ఏర్పాటుచేసిన 'బ్రౌన్‌దొరగారి కాలేజ', ఇల్లు, తోట బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన ఘనుడు.ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన జమాఖర్చులను ఎప్పటికప్పుడు బ్రౌన్‌కు తెలియజేస్తూ వచ్చాడు. ఫలితంగా ఆయనకు కృష్ణారెడ్డిపై మంచి నమ్మకం ఏర్పడింది. మొదట ఆరువరహాల జీతంకోసం చిన్న ఉద్యోగిగా చేరిన కృష్ణారెడ్డి అనంతరం క్రమక్రమంగా ఎదుగుతూ కడప జిల్లా కోర్టులో నాజరై, తర్వాత మునసబుగానూ పనిచేశారు.బ్రౌన్‌కు, కృష్ణారెడ్డికి మధ్య నడిచిన లేఖలు ఎన్నో అంశాల్ని వివరిస్తాయి.

తనకాలంనాటి పత్రికలలో వెలువడిన వ్యాసాలు, సంపాదకీయాలు, వార్తలు, లేఖలు



కడపలోని బ్రౌన్ పరిశోధనా కేంద్రం

నేటి బ్రౌన్ గ్రంథాలయం

నాడు బ్రౌన్ నివసించిన చోట-

నేడు బ్రౌన్ గ్రంథాలయం వెలిసిన ప్రదేశం. కడపలో బ్రౌన్ కాలేజీగా పేరొందిన ప్రదేశంలోనే నేడు బ్రౌన్ గ్రంథాలయం ఉంది. బ్రౌన్ రచనలన్నీ ఇక్కడే దర్శనమిస్తాయి. వేమన పద్యాల అనువాదం, లేఖలు, బ్రౌన్ సాహిత్య జీవిత చరిత్ర, 1820 నాటి కడప జిల్లా రికార్డులు, అనంతపురం చరిత్ర, బ్రౌన్ మరణ ధృవపత్రం, వివిధ పత్రికల్లో బ్రౌన్ రాసిన వ్యాసాలు యిక్కడి బ్రౌన్ గ్రంథాలయంలో కన్పిస్తాయి. మన రాష్ట్రంలోని గ్రామాల చరిత్రను తెలియజేసే మెకంజీ కైఫీయత్‌లు 75 వరకు వున్నాయి. కడప జిల్లా శాసనాలు కూడా యిక్కడ భద్రపరిచారు. సి.పి.బ్రౌన్ సాహిత్య పరిశోధన కేంద్రంగా వెలిసిన ఈ కేంద్రాన్ని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారు గుర్తించారు.

బ్రౌన్‌కు సరైన న్యాయం జరగలేదు!

తెలుగు భాషా సాహిత్యాల వికాసం కోసం అనితరసాధ్యంగా శ్రమించిన సి.పి.బ్రౌన్‌కు ఈ నేలపై సరైన న్యాయం జరగలేదని కడపలోని సి.పి.బ్రౌన్ పరిశోధనా కేంద్రం కార్యదర్శి డాక్టర్ జానమద్ది హనుమాచ్ఛాస్త్రి అన్నారు. ఆయనతో జరిపిన సంక్షిప్త ఇంటర్వ్యూ ఇది...

ప్రశ్న: బ్రౌన్ అంటే ఒక పుస్తక సామ్రాజ్యం.అక్షర తపస్వి. మరి నిజంగా బ్రౌన్‌కు సరైన న్యాయం జరిగిందంటారా?

జవాబు: జరగలేదు.నిజంగానే బ్రౌన్‌కు సరైన న్యాయం జరగలేదు. బ్రౌన్‌ను మొదటి నుంచి కూడా విస్మరిస్తూ వచ్చారు. బ్రౌన్‌ను నిలబెట్టుకోవడం కోసం ఎన్నో కష్టాల్ని ఎదుర్కొన్నాం.ఎవరిపాటికి వాళ్ళు వదిలేస్తూ వెళ్ళిపోతే ఎలాగైనా సరే బ్రౌన్ సాహిత్యాన్ని నిలబెట్టుకోవాలని ఎంతగానో శ్రమించాం. ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో బ్రౌన్ స్మృతి చిహ్నం ఏదీ లేదు. దీని గురించి ఎవరూ ఆలోచించరు.ఇది బ్రౌన్‌ను విస్మరించడం కాదా? బ్రౌన్ మనకోసం ఎంతో చేశాడు.కాలప్రవాహంలో కొట్టుకుపోతున్న ఎన్నోరచనల్ని రక్షించాడు.ఎంతో సాహితీ కృషి చేసిన ఆ మహానుభావుడికి మనమేం చేశాం? ఎంత చేశాం?



డా॥ జానమద్ది

ప్రశ్న: బ్రౌన్‌పై పరిశోధనల తీరు...

జవాబు: 1976లో బ్రౌన్ మీద పరిశోధననిమిత్తం ఆరుద్ర, బంగోరె కడప వచ్చారు. స్థల నిర్ధారణ కోసం శ్రమించారు. అనంతరం అప్పటి కడప కలెక్టర్ పి.ఎస్. సంజీవరెడ్డి గారి ద్వారా నేను బాధ్యతలు స్వీకరించాను.

ప్రశ్న: ఆ తర్వాత ఏం చేశారు?

జవాబు: మొదట్లో రాజకీయ నాయకులెవరూ సహకరించలేదు. విన్నపాలు పంపుకోవడంతోటే ఎంతోకాలం వృధా అయింది. అయినా మా ప్రయత్నాలు మానుకోలేదు. నిరాశపడలేదు. 1987లో కడప కలెక్టర్‌గా వచ్చిన జె. హరినారాయణ గారు మూడున్నర లక్షల రూపాయల గ్రాంటు ఇచ్చి ప్రోత్సహించారు.

ప్రశ్న: బ్రౌన్ పరిశోధనా కేంద్రం నిర్మాణం కోసం ఎలా శ్రమించారు?

జవాబు: కడప, ప్రొద్దుటూరు ప్రాంతాల్లోని విద్యార్థినీ విద్యార్థులు ఒక్కోరూపాయి చొప్పున అందజేస్తే ఈ పరిశోధనా కేంద్రం నిర్మితమైంది.మీరు నమ్మలేని నిజమేమిటంటే బందరులోని ఒక కూలీ పదిరూపాయలు ఎం.ఓ ద్వారా పంపడం మరచిపోలేనిసంఘటన.ఇలా ఎన్నో చేతులు కలిసి దీన్ని నిలబెట్టుకున్నాయి. బ్రౌన్‌ను బతికించుకున్నాయి.

ప్రశ్న: మీ కేంద్రం భవిష్యత్ కార్యక్రమాలు ఏమిటి?

జవాబు: అముద్రిత గ్రంథాలు ఎన్నో వున్నాయి. మెకంజీ కైఫియత్‌లు ఒక భాగం మాత్రం తీసుకొచ్చాం. ఇంకా 70కి పైగా వున్నాయి. వీటిని కూడా తీసుకురావాల్సిన అవసరం వుంది. ఎన్నో అముద్రిత గ్రంథాలకు జీవం పోయడానికి తప్పకుండా ప్రయత్నిస్తాం.

మొదలైన వాటిని సేకరించి మంచి కాగితాలపై రాయించి ముందు తరాల వారికి అందజేసిన మహనీయుడు బ్రౌన్. ధనసంపాదనే ప్రధానంగా భారతదేశాన్ని పీల్చి పిప్పి చేయాలనే సంకల్పంతో ఏర్పడిన ఈస్టిండియా కంపెనీ ఉద్యోగిగా బ్రౌన్ మనదేశంలో అడుగుపెట్టాడు. కొంగలలో హంసలాగా వ్యవహరించాడు.


మొత్తం 34 ఏళ్ళు (1817-1834; 1838-1855) ఇండియాలో వుండి స్వదేశానికి వెళ్ళిపోవాలని నిర్ణయించుకొని ఉద్యోగం మానేసి బ్రౌన్ పింఛను తీసుకున్నాడు. ఆయన లండన్ వెళ్ళినతర్వాత అక్కడ తెలుగు సాహిత్యానికి విశిష్ట స్థానం లభించింది. ఆనాడు ఇంగ్లండులో బ్రౌనును తెలుగులో మించినవారు లేరు. అందువల్ల 1865లో లండన్ విశ్వవిద్యాలయంలో తెలుగుభాషాచార్యునిగా నియుక్తుడైనాడు. అక్కడ తెలుగు కోర్సును ఏర్పాటుచేశాడు. ఖండంతరాలలో తెలుగు భాషాసాహిత్యాలకు గౌరవ స్థానాన్ని తెచ్చిన ఘనుడు బ్రౌన్. గ్రీక్, లాటిన్, హీబ్రూ, ఫ్రెంచి, ఇటాలియన్, పర్షియన్, సంస్కృతం, ఆంధ్ర, ఆంగ్లం వంటి 24 భాషలలో పాండిత్యం ఉందాయనకు. లండన్ తిరిగి వెళ్ళిన తర్వాత ఇంకో ముప్పయి సంవత్సరాలు తెలుగు భాషా సాహిత్యాలకి సేవ చేసి 1884 డిసెంబరు 12వ తేదీన కీర్తిశేషులయ్యారు.

బ్రౌన ఆంగ్లేయుడైనా పుట్టింది ఇండియాలోనే. అవివాహితుడిగా ఉండి రేయింబవళ్ళు తెలుగు భాషా సాహిత్యాలే తన ఊపిరిగా జీవించారాయన. అక్షరాల వత్తి ఆరిపోతే విశ్వమంతా గాడాంధకారం అలముకొంటుంది. అదే అసలైన ప్రళయం అన్నారు. అలాంటి ప్రళయం నుంచి తెలుగు సాహిత్యాన్ని కాపాడిన బ్రౌన్‌కు ప్రతి తెలుగువాడూ తప్పక ఋణపడి వుంటాడు.

– వేంపల్లి గంగాధర్



కడప లోని సి .పి. బ్రౌన్ పరిశోధన కేంద్రం .
దీనిని యోగివేమన విశ్వ విద్యాలయం 1 నవంబర్ 2006 నుంచి నిర్వహిస్తోంది .ప్రతి సంవత్సరం నవంబర్ 10 వ తేదీన బ్రౌన్ జయంతి జరుగుతుంది .



తైల వర్ణ చిత్రకారుడు మైనంపాటి వెంకట సుబ్రమణ్య శర్మ గారు వేసిన
బ్రౌన్ ఊహాచిత్రం



సి .పి. బ్రౌన్ భాషాపరిశోధన కేంద్రం -యోగివేమన విశ్వ విద్యాలయం వారు మెకంజీ ' కడపజిల్లా కైఫియత్తుల కు సంబంధించి ఏడు సంపుటాలను వెలువరించారు.




సి .పి. బ్రౌన్ భాషాపరిశోధన కేంద్రం పూర్వ బాధ్యులు ,
ఆత్మీయులు కట్టా నర్సింహులు గారితో
వ్యాస కర్త డాక్టర్ వేంపల్లి గంగాధర్.



సి .పి. బ్రౌన్ భాషాపరిశోధన కేంద్రం పూర్వ బాధ్యులు ,
ఆత్మీయులు ఆచార్య రాచపాళెం చంద్ర శేఖర్ రెడ్డి గారితో ...



సి .పి. బ్రౌన్ భాషాపరిశోధన కేంద్రం పూర్వ బాధ్యులు ,
ఆత్మీయులు ఆచార్య రాచపాళెం చంద్ర శేఖర్ రెడ్డి గారితో ...


In the Mackenzie Manuscripts, of Indian history, the dates, Anno Domini were rarely specified: and only regarding the last century. I have every where specified the English dates writing the A D numerals; both in the copies prepared for me, and also on the margins of the originals.

C P Brown

సి.పి. బ్రౌన్ కు మనమేం చేశాం?

సంపాదకుడు

డా// వేంపల్లి గంగాధర్